ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

శుక్రవారము, జూలై 20, 2007

12 వ శా. స. XI స. వాల్యూం -- VII నంబరు --5

శక సంవత్సరము - 1929, ఆషాఢం - 29

**FRIDAY, THE 20th JULY, 2007**

**12 L.A. XI S. VOL-- VII No. - 5**

29 - Ashadh, 1929 - S.E.

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ యు . పురుషోత్తమ రెడ్డి |
| | | శ్రీ బి. వేదవ్యాస్ |
| | | డా. (శ్రీమతి) జి. కుతూహలమ్మ |
| | | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| | | శ్రీ డి.నరేంద్రకుమార్ |
| | | శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| అదనపు కార్యదర్శి | : | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| | | శ్రీ ఎన్. అంజయ్య |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ డి.శివరావు |
| | | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| | | శ్రీ ఎం.వి.వి.సత్యానందం |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ కె.ఎ.నర్సింహరాజు |
| | | శ్రీ డి. నర్సింహులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ పి. సత్యనారాయణ |
| | | శ్రీ కె. సుభాష్ చంద్రబోసు |
| | | శ్రీ కె. తులసీరాం |
| | | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రామిరెడ్డి |
| | | శ్రీ టి.రామచందర్ |
| | | శ్రీమతి వి. గిరిజా సుందరి |
| | | శ్రీ ఎస్. జయరాం |
| | | శ్రీ ఎన్.కె. బెంజమిన్ |
| | | శ్రీ కె. జగన్నాథరావు |
| | | మహ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీమతి ఎ.సాయిలక్ష్మి |
| | | శ్రీ ఎం. నాగూరామ్ |
| | | శ్రీమతి పి. సుబ్బమ్మ |
| | | శ్రీమతి ఎస్.ఎ.జ్యోతి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి టి. సుశీల |

---------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

**( పన్నెండవ శాసనసభ)**
**(పదకొండవ సమావేశము : ఐదవ రోజు)**
**శుక్రవారము, జూలై 20, 2007**
**సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది**
**( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )**

----------

# విషయ సూచిక


1. సభా కార్యక్రమము (వాయిదా తీర్మానముల గురించి)
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. ప్రకటన (ఉప సభాపతి ఎన్నిక గురించి)
4. జీరో అవర్
5. ప్రభుత్వ బిల్లులు
    1. 2007, ఆంధ్రప్రదేశ్ వేతనములు, పింఛను చెల్లింపు, నిరర్హతల తొలగింపు (సవరణ) బిల్లు
    2. 2007, ఆంధ్రప్రదేశ్ వేతనములు, పింఛను చెల్లింపు, నిరర్హతల తొలగింపు ( రెండవ సవరణ) బిల్లు
    3. 2007, ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ (సవరణ) బిల్లు
    4. 2007, ఆంధ్రప్రదేశ్ జిల్లా ప్రణాళికా కమిటీల (సవరణ) బిల్లు
    5. 2007, ఆంధ్రప్రదేశ్ పట్టణ ప్రాంతాల (అభివృద్ధి) (సవరణ) బిల్లు
    6. 2007, హైదరాబాదు మహా నగర నీటి సరఫరా, మురుగునీటి పారుదల (సవరణల) బిల్లు
    7. 2007, ఆంధ్రప్రదేశ్ ప్రత్తి విత్తనముల (సరఫరా, పంపిణీ, అమ్మకముల క్రమబద్ధీ కరణ అమ్మకపు ధర నిర్ధారణ) బిల్లు
    8. 2007, ఆంధ్రప్రదేశ్ ముస్లింలలో సామాజికంగానూ, విద్యావిషయకంగానూ వెనుకబడిన తరగతులకు రిజర్వేషను బిల్లు (ప్రతిపాదించబడినది)
6. సభా కార్యక్రమము(తిరుమల పవిత్రతను కాపాడే అంశం గురించి )
7. సభా సమక్షంలో ఉంచిన పత్రములు
8. ప్రకటన ( 23-7-07 తేదీ సాయంత్రం సమావేశంలో బిల్స్ టేకప్ చేసే అంశం గురించి)
9. లఘు చర్చ
    ప్రభుత్వ భూములు, కోనేరు రంగారావు కమిటీ నివేదిక సిఫారసులతో సహా తత్సంబంధిత అంశాలపై (కొనసాగింపు)
10. అనధికార తీర్మానములు
    1. శ్రీ జి. దేముడు : '' తెల్ల రేషన్ కార్డుల జారీకి వార్షిక ఆధాయ పరిమితిని ముప్పయి ఆరువేల రూపాయలకు పెంచాలని ఈ సభ ప్రభుత్వానికి సిఫారసు చేస్తున్నది.''

    2. శ్రీ జి. దేముడు: '' చేనేత కార్మికులకు సహాయం అందించేందుకు, రోజు రోజుకూ క్షీణించిపోతున్న చేనేత పరిశ్రమను రక్షించుటకుగాను వారికి తగిన శాస్త్రీయ శిక్షణను, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని, డిజైన్లను, సబ్సిడీలను, సవ్యమైన ప్రణాళికను అందించి, తగినన్ని మార్కెటింగ్ సౌకర్యాలను కల్పించుటకు తక్షణ చర్యలను చేపట్టాలని ఈసభ ప్రభుత్వానికి సిఫారసు చేస్తున్నది.''

3. శ్రీ పాటూరి రామయ్య: "ఎస్‌సి., ఎస్.టిల కొరకు చేసిన ప్రత్యేక అంశ ప్రణాళికా కేటాయింపులను, రూపొందించిన పథకాలను పర్యవేక్షించేందుకు ఒక ప్రత్యేక సాధికార నోడల్ ఏజెన్సీని ఏర్పాటు చేయుటకు తక్షణ చర్యలను తీసుకోవాలని ఈ సభ ప్రభుత్వానికి సిఫారసు చేస్తున్నది."

4. శ్రీ పల్లా వెంకటరెడ్డి: " అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో మండల స్థాయిలో అసైన్‌మెంట్ కమిటీలను ఏర్పరచి భూమిలేని నిరుపేదలకు మిగులు భూములను పంచాలని, సాగు చేయుటకు ఋణసౌకర్యాలను కల్పించి రాష్ట్రంలోని గ్రామీణ యువతకు ఉపాధి కల్పించాలని ఈ సభ ప్రభుత్వానికి సిఫారసు చేస్తున్నది."

5. శ్రీ షేక్ నాసర్‌వలీ: " రాష్ట్రంలోని అర్హులైన పేదవారికి వ్యవసాయ యోగ్యమైన అన్ని రకాల భూములను పంపిణీ చేసేందుకు 1975, ఆంధ్రప్రదేశ్ భూగరిష్ట పరిమితి చట్టాన్ని సవరించేందుకు అవసరమైన చర్యలను చేపట్టాలని ఈ సభ ప్రభుత్వానికి సిఫారసు చేస్తున్నది."

11. లఘు చర్చ

ప్రభుత్వ భూములు, కోనేరు రంగారావు కమిటీ నివేదిక సిఫారసులతో సహా తత్సంబంధిత అంశాలపై (కొనసాగింపు)

----------

## సభా కార్యక్రమము
## వాయిదా తీర్మానముల గురించి

MR. SPEAKER :
1. Adjournment Motion give n notice of by: Sri E. Dayakar Rao Garu and othe rs regarding large scale irregularities in construction of houses in villages and town under Indiramma and Rajiv Gruhakalpa Schemes is disallowed.

2. Adjournment Motion given notice of by Dr. G. Vijaya Rama Rao Garu and others regarding issue of special notification for recruitment of employees in Telangana region is disallowed.

3. Adjournment Motion given notice of by Sri Nomula Narasimhaiah Garu and others regarding constitution of special independent committee with public representatives to rectify irregularities in construction of houses under Indiramma Adarsha Villages and to sanction pension s to the eligible persons is disallowed.

4. Adjournmen t Motion given notice of by Sri ChadaVenkat Reddy garu and others regarding irregularities in construction of houses, sanction of house sites and pensions to the eligible persons,un der Indiramma Adarsha Villages is disallowed.

5. Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy Garu regarding irregularities in construction of houses and selection of beneficiaries under Indiramma Adarsha Villages and non-starting of housing works underJ.N.U.R.M. Scheme in Hyderabad is disallowed.

6. Adjournment Motion given notice of by ..Sri Komirreddi Ramulu garu regarding conversion of Metpally as revenue division is disallowed.

7 Adjournment Motion given notice of by Sri L.Raja Rao Garu regarding non-filling ZP of vacant posts of Lecturers in Government Degreee and Junior Colleges in the State is disallowed.

( ప్రతిపక్షాలకు చెందిన గౌరవ సభ్యులు లేచి వాయిదా తీర్మానాలను అనుమతించాలని అభ్యర్థించసాగేరు.)

మిస్టర్ స్పీకర్ : దయచేసి వినండి. గత 3 రోజుల నుంచి ప్రతి అడ్జర్నుమెంటు మోషనును ఏదో ఒక రూపంలో ఈ సభ ముందుకు తీసుకువచ్చే ప్రయత్నంలో ఉన్నాము. ఒకటే చర్చ జరుగుతోంది. సచార్ రిపోర్టు లిస్టు అయి వుంది. మీరిచ్చిన 304 ధరల పెరుగుదల కూడా లిస్టు అయి వుంది. కాబట్టి, whatever you have asked xxx ఈ రోజు లిస్టు అయిన ఎజెండా గత 3 రోజులుగా ఇచ్చిన అడ్జర్నుమెంటు మోషన్సు ఉన్నాయి. మీరు కోఆపరేట్ చేసి, లిస్టయిన అజెండాను త్వరగా పూర్తి చేస్తే మీరు ఇందిరమ్మ విలేజెస్ గాని, రిలేటెడ్ ఇష్యూస్ పైన గాని నోటీసులు ఇవ్వండి, I will list it. You have to complete. నిన్న అడిగింది ఈ రోజు, ఈ రోజు అడిగింది రేపు లిస్టు చేస్తున్నాను.

( అంతరాయం)

నర్సింహయ్య గారూ, వెంకట రెడ్డి గారూ ఈ రోజు శుక్రవారం. నాన్ అఫీషియల్ రిజల్యూషన్సు చాలా ఉన్నాయి. If you cooperate ఇందిరమ్మ విలేజెస్ గాని, విజయరామారావు గారూ, మీరిచ్చిన సెపరేట్ ఇండిపెండెంట్ అథారిటీ మీద గాని, నేను చెప్పేది వినండి, I am only suggesting.

( సభ్యులు డా. జి. విజయరామారావు నుంచి అంతరాయం)

Will you please listen నేను చెప్పేది వినండి. విజయరామారావు గారూ, you please listen గత 3 రోజుల నుంచి వచ్చిన ప్రతి అడ్జర్నుమెంటు మోషనూ లిస్ట్ అయి వున్నాయి. త్వరగా అజెండా టేకప్ చేస్తే , if you cooperate ఈ రోజు మీరిచ్చిన అడ్జర్నుమెంటు మోషన్సు కూడా under different rulse we will take them up.

డా. జి. విజయ రామారావు (ఘనాపూర్): తెలంగాణా రిక్రూట్‌మెంటు బోర్డు ఏర్పాటు చేసేంతవరకూ ...

మిస్టర్ స్పీకర్ : ఇవన్నీ సార్టవుట్ చేయడానికి నేను రోజూ 8 గంటలకే ఆఫీసుకు వచ్చి కూర్చుంటున్నాను. మీరు వచ్చి నన్ను అడగండి. నేను చెబుతాను ఏ రోజు ఏది టేకప్ చేయాలో.

(శ్రీ ఇ. దయాకర రావు, డా. జి. విజయ రామారావుల నుంచి అంతరాయం)

మీరు అడిగిన ప్రతి ఇష్యూ అజెండాలో లిస్టు అయి వుంది. అజెండా రాగానే చూడండి.

శ్రీ ఇ. దయాకర రావు (వర్ధన్నపేట): మీరు ప్రతి రోజూ 1.30 గంటలకే క్లోజ్ చేసేస్తున్నారు.

మిస్టర్ స్పీకర్ : సభ కొన్ని రూల్సు ప్రకారం నడుస్తుంది. ఉదయం 8.30 గంటలకే ఎందుకు స్టార్టు చేయాలి అంటే ఎట్లా? అలాగే మధ్యాహ్నం 1.30కి క్లోజ్ కావాలి. We have to understand xxx మనం ఈ విధంగా అల్లరి చేసుకుంటూ పోతే ఏ సబ్జెక్టూ రాదు. You have raised something ఏ రూపంలో రావాలో you come tomorrow ,I will advise you

( శ్రీ ఇ. దయాకర రావు నుంచి అంతరాయం)

What is happening now? నర్సింహయ్య గారూ, మీరు సీనియర్ మెంబర్. దయచేసి ఆలోచించండి. మీరిచ్చిన అడ్జర్నుమెంటు మోషన్ గురించి as per the practice ఏ అంశం ఉందో సభకు తెలియజేయడానికి వినిపించాను. దానిని డిసెలవ్ చేశాక ఆ సబ్జెక్టు క్లోజ్ అయిందనే మాట నేను అనలేదు. What I told? నిన్న గాని, మొన్న గాని మీరు లేవనెత్తిన అడ్జర్నుమెంటు మోషన్సు ఈ రోజు లిస్టు అయి వున్నాయి. Unless you complete what you have wanted yesterday రోజూ పది నిముషాలు మనం ఇట్లా చేస్తామంటే ఎట్లా? నిన్న కొన్ని ఇష్యూస్ అడిగేరు. That is listed today. Unless we adhere to the timings, we cannot complete. You are all seniors . You need to cooperate. That is very important.. It is upto you. .

ఉ.8.40

Mr. SPEAKER : It is already 11.00 a.;m. We will take it up.What more do you want in this respect?

(అంతరాయం)

ప్రతి అంశానికి సమయం అనేది ఉంటుంది . ఆ సమయంలో ఎంత మాట్లాడితే, ఆ సమయం ఎంత అనేది నేను నిర్ణయం చేయలేను . బిఏసిలో కూర్చుని నిర్ణయం తీసుకున్నాము . Unless I get cooperation from you all, it is very difficult to compllete ......
అధికధరలపైన కావాలని అన్నారు . భూములపై కావాలని అన్నారు . చర్చ జరుగుతుంది . సచార్ కమిటీ కూడా కావాలని అన్నారు . We have found a solution. Why should there be any confusion?

శ్రీ ఇ . దయాకర రావు : 1 . 30 కి క్లోజ్ చేస్తే కాదు . ఏదన్నా ఒకటి పూర్తి చేయండి . ఒక సబ్జక్టు కంప్లీట్ చేయండి .

మిస్టర్ స్పీకర్ : .......... మీకు మార్గం చూపించిన తరువాత కూడా ఎట్లా ? ...........

డా . జి . విజయ రామారావు : సార్ , 50 సంవత్సరాల నుండి నిరంతరాయంగా రాష్ట్రపతి ఉత్తర్వుల ఉల్లంఘన జరుగుతోంది . ఈ సంవత్సరం మళ్లీ 10 వేలమందిని నియామకం చేస్తున్నారు .

(Interruption)

Mr, SPEAKER : I am making it very clear. If you need my advice you hear me. Now the matter is very clear

(అంతరాయం)

ఈ పద్ధతి మనం అవలంబిస్తే సభలో ఏ అంశం రాదు .

శ్రీ నోముల నర్సింహయ్య(నక్రెకల్) : సార్ , రెండు నిముషాలు సమయం ఇవ్వండి .

మిస్టర్ స్పీకర్ : ఇదేమిటి ? నేను ఎడ్జర్నమెంట్ మోషన్ ఇస్తాను . మీరు డిసెలౌ చేస్తే దానిపై రెండు నిముషాలు టైం ఇవ్వండి అనడం కరక్టు కాదు . మీరు అడిగిన అంశాన్ని టేకప్ చేస్తానని అంటున్నాను . నర్సింహయ్య గారూ, దయచేసి వినండి . There is no confusion.

డా . జి . విజయ రామారావు : ఇది చాలా పబ్లిక్ ఇంపార్టెంట్ మ్యాటర్ . ఇట్ పర్‌టెయిన్స్ pertains to the recruitment of employees. That is why, I am appealing to you Sir.

Mr. SPEAKER : I will take it up in a different from now. The adjournment motions are disallowed. నేను నిన్న ఇదేమాట చెప్పాను . ఎజెండాలో లిస్ట్ కాబడి ఉంది . ప్రైస్ రెయిజ్ అడిగారు లిస్ట్ అయింది . సచార్ కమిటీ అడిగారు, ఆల్‌రడీ ఎజెండాలో లిస్ట్ అయింది . దానిని కంప్లీట్ చేయండి . ఆ బాధ్యత మీమీద ఉంది . మీరు సహకరించితే ఎజెండా కంప్లీట్ చేస్తాము .

శ్రీ ఇ . దయాకర రావు ః సార్, 1 . 30 కి లంచ్ తెప్పించి నడిపించండి .

మిస్టర్ స్పీకర్ ః 8 . 30 టు 1 . 30 ............ మీరు దయచేసి సహకరించండి . మీరు అడిగే రిక్వెస్ట్ నేను అడుగుతున్నాను . మీరు నన్ను అడగాలి, నేనే మిమ్ములను కోరడం ఏమిటి ? మీ అందరితో చర్చించి ఎజెండా ఫిక్స్ చేశాను . మీరు కోపరేట్ చేస్తే పూర్తి అవుతుంది . ఇదేమిటి? Now I am saying దీంట్లో ఏమీ కన్ఫ్యూజన్ లేదు . I am very clear మీరు ఇచ్చిన ఎడ్జర్నమెంట్ మోషన్ ఇవన్నీ కూడా Under Rule 344, we will take up. ................ ఇన్ని ఆప్షన్స్ ఉన్నాయి . అందులో టేకప్ చేయండి . Unless we take up one by one, they cannot be completed.

విధంగా అల్లరి చేస్తే ఏమీ రాదు . దీనిపై ఏదో ఒక నిర్ణయం చెప్పండి . ఇప్పుడు ప్రశ్నోత్తరాలు టేకప్ చేయాలా వద్దా ?

శ్రీ ఇ . దయాకర రావు ః దేని క్రింద తీసుకుంటారు ?

మిస్టర్ స్పీకర్ ః చెప్పాను కదా? 344 క్రింద టేకప్ చేద్దామని చెప్పాను . You have agreed ఈ విధమైన అల్లరి పరిస్థితిలో ఈ హౌస్ కొనసాగడానికి వీలులేదు . Please resume your seats. If you do like this, I cannot run the house in pandemonium.

(Interruptions)

The House is adjopurned for 15 minutes.

( At 8-47 am. the House was adjourned.)

( సభ తిరిగి ఉదయం 9.01 గంటలకు సమావేశమైనది )
( గౌరవ సభాపతి అధ్యక్ష స్థానం వహించారు )

----

శ్రీ టి.దేవేందర్ గౌడ్(మేడ్చల్) : సర్, మా ఇష్యూ ఏమైంది ?

మిస్టర్ స్పీకర్ : రూల్ 344 క్రింద అడ్మిట్ చేస్తామని చెప్పాను కదా.

**నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు**

**హుస్నాబాద్ నుండి సాంఘిక సంక్షేమ కార్యాలయాన్ని తరలించుట**

ప్రశ్న నెం.33(7747)

సర్వశ్రీ చాడ వెంకట రెడ్డి(ఇందుర్తి ) , జి.దేముడు(చితపల్లి) , పి.వెంకట రెడ్డి (మునుగోడు) , షేక్ నాజర్ వలి (విజయవాడ వెస్)!, ఆర్.రవీంద్ర కుమార్ (దేవరకొండ), పి.వెంకటేశ్వర్లు (బూర్గుంపహాడ )- గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

(అ) హుస్నాబాద్‌లోని సహాయ సాంఘిక సంక్షేమ అధికారి కార్యాలయాన్ని మరో ప్రాంతానికి మార్చిన విషయం వాస్తవమేనా ?

(ఆ) భీమదేవరపల్లి సహాయ సాంఘిక సంక్షేమ అధికారి పరిధిలో ప్రస్తుతం వున్న హాస్టళ్ల సంఖ్య ఎంత ? అదే విధంగా ఇందుర్తి, హుస్నాబాద్ నియోజక వర్గాలకు చెందిన హాస్టళ్ల సంఖ్య ఎంత ?

(ఇ) ఎక్కువ హాస్టళ్లు వున్న ప్రాంతంలో సహాయ సాంఘిక సంక్షేమ అధికారి కార్యాలయాన్ని నెలకొల్పడం సమంజసంగా వుంటుందన్న విషయం వాస్తవమేనా ?

(ఈ ) సహాయ సాంఘిక సంక్షేమ అధికారి యొక్క కర్తవ్యాల వివరాలు ఏమిటి ?

**సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి ( శ్రీ పి.సుభాష్‌చంద్ర బోస్ ):**

(అ) లేదండీ 25-7-1994 తేదీ గల సాంఘిక సంక్షేమ శాఖ ఎం.ఎస్.నెం.121 జి.ఒ. ప్రకారం హుస్నాబాదులోని సహాయ సాంఘిక సంక్షేమ అధికారి కార్యాలయాన్ని పునఃవ్యవస్థీకరణలో భాగంగా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖకు కేటాయించడం జరిగింది.

(ఆ) భీమదేవరపల్లిలోని సహాయ సాంఘిక సంక్షేమ అధికారి పరిధిలో ప్రస్తుతం ఈ క్రింద పేర్కొన్న 16 హాస్టళ్లు వున్నాయి.

| | |
|---|---|
| కరీంనగర్ నియోజక వర్గం | 2 |
| హుజూరాబాద్ నియోజకవర్గం | 5 |
| ఇందుర్తి నియోజకవర్గం | 9 |

-------

మొత్తం 16

-------

(ఇ) భీమదేవరపల్లి సహాయ సాంఘిక సంక్షేమ అధికారి కార్యాలయం పునఃవ్యవస్థీకరణకు పూర్వం నుండి వుంది. సాంఘిక సంక్షేమ శాఖ, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖలను విభజన సమయంలో సాంఘిక సంక్షేమ శాఖకు కేటాయించడమయింది.

(ఈ ) హాస్టళ్లను పర్యవేక్షించడం, మెట్రిక్ అనంతర స్కాలర్‌షిప్‌లను తనిఖీ చేయడం, సాంఘిక సంక్షేమ పథకాలు, జాబ్ చార్టును అనుసరించి ఇతర విధులు, కర్తవ్యాలు.

శ్రీ జి. దేముడు : అధ్యక్షా, కరీంనగర్ నియోజక వర్గంలో 2 హాస్టల్స్, హుజూరాబాదు నియోజకవర్గంలో 5, ఇందుర్తి నియోజకవర్గంలో 9 హాస్టళ్లు వున్నాయి. ఈ 2 హాస్టళ్లల్లో విద్యార్థులు ఎంతమంది వున్నారు ? అట్లాగే 5 హాస్టళ్లలో విద్యార్థుల సంఖ్య ఎంత వుంది, 9 హాస్టళ్లలో విద్యార్థుల సంఖ్య ఎంత వుంది.

ఇందుర్తి నియోజకవర్గానికి, హుజూరాబాదు నియోజక వర్గానికి దూరం ఎంత, కరీంనగర్ నియోజకవర్గానికి ఇందుర్తి నియోజకవర్గానికి దూరం ఎంత, ప్రస్తుతం పనిచేస్తున్న ఎ.ఎస్.డబ్ల్యు.ఒ. వున్న నియోజక వర్గానికి ఇందుర్తి నియోజకవర్గంలో వున్న హాస్టళ్లకు దూరం ఎంత వుందో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ పి.సుభాష్‌చంద్ర బోస్ : సర్, సాంఘిక సంక్షేమ శాఖలో, క్షేత్ర స్థాయిలో సిబ్బంది లేనపుడు, 1982వ సంవత్సరంలో సమాచార శాఖకు సంబంధించిన 176 మంది పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్లను సాంఘిక సంక్షేమ శాఖకు తీసుకోవడం జరిగింది. తరువాత సాంఘిక సంక్షేమ శాఖను 1994వ సంవత్సరంలో రీ ఆర్గనైజ్ చేయడం జరిగింది. అప్పుడు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖకు 100 పోస్టులు వెళితే, వారు అడిగిన హుస్నాబాదు ఎ.ఎస్.డబ్ల్యు.ఒ. పోస్టు బి.సి. వెల్ఫేర్‌కు ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది. అంతే తప్ప, ఎస్.సి. వెల్ఫేర్‌లో హుస్నాబాదుకు ఎ.ఎస్.డబ్ల్యు.ఒ. పోస్టు లేదు. భీమదేవరపల్లిలో వున్న పోస్టును హుస్నాబాదుకు ట్రాన్స్‌ఫర్ చేయాలని అడుగుతున్నారు. మొదటి నుంచీ అక్కడే వుండేది ఆ పోస్టు. అందులో పరిపాలనాపరమైన సౌలభ్యం వుందా లేదా అనేది, I will call for a report from the District Collector. After obtaining it, I will get the issue examined

శ్రీ జి.దేముడు : అధ్యక్షా, హుజూరాబాదు నియోజక వర్గానికి, ఇందుర్తి నియోజకవర్గానికి సుమారు 70, 80 కిలోమీటర్ల దూరం వుందా లేదా ? ఎంత దూరం వుంది ? అంత దూరం నుంచి వచ్చి ఒక అధికారి హాస్టల్‌ను పరిరక్షించడం అంటే అది అంత సులువైన విషయమా ? అక్కడ పిల్లలకు జ్వరాలు రావచ్చు లేక మరేదైనా ప్రాబ్లమ్ రావచ్చు, లేక అనివార్యమైన ప్రాబ్లమ్స్ వచ్చినపుడు, అక్కడ ఏ అధికారీ లేనపుడు ఏ రకంగా ఆ పిల్లల సంక్షేమాన్ని చూస్తారు ?

శ్రీ పి.సుభాష్‌చంద్రబోస్ : అది ఇప్పుడు వచ్చింది కాదు, 1982 నుంచీ ఆ పోస్టు అక్కడే వుంది. అయినా పరిపాలనా సౌలభ్యం గురించి అడుగుతున్నారు కాబట్టి కలెక్టర్ నుంచి నివేదిక తెప్పించుకుంటాను. After obtaining the report from the District Collector, I will examine the issue Sir.

MR.SPEAKER: O.K., Fine.

శ్రీ జి.దేముడు : మేము క్వశ్చన్ ఎందుకు వేసాము, అక్కడ ప్రాబ్లమ్ వుందని. దూరం నుంచి ఆపరేట్ చేస్తున్నారు. మేము బి.సి. వెల్ఫేర్‌కు ఇచ్చేసామని అంటున్నారు. మా వెంకట రెడ్డి గారు రెడ్యా నాయక్ గారికి ఒక లెటర్ వ్రాసారు. అక్కడ ఒక స్పెషల్ ఆఫీసర్‌ను వెయ్యాలని కోరుతున్నాను.

శ్రీ పి.సుభాష్‌చంద్రబోస్ : సర్, పరిపాలనా సౌలభ్యం కోసం మరలా మార్చవలసిన అవసరం వుందా లేదా అనేది ఒక రిపోర్టును తెప్పించుకుని, we will examine it.

MR.SPEAKER: He did not close the option. He will examine it.

## ఇందిరా క్రాంతి పథకం ద్వారా వృద్ధాప్య పింఛనుల చెల్లింపు

ప్రశ్న నెం.34(8028)

శ్రీ సిహెచ్. వంశీకృష్ణ(అచ్చంపేట) – గౌరవనీయులైన గ్రామీణాభివృద్ధి, ఆంధ్రప్రదేశ్, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, స్వయం సహాయక గ్రూపుల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) వృద్ధాప్యపు పింఛన్లు, వితంతు పింఛన్లు మొదలైన వాటిని ఇందిరా క్రాంతి పథం ద్వారా పంపిణీ చేస్తున్న విషయం వాస్తవమేనా ?

(ఆ) ఏవైనా అవకతవకలు జరిగాయా, అవి ప్రభుత్వ దృష్టికి వచ్చాయా ?

(ఇ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి ?

**గ్రామీణాభివృద్ధి, ఆంధ్రప్రదేశ్, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం శాఖ మంత్రి ( డా.జి.చిన్నారెడ్డి ):**

(అ) గ్రామీణ ప్రాంతాలలోని ఫించన్లను 397 మండలాలలో, మండల పరిషత్తు అభివృద్ధి అధికారుల ద్వారా, 700 మండలాలలో, ఇందిరాక్రాంతి పథంకు చెందిన మండల సమాఖ్యలు/గ్రామీణ సంస్థల ద్వారా పంపిణీ చేయడమవుతున్నది. పట్టణ ప్రాంతాలలో మునిసిపలు కమీషనర్లు పించన్లను పంపిణీ చేస్తున్నారు. పూర్వపు హైదరాబాదు మునిసిపలు కార్పొరేషన్ ప్రాంతంలో, హైదరాబాదు జిల్లా కలెక్టరు పించన్లను పంపిణీ చేస్తున్నారు.

(ఆ) లేదండీ

(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

శ్రీ సిహెచ్. వంశీకృష్ణ : అధ్యక్షా, ఇందిరాక్రాంతి పథం సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ ద్వారా 700 మండలాలలో వృద్ధాప్య పించన్లను పంపిణీ చేయడం జరుగుతుందని మంత్రిగారు చెప్పడం చాలా సంతోషకరమైన విషయం. వృద్ధాప్య పెన్షన్లు కాని, విడో పెన్షన్లు కాని, హేండీకాప్డ్ పెన్షన్లు కాని, వీవర్ల పెన్షన్లు కాని, ఈ రాష్ట్రంలో ఇందిరమ్మ గ్రామాల పేరిట ఎవరైతే బెనిఫిషియరీలు వున్నారో, వారికి అందరికీ ఇవ్వడం జరుగుతోంది. ముఖ్యమంత్రి గారు ఈ రాష్ట్రంలో వున్న గ్రామీణప్రాంతాలలో పెన్షన్లకు అర్హులైన వారికి దశల వారీగా పెన్షన్లను ఇవ్వాలని, ఇందిరమ్మ గ్రామాల పేరిట అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిన విషయం వాస్తవం. గత ప్రభుత్వ హయాంలో రు.75/-గా

వున్న పెన్షన్లను 3 నెలలకు ఒకసారి చొప్పున పంపిణీ చేసేవారు. అదీ కేవలం జన్మభూమి వచ్చినపుడు మాత్రమే ముసలివారిని పిలిపించి ఇచ్చే పద్ధతి వుండేది.

కాని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత, 2004 ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారంగా కార్యక్రమాలను ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు అమలు చేస్తునారు. అదే విధంగా ప్రతి నెలా నెలకు రు.200 చొప్పున 1 నుంచి 5వ తారీఖు లోపల మహిళా సంఘాల ద్వారా నేరుగా రెగ్యులర్‌గా పంపిణీ చేయడం జరుగుతోంది. ఇది రాష్ట్ర ప్రజానీకానికి చాలా సంతోషకరమైన విషయం.

మహిళా సంఘాలు అన్ని గ్రామాలలో గతంలో వున్న పెన్షన్‌లు కాని, కొత్త పెన్షన్లు కాని సక్రమంగా పంపిణీ చేస్తున్నాయి. అయితే ఎవరైనా చనిపోయినపుడు, వారి ప్లేస్‌లో ఎం.పి.డి.ఒ.లు కాకుండా మహిళా సంఘాల ద్వారా పేర్లను మారుస్తున్నారని చెంబుతున్నారు. ప్రజాపథంలో తిరిగినపుడు సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ మహిళా సంఘం అధ్యక్షురాలు ఎవరైతే వున్నారో వారు ఒక మాటను చెప్పడం జరిగింది. ముఖ్యంగా బ్యాంకుకు వెళ్లి ఒక రోజు క్యాష్ తీసుకొచ్చి, ఇంకొక రోజున డిస్ట్రిబ్యూట్ చేయడం జరుగుతోంది. అందువల్ల 2 రోజులు టైమ్ వేస్ట్ అవుతోంది, మేము ఏమీ ఆశించకుండా చేస్తున్నాము కాబట్టి మాకు ఎంతో కొంత అమౌంట్ ఇప్పించమని వారు అడుగుతున్నారు.

ఉ.9.10

అదేకాకుండా, ఈ రోజు మున్సిపాలిటీలలో పట్టణ ప్రాంతాలలో కొంత మంది అధికారుల ద్వారా పంపిణీ చేస్తున్నామని మంత్రిగారు చెప్పారు. అక్కడ కూడా మహిళా సంఘాలు ఉన్నాయి. వాటి ద్వారా రెగ్యులర్‌గా పంపిణీ చేస్తే బాగుంటుందని అడుగుతున్నాను. ఈ రోజు చిన్న చిన్న పొరపాట్లు జరుగుతున్నాయి. కొంత మంది చనిపోయిన వ్యక్తులు ఉంటే, మహిళా సంఘాల వారు వేరే వారి పేర్లు వ్రాసుకుంటున్నారు. అలాకాకుండా త్రూ ఎం.పి.డి.ఓ., ద్వారా వ్రాస్తే బాగుంటుందని కోరుతున్నాను.

శ్రీ కె. బలరామకృష్ణమూర్తి (అద్దంకి): మంత్రిగారిని చెప్పమంటే, బాగా ఉంది, జరుగుతోందని అన్నారు. నా నియోజకవర్గంలో మొన్ననే రెవ్యూ చేయడం జరిగింది. ముఖ్యమంత్రిగారు మా జిల్లాకు వచ్చినప్పుడు కాంక్రీట్ ఎవిడెన్స్ ఇవ్వడం జరిగింది. మంత్రిగారు బొత్సా సత్యనారాయణగారిని ముఖ్యమంత్రిగారు ఎంక్వయిరీ చేయమని చెప్పడం జరిగింది. మా గ్రామంలో 12 పెన్షన్స్ ఇస్తే, 11 మంది అర్హులు కాని వారున్నారు. 2007వ సంవత్సరంలో ఈ వోటర్స్ లిస్ట్ ప్రకారంగా దానిలో ఉన్న వయస్సును పరిశీలన చేయమనండి. తమరికి పంపిస్తాను. 48,49,55 సంవత్సరాల వారివి ఇంటి నెంబర్లతోసహా ఉన్నాయి. మన చేతి వాటం ఏ విధంగా ఉందనేది ఆలోచన చేయాలి. ఉన్న ఒక్కగ్రామంలో 12 పెన్షన్స్ ఇస్తే, అందులో 11 మంది అనర్హులు ఉన్నారు. రాష్ట్రం మొత్తం అదే విధంగా ఉన్నారు. ప్రకాశం జిల్లాలో ఇదే విధంగా ఉంది. అన్నీ అవకతవకలు జరుగుతున్నాయి. ఇవి వోటర్ల లిస్ట్‌లో ఉన్నాయి. డాక్టర్ల వద్ద తప్పుడు సర్టిఫికేట్లు తెచ్చుకొని చేస్తున్నారు.

మిస్టర్ స్పీకర్: ఆ వివరాలు పంపించండి. తమ నియోజకవర్గంలో కూడా ఉండవచ్చు.

శ్రీ కె. బలరామకృష్ణమూర్తిః కాంక్రీట్ ఎవిడెన్స్ ఉంది. ఏమి చర్యలు తీసుకోబోతున్నారో చెప్పమనండి. ఇందిరమ్మ ఆదర్శ గ్రామాల కార్యక్రమంలో నేను అక్కడకు వెళ్లాను. అక్కడున్న అసలైన లబ్ధిదారులను ప్రక్కనపెట్టి అనర్హులైన లబ్దిదారులకు ఇవ్వడం జరిగింది. దానికి ఎం.డి.ఓ., వివరణ ఏమి ఇస్తున్నారంటే, పెన్షన్స్ జాబితాని జడ్.పి.టి.సి సభ్యుడు పంపమంటే, అధికారుల ఆమోదానికి పంపించామని అన్నారు. అంటే, కాంగ్రెస్‌వారు ఏమి చెబితే అది చేసుకుంటాము అంటే వ్యవస్థ ఏమవుతుంది? ఆ విధంగా జరుగుతోంది.

మిస్టర్ స్పీకర్ః మీరు వివరాలు పంపించండి, మంత్రిగారు చెబుతారు.

డా.జి.చిన్నారెడ్డిః గౌ.వ సభ్యులు వంశీకృష్ణ గారు తెలియచేసినట్లు ఈ రాష్ట్రంలో మే 14, 2004కి ముందు కేవలం, 18,97,014 పెన్షన్స్ మాత్రమే ఉన్నాయి. వితంతువులకు రు.50, వృద్ధాప్య, వికలాంగులకు రు.75 ఇచ్చేవారు. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన తరువాత 2005-06 సంవత్సరానికి 3 లక్షల పెన్షన్స్ అదనంగా ఒక్క సంవత్సరంలోనే మంజూరు చేయడం జరిగింది. ఇందులో 1,50,000 వృద్ధాప్య పెన్షన్స్, చేనేత కార్మికులకు 50,000 పెన్షన్స్, వితంతువులకు 50,000 పెన్షన్స్, వికలాంగులకు 50,000 పెన్షన్స్ అదనంగా మంజూరు చేయడం జరిగింది. గతంలో రు.50, రు.75 పెన్షన్ ఉండేది. 2005-06 ఏప్రెల్ 1వతేదీ నుండి రు.100కి పెంచడం జరిగింది. దాని తరువాత 2006-07లో ఇందిరమ్మ కార్యక్రమం మొదలుపెట్టిన తరువాత రాష్ట్రంలోని 1/3 వంతు గ్రామాలను ఇందిరమ్మ గ్రామాలుగా ఎంపిక చేసిన తరువాత ఈ ఒక్క సంవత్సరంలోనే 9,25,833 పెన్షన్స్‌ని ప్రభుత్వం మంజూరు చేయడం జరిగింది. ఈపెన్షన్ గతంలో ఉండే రు.100ని ఏప్రెల్ 6వ తేదీ నుండి రు.200కి పెంచడం జరిగింది. ఆ ప్రకారంగా, గతంలో ఉండే పెన్షన్స్ ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత మంజూరు చేసినవి అన్నీ కలుపుకుంటే, ఈ రాష్ట్రంలో మొత్తంగా 31,22,847 పెన్షన్స్ ప్రతి నెలా పంచడం జరుగుతోంది. దీనికిగాను ప్రభుత్వం రు.749.48 కోట్లు ఖర్చు పెట్టడం జరుగుతోంది. ఈ పెన్షన్స్ గతంలో మాదిరిగా మూడు, ఆరు నెలలకు ఇవ్వడం కాకుండా, జన్మభూమి కార్యక్రమంలో పంచడం అలాగాక, ప్రతి నెలా మొదటి తేదీన లబ్ధిదారులకు అందించడం జరుగుతోందని సవినయంగా మనవిచేస్తున్నాను. ఈ పెన్షన్స్ వృద్ధి రేటు చూసినట్లయితే, 2000 నుండి 2003 వరకూ ఫిజికల్ నంబర్స్ చూస్తే, కేవలం 28 శాతం, డబ్బు రూపకంగా చూస్తే 29 శాతం ఉంది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత నంబర్స్‌లో వృద్ధి రేటు 333 శాతం, రు.50, రు.75 పెన్షన్‌ని రు.200కి పెంచడం జరిగింది. 333 శాతం వృద్ధి రేటు పెరిగింది. వంశీకృష్ణగారు చెప్పినట్లు మహిళా సంఘాలు ప్రతినెలా 1వతేదీన పంచుతున్నాయి. డబ్బు తీసుకువచ్చి గ్రామంలో ఉంటూ ఇల్లిల్లూ తిరుగుతూ పంచడం,హ్యామ్‌లెట్స్‌లో పంచడం జరుగుతోంది. కొంత మందికి కూలీ పోతోందని అంటున్నారు. అది ప్రభుత్వం దృష్టికి వచ్చింది. వారికి రెండు శాతం సర్వీస్ ఛార్జీలు ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచన చేయడం జరుగుతోంది. వాస్తవంగా, మహిళా సంఘాలే ఎప్పటికీ పెన్షన్స్ పంచాలనేది ప్రభుత్వం చూస్తోంది. కానీ మహిళా సంఘాలు ఈ పంపిణీని పారదర్శకంగా చేయగలుగుతారా అనేది ఉంది. 700 మండలాలు తీసుకోవడం జరిగింది. ప్రతీ నెలా 1వతేదీన పంచడం జరుగుతుంది. రాబోయే రోజులలో మహిళా సంఘాలను విత్‌డ్రా చేసి మండల ఆఫీస్‌కి చేయడం జరుగుతుంది. ఈ రోజు ఇన్నోవేటివ్ స్కీమ్ స్మార్ట్ కార్డ్ వరంగల్ జిల్లాలో ఒక ఆరు మండలాల్లో ప్రవేశపెట్టడం జరిగింది. ధర్మసాగర్, హనుమకొండ, రఘునాథపల్లి, రాయపర్తి,ఈసుకొండ, స్టేషన్ ఘనాపూర్ మండలాల్లో ఆరు బ్యాంకుల్లో, ఎస్.బి.ఐ., ఎస్.బి.హెచ్., యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యు.టి.ఐ., ఆంధ్ర బ్యాంక్, ఏ.పి. గ్రామీణ వికాస్ బ్యాంక్స్ ద్వారా ఈనాడు స్మార్ట్ కార్డ్ ద్వారా పెన్షన్స్ అందచేయడం జరుగుతోంది. వచ్చే నెల నుండి కరీంనగర్ సిరిసిల్లాలో, తిమ్మాపూర్ 'సినో'

అసోసియేషన్ వారు ముందుకు వస్తున్నారు. ఈ స్మార్ట్ కార్డ్ ద్వారా పెన్షన్స్ పంపిణీ చేస్తారు. గౌరవసభ్యులు వంశీకృష్ణ గారు చెప్పినట్లు ఎక్కడయినా చనిపోయినవారుంటే, మహిళా సంఘాలు ఆ పేరు కొట్టివేసి వేరే కొత్త పేరు వ్రాసుకుని పంచుతున్నారన్నారు. వాస్తవంగా, మహిళా సంఘాలకు ఆ అధికారం లేదు. కేవలం ఎం.పి.డి.ఓ.,లకు ఆ అధికారం ఉంది. చనిపోయారని తెలిసిన తరువాత ఎంపిడిఓ.,లు గ్రామసభలో ఎంపిక చేసిన తరువాతనే మంజూరు చేయడం జరుగుతుంది. కేవలం పంపిణీ కార్యక్రమం మాత్రమే మహిళా సంఘాలు చేస్తున్నాయి. బలరామకృష్ణ మూర్తిగారు వృద్ధాప్య పెన్షన్స్ ఎంపిక చేయడంలో 65 సంవత్సరాలు దాటనీ, తక్కువ వయస్సు వారిని ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. ఎంపిక గతంలో జరిగింది. ఈ మూడు సంవత్సరాల్లో జరగలేదు. ఈ ప్రభుత్వం మాత్రం చాలా పారదర్శకంగా శాట్యు్రేషన్ పద్ధతిలో ఎంత మంది ఎలిజిబుల్ ఉన్నారో వారందరికి పెన్షన్స్ ఇవ్వడానికి సిద్ధంగా ఉందని మనవిచేస్తున్నాను.

ఉ.9.20

గతంలో ఎటువంటి పొరపాట్లు జరిగాయో వాటిపైన తప్పకుండా ఎంక్వైరీ చేసి చర్యలు తీసుకొంటాము. అటువంటి వారిని ఏరివేయడానికి ప్రయత్నం చేస్తామని తమ ద్వారా సభకి తెలియజేస్తున్నాను.

MR. SPEAKER: Now the Minister has answered comprehensively. All the issues have been handled. He mentioned that he would take action if any irregularities are there. He said that he would get them enquired into. That is enough. చాలా సవివరంగా సమాధానం ఇచ్చారు. We will leave it here. He said that he would get it enquired.

## మెట్‌పల్లి నియోజక వర్గంలో పాలశీతలీకరణ కేంద్రం

ప్రశ్న నెం.35(7857 )

శ్రీ కొమిరెడ్డి రాములు (మెట్‌పల్లి)– గౌరవనీయులైన పశు సంవర్ధక శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) మెట్‌పల్లి నియోజకవర్గంలో పాల శీతలీకరణ కేంద్రం లేనందువల్ల ప్రజలు, రైతులు తీవ్ర సమస్యలను ఎదుర్కొంటున్న విషయం వాస్తవమేనా :

ఆ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్యలు ఏమిటి ?

**పశు సంవర్ధన, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య పరిశ్రమల శాఖ మంత్రి ( శ్రీ మండలి బుద్ధ ప్రసాద్ ):**

అ) లేదండి.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ కొమిరెడ్డి రాములు :- అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు రాజీవ్ నగర బాట కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చి దీన్ని మంజూరు చేసిన తరువాత ఫౌండేషన్ కూడా వేశారు. ఫండ్స్ కూడా ఇచ్చారు. వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మంత్రి గారు పనులు ప్రారంభిస్తామని అంటున్నారు. ఇంకా కల్లాపూర్, మల్లాపుర్, ఇబ్రహీంపట్నం, మెట్‌పల్లిల్లో కూడా ప్రారంభిస్తామని చెప్పి కలెక్టర్ గారితో మాట్లాడారు. మీరు ఎప్పటిలోపు ప్రారంభిస్తారో సమాధానం చెపితే నేను మళ్లా కొన్ని వివరాలు అడుగుతాను.

శ్రీ మండలి బుద్ధప్రసాద్ (అవనిగడ్డ):-అధ్యక్షా, మెట్‌పల్లి నియోజకవర్గంలోని గ్రామాల్లో ఉత్పత్తి అయిన పాలను కరీంనగర్ మిల్క్ ఏరియాల్లో పనిచేస్తున్న జగిత్యాల పాలశీతలీకరణ కేంద్రం, మరియు రాయకల్ మండలంలోని బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్‌ద్వారా పాలు సేకరించబడుతూ, మార్కెట్ సౌకర్యం కల్పించబడుతోంది. అయితే.....

(అంతరాయం)

(తెలుగుదేశం పార్టీ వారు అంతకు ముందు వేసిన ప్రశ్నలకు సరైన సమాధానం ఇప్పించాలని పదే పదే ప్రొసీడింగ్స్‌కి అంతరాయం కలిగిరిచారు)

మిస్టర్ స్పీకర్ :- ఈ విధంగా అంతరాయం కల్పించడం బాగాలేదు. This is not proper. నేను మీకు అవకాశం కల్పించాను. When you were given an opportunity, it is not proper to stall the House.

(అంతరాయం)

శ్రీ మండలి బుద్ధప్రసాద్ :- ప్రస్తుతం పాల శీతలీకరణ కేంద్రాలు....

(అంతరాయం)

MR. SPEAKER : What is this? Please sit down. క్వశ్చన్ అవర్‌లో ఏమిటమ్మా ( శ్రీమతి పడాల అరుణని ఉద్దేశించి) ఇది. మీరు విషయాలు చెప్పారు. క్వశ్చన్ అవర్‌లో ఏమిటమ్మా ఇది. మీకు అవకాశం ఇవ్వడం జరిగింది. బలరామ్ గారు మాట్లాడారు. Minister said he will enquire into, if there is anything. Everyone cannot insist on holding the House like this.

(అంతరాయం)

బలరామ్ గారు మీ దగ్గర ఉన్న సమాచారం పంపించమని చెప్పాను. The Minister said he will enquire into it. If you have information you pass it on. He will enquire into. He made certain observations. Minister said that he will enquire into it. Leave it there. Every issue cannot be converted into a debate. If there is anything specific, you pass on the information. ఇప్పుడు మీకు మాట్లాడే అవకాశం ఇచ్చాను. మాట్లాడేప్పుడు మీరు కొన్ని సమస్యలు చెప్పారు. Minister will enquire into it. ఇప్పుడు సమయం 9.30ని.లు కాబోతోంది. ఒక ప్రశ్న గంటకుపైగా తీసుకొంటే ఎట్లా. Try to understand. It is not good.

(అంతరాయం)

శ్రీ కరణం బలరామ కృష్ణమూర్తి :- మంత్రి గారు సభను మిస్‌లీడ్ చేస్తున్నారు.

MR. SPEAKER: Hon'ble Minister said that he would enquire into it. Leave it there.

(తెలుగుదేశం సభ్యులు అవకాశం ఇవ్వాలనే పదే పదే పట్టుబడుతున్నారు. )

I am sorry. You pass on the information. Minister said that the matter would be enquired.

(అంతరాయం)

శ్రీ మండలి బుద్ధ ప్రసాద్ :- కరీంనగర్ కలక్టర్‌గారు మంజూరు చేశారు.

(అంతరాయం)

MR.SPEAKER: You have made certain allegations. They will be enquired into. Now that is enough. Please pass on the information. He will get it enquired.

శ్రీ మండలి బుద్ధ ప్రసాద్ :- జాప్యం జరగడం వల్ల కొంత ఆలస్యం జరిగింది. అయితే ఈ రోజున కలక్టర్‌గారితో మాట్లాడితే, వారు చర్యలు చేపడతామని చెప్పడం జరిగింది. కూలింగ్ సెంటర్ పనులు ప్రారంభించిన తరువాత, కావాల్సిన నిధుల్ని జిల్లా కలక్టర్‌గారు అందజేస్తారు.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

అలాగే గౌరవ సభ్యులు , కత్లాపూర్, మల్లాపుర్, ఇబ్రహీంపట్నం, మెట్‌పల్లిల్లో కూడా శీతలీకరణ కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఆ విషయాన్ని కూడా నేను కలక్టర్‌గారి దృష్టికి తీసుకురావడం జరిగిందని తలియజేస్తున్నాను.

(అంతరాయం)

SRI KOMIREDDY RAMLU: Mr. Speaker Sir, I once again convey my thanks to the Hon'ble Chief Minister. స్పీకర్‌గారు ఈ సమాధానాన్ని చూసినట్లైతే, దీన్ని అధికారులు చూడకుండా వ్రాశారు. భౌగోళికంగా ఆ పరిశ్రమ ఎట్లా ఉందో చూడకుండా వ్రాసినట్లు ఉంది. దయచేసి మళ్లీ ఒకసారి చూడాలని కోరుతున్నాను. ఇబ్రహింపట్నం మండలంలో, కేశాపురం కోల్డ్ స్టోరేజీ, ఏవైతే మారుమూల ప్రాంతాలు ఉన్నాయో, రిహాబిలటేషన్‌గా వచ్చిన గ్రామాలు ఉన్నాయో, జగిత్యాల నుండి పాలుతీసుకు వెళ్లే లోపల మొత్తం పాలన్నీ చెడిపోతాయి. మేము ఆరోజు అప్పీల్ చేసినప్పుడు, ముఖ్యమంత్రి గారువచ్చి ప్రారంభించారు. కనీసం ఆగస్టు 15వ తెదీలోపు పనులు చేయడానికి, కత్లాపూర్, మల్లాపుర్, ఇబ్రహీంపట్నం, మెట్‌పల్లిల్లో పనులు స్టార్ట్ చేయాలి. రాష్ట్రంలోని అధికారులు వీటిని చూడకుండా ఉండి మంత్రి గారిచే సమాధానం చెప్పించినట్లు ఉన్నారు. ఈ నాలుగు శీతలీకరణ కేంద్రాలను 15 ఆగస్ట్ లోపు పనులు చేయాలని కోరుతున్నాను.

ఉ. 9.30

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ : అధ్యక్షా, కొమిరెడ్డి రాములు గారు కోరిన విధంగా ఇప్పుడు మెట్‌పల్లి సెంటర్‌కు నిధులు మంజూరు అయ్యాయి. మిగతా ఇబ్రహీం పట్నం, మల్లాపురం మండలాలలో కూడా వీటిని ప్రారంభించబోతున్నాము. మేం నిధులు ఇవ్వడం జరుగుతుంది. ఎందుకంటే ప్రతి మండలంలోనే కాదు రాష్ట్రంలోని ప్రతి మండలంలో కూడా ఈ బల్క్ మిల్క్ కూలింగ్ సెంటర్సును పెట్టాలన్న ఆలోచన మేము చేస్తున్నాము. అందుకోసం దాదాపు రూ. 500 కోట్ల తో ప్రణాళికను రూపొందించాము. ఈ ఏడాది ముఖ్యమంత్రి గారు ప్రత్యేక ప్యాకేజీతో రూ. 75 కోట్లను పాలపాడి సమాఖ్యకు ఇవ్వడం జరిగింది. దాని ద్వారా 136 బల్క్ మిల్క్ కూలింగ్ సెంటర్సును మేము మొదలు పెట్టడం జరుగుతుంది. అలాగే రాములు గారు

అడిగిన మిగతా మండలాల్లో కూడా తప్పనిసరిగా వీటిని ఏర్పాటు చేయించే ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాను.

## డిస్ట్రిబ్యూషన్ కంపెనీల లాభాలను విద్యుత్ ఉత్పాదనా కేంద్రాలలో పెట్టుబడి పెట్టుట

ప్రశ్న నెం.36(7947)

Sri Dronamraju Sreenivasa Rao (Chennur )- Will the Minister for Energy & Coal be pleased to state:

a) Whether the A.P. State Electricity Regularity Commission has suggested to the Government to invest the profits of Distribution Companies in Power Plants;
b) If so, the response of the Government on the suggestion; and
c) Performance of the DISCOMs in improving their financial positions over the last two years?

**MINISTER FOR ENERGY & COAL (SRI MOHD. ALI SHABBIR):**

a) Yes, sir.
b) Basing on the suggestions of the Government the APERC in the Tariff Order for the Financial Year 2007-2008, has directed that the surplus/profits generated as per the projections during the Financial Year 2007-2008 in respect of APCPDCL & APEPDCL may be transferred to the State Government to enable it to invest in the forthcoming Power Projects i.e., Krishnapatnam and Kakatiya Thermal Projects of APGENCO (a State Government Generating Company).
c) All DISCOMs have improved their financial position over the last two years and they are in profits.

శ్రీ ద్రోణంరాజు శ్రీనివాస రావు : అధ్యక్షా, గౌరవ మంత్రి గారు తెలియ జేసిన సమాధానాన్ని నేను హృదయపూర్వకంగా అభినందిస్తు న్నాను. ఏడాదికేడాది పెరుగుతున్నటువంటి విద్యుత్ వినియోగం దృష్ట్యా విద్యుత్ ఉత్పత్తి పెంచుకోవలసిన అవసరం ఉందని ప్రభుత్వం గుర్తించడం, అలాగే ఈ నేపథ్యంలో డిస్కాం లాభాలను ఏపి జెన్కో వారిని విద్యుత్ ప్రాజెక్టులలో పెట్టుబడి పెట్టడానికి అనుమతిస్తున్నట్లు గౌరవ మంత్రి గారు తెలియజేయడం నేను హృదయ పూర్వకంగా అభినందిస్తూ మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కొన్ని వివరాలు అడుగుతున్నాను.

ముఖ్యంగా ప్రస్తుతం రాష్ట్రంలో ఏ ఏ డిస్కామ్స్‌లో ఎంత మేర లాభాలు వస్తున్నాయి. గత 3 ఏళ్లుగా డిస్కాముల్లో ఉన్న లాభాలు నష్టాల వివరాలు ఇస్తారా? ఆంధ్ర ప్రదేశ్ లో ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ అనుమతి మేరకు డిస్కాంలో వచ్చిన లాభాలను ఏ ఏ విద్యుత్ ప్రాజెక్టులలో ఖర్చు పెట్టనున్నారు? పెట్టుబడి పెడుతున్నారా? ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 2007-08 లో డిస్కాం లాభాల ఆర్థిక పరిస్థితి ఎలా ఉంటుందని అంచనా వేశారు? అన్ని డిస్కామ్స్‌లో గడించే విధంగా ఏమి చర్యలు తీసుకుంటున్నారు? రాష్ట్రంలో ప్రస్తుతం విద్యుత్ ఉత్పాదన డిమాండు మేరకు తగినట్లుగా ఉందా? విద్యుత్ వినియోగం క్యాటగిరీ వారీగా ఏ మేరకు ఉంది? ఉత్పత్తి డిమాండ్‌ల మధ్య అంతరాలను గమనించేందుకు ఏ విధంగా చర్యలకు తీసుకుంటున్నారు?

ఎపి జెన్కో విద్యుత్ ఉత్పాదన వైపు దృష్టి సారించారా? కొత్త ప్రాజెక్టులు నెలకొల్పడానికి ప్రయత్నిస్తున్నారా? ప్రస్తుతం ఎపి జెన్కో ఎన్ని ప్రాజెక్టులను చేపట్టింది? ఎంత పెట్టుబడి అవసరం ? ఆ పెట్టుబడి ఎలా సమకూర్చుకోవాలి అనుకుంటున్నారు. ఆంధ్ర ప్రదేశ్‌ను తిరిగి విద్యుత్ ఉత్పాదనలో మిగులు రాష్ట్రంగా రూపొందించడానికి ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు? 2006-07 సంవత్సరంలో లక్ష్యాన్ని మించి విద్యుత్ ఉత్పత్తి సాధించిన విషయం వాస్తవమా? అయితే ఆ వివరాలు తెలియజేస్తారా? 2007-08 సంవత్సరంలో విద్యుత్ ఉత్పత్తి లో లాభాలు ఎంతో తమ ద్వారా తెలియజేయవలసిందిగా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు 4 డిస్కాం కంపెనీలలో లాభాలు ఎంత వచ్చాయని అడగడం జరిగింది. 2004-05 సంవత్సరంలో ఎపిఇపిడిసిఎల్ కు రూ. 15.38 కోట్లు, ఎస్‌పిడిసిఎల్ లో రూ. 37.8 కోట్లు, సిపిడిసిఎల్ లో ఏమీ రాలేదు. ఎన్‌పిడిసిఎల్ లో రూ. 6.38 కోట్లు, 2004-05 లో 2006-07 లో ఇపిడిఎస్‌సిఎల్ లో రూ. 22 కోట్ల 99 లక్షలు, ఎసిపిడిఎస్‌ఎల్ లో రూ. 11.4 కోట్లు , సిపిడిసిఎల్ లో రూ. 4.59 కోట్లు లాభాలలో ఉన్నాయి. ఈ మధ్య కాలంలో లాభాలలో ఉన్న వాటికి ఎపిఆర్‌సి గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్‌కు ఒక డైరెక్షన్, సజెషన్ ఇచ్చింది. అదేమంటే ఎపి జెన్కోగవర్నమెంట్ కంపెనీ కాబట్టి ఈ వచ్చిన లాభాలు ఈఅందులో పెట్టుబడి పెడితే బాగుంటుందని. దానికి రాష్ట్ర ప్రభుత్వం ఒప్పుకుని ఈ వచ్చిన లాభాల డబ్బును తక్షణం కృష్ణపట్నం, గోపాలపల్లికి పెట్టుబడి పెట్టవలసిందిగా ఆదేశాలు ఇవ్వడం జరిగింది. 2007-08 సంవత్సరంలోని యాక్చ్యువల్ ఫిగర్స్ ఆడిట్ లో ఉంది. అంతేకాకుండా, గత ప్రభుత్వంలో ఈ జెన్కోను ఆ ప్రభుత్వం నెగ్లెక్ట్ చేసిన విషయం వాస్తవం . కానీ మన కాంగ్రెసు గవర్నమెంట్ ఇప్పుడు గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారి ఆధ్వర్యంలో ఎన్ని కొత్త ప్రాజెక్టులు తీసుకున్నామో అవన్నీ కూడా జెన్కో ద్వారా తీసుకున్నాము. విజయవాడ లో 500 మెగావాట్స్ జెన్కో ద్వారా తీసుకున్నాము. కొత్తగూడెంలో 500 మెగావాట్స్‌ను, భూపాల్‌పల్లిలో 500 మెగావాట్స్, జూరాల ద్వారా 246 మెగావాట్స్ జెన్కో ద్వారా తీసుకున్నాము. గత ప్రభుత్వం గ్యాస్ బేస్డ్ తీసుకుంది. ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వానికి రూ. 1200 కోట్లు నష్టం వస్తున్నది అనే విషయం తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియ జేస్తున్నాను. రూ. 40 వేల కోట్లతో సుమారు 10 కొత్త ప్రాజెక్టులు తీసుకున్నాము. రాబోయే 11 వ ప్లాన్ కల్లా మనం ఎడిషనల్‌గా 14,000 మెగావాట్స్ చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## ఎం.సి.హెచ్. స్థాయిని గ్రేటర్ హైదరాబాదు నగరపాలక సంస్థగా పెంపుదల చేయుట

ప్రశ్న నెం .37(7974)

సర్వశ్రీ కళా వెంకట్రావు (వనుకూరు) , జి. సాయన్న (సికింద్రాబాదు కంటోన్మెంట్) , టి. దేవేందర్ గౌడ్, కె. సుబ్బారాయుడు (నర్సాపూర్), సిహెచ్. సత్యనారాయణ మూర్తి(పాలకొల్లు) , ఎ.ఎస్. మనోహర్ (- మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) గత రెండు సంవత్సరాలలో రాష్ట్రంలోని హైదరాబాదును గ్రేటర్ హైదరాబాదుగా, కొన్ని మునిసిపాలిటీలను మునిసిపలు కార్పొరేషన్లుగా అప్‌గ్రేడ్ చేయడం వల్ల, చోటు చేసుకొన్న సామాజిక మార్పు లేమిటి?

ఆ) మునిసిపాలిటీలు, కార్పొరేషన్లను అప్ గ్రేడ్ చేసినప్పటికీ, అదనపు నియామకాలు చేయని విషయం, ఈ కార్పొరేషన్ల పరిధిలోకి కొత్తగా చేరిన సరిహద్దు గ్రామాలలో ఎటువంటి అభివృద్ధీ లేని విషయం వాస్తవమేనా?

ఇ) అయితే, మునిసిపలు కార్పొరేషన్లు, మునిసిపాలిటీల అభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకున్న ప్రత్యేక చర్య లేమిటి?

**మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మంత్రి ( శ్రీ కోనేరు రంగారావు) :**

అ) గ్రేటర్ హైదరాబాద్ మునిసిపలు కార్పొరేషను ఇటీవలే 2007 ఏప్రిల్ నెలలో ఏర్పాటు చేయడమైంది. అయితే, గత రెండేళ్ల క్రితం అప్ గ్రేడ్ చేసిన కొన్ని మునిసిపలు కార్పొరేషన్లలో, కొన్ని సామాజిక మార్పులు చోటు చేసుకున్నాయి.

ఆ) లేదండీ.

ఇ) విదేశీ సంస్థలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి నిధులను సేకరించి, జెఎన్ఎన్యుఆర్ఎమ్, యుఐడిఎస్ఎస్ఎమ్టి, ఎపియుఎస్పి, ఎపియుఆర్ఎంఎస్పి, ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకాలు, ఆర్ఎన్బి మొదలైన వాటి కింద అనేక అభివృద్ధి కార్యకలాపాలను చేపట్టడం ద్వారా మునిసిపలు కార్పొరేషన్లు, మునిసిపాలిటీల అభివృద్ధి కోసం, ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకున్నది.

శ్రీ జి.సాయన్న : అధ్యక్షా, గ్రేటర్ హైదరాబాద్ విషయంలో మంత్రి గారు చెప్పిన సమాధానం ఏ మాత్రం సబబుగా లేదు. ఏప్రిల్లో గ్రేటర్ నోటిఫికేషన్ వచ్చింది. దాదాపు 4, 5 నెలలు అయింది. అక్కడ స్టాఫ్ నియామకాలు లేవు. అదే విధంగా రెండు సంవత్సరాల క్రితం సదరు మునిసిపాలిటీలు రద్దు అయిన తర్వాత , పూర్తి కాలం అయిన తర్వాత కూడా ఎలాంటి పనులూ జరగలేదు. పనులు కుంటుబడే ఉన్నాయని తమకు మనవి చేస్తున్నాను. శివారు మండలాలలో ఎక్కడా కూడా పనులు జరగడం లేదు. అదే విధంగా ఈ రోజు హైదరాబాదు గ్రేటర్లో 5 జోన్సుగా విభజించడం జరిగింది. ఆ 5 జోన్సుకి ఐఎఎస్ ఆఫీసర్సు వస్తారని చెప్పిన తర్వాత కేవలం ఒక్క జోన్కే ఐఎఎస్ ఆఫీసరును ఇచ్చారు. ఒక కమిషనరు మునిసిపాలిటీలను చూడాలంటేనే సమయం సరిపోదు. చాలా పెద్ద మునిసిపాలిటీలు ఉన్నాయి. ఇప్పుడు గ్రేటర్ వచ్చిన తర్వాత దాదాపు 60 లక్షల మంది జనాభా ఉన్న జోన్కు 5గురు కమిషనర్సు ఉండాలి. ఈ 5 గురు జోనల్ కమిషనర్సు ఏం చేస్తున్నారని మంత్రి గారిని అడుగుతున్నాను.

ఉ.9.40

అదే విధంగా శివారు మున్సిపాల్టీల కమీషనర్లను డిప్యూటీ కమీషనర్లుగా చేశారు. వారికి చెక్ పవర్ లేదు. ఎమర్జన్సీగా ఒక వేయి రూ.లు శాంక్షన్ చేసే అధికారం లేదు. అదే విధంగా డ్రైనేజ్ వర్క్స్, మంచి నీటి సరఫరాకు సంబంధించిన పనులు చేసేందుకు రెండు లక్షల రూ.లు మంజూరు చేసే అధికారం కూడా లేదు. ఏవైనా పనులు శాంక్షన్ చేయాలంటే అధికారం లేదు. బిల్లులు మంజూరు చేయలేరు. దాంతో ఇప్పటికే నిర్మించబడుతున్న ఫ్లై ఓవర్ల నిర్మాణం ఆగిపోయింది. ఉదాహరణకు సీతాఫలమండిలో నాలుగు సంవత్సరాల కిందట ఫ్లై ఓవర్ నిర్మాణం చేపడితే, ఇంతవరకు దానిని పూర్తి చేయలేదు. దాన్ని పట్టించుకునే నాథుడే లేడు.

పనులు పూర్తిగా కుంటుపడ్డాయి. గ్రేటర్ హైదరాబాద్ ఏర్పడి, స్పెషలాఫీసరు వచ్చిన తరువాత కూడా ప్రభుత్వం నుండి ఎటువంటి స్పందన లేదు. కేవలం ఒకే ఒక కమీషనర్ మొత్తం గ్రేటర్ హైదరాబాద్‌ను ఏ విధంగా చూస్తాడు అని మీ ద్వారా సంబంధిత మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, గ్రేటర్ హైదరాబాద్ ఏర్పడిన తరువాత నాలాల అభివృద్ధికి రూ. 142 కోట్లు, ఫ్లై ఓవర్ల నిర్మాణానికి రూ. 61 కోట్లు, బేసిక్ సర్వీసెస్ ఫర్ అర్బన్ పూర్ కింద రూ. 133 కోట్లు, చార్మినార్ పెడస్ట్రైజేషన్ ప్రాజక్టుకు రూ. 35 కోట్లు, మూసీ నది ప్రక్షాళనకు రూ. 45 కోట్లు, మొత్తం రూ. 416 కోట్లు మంజూరు చేసి ఖర్చు పెట్టడం జరుగుతోంది. అదే కాకుండా, గ్రేటర్ హైదరాబాద్‌లో విలీనమైనటువంటి మున్సిపాల్టీల్లో, ఎల్బీ నగర్ మున్సిపాల్టీకి రూ. 66 కోట్లు, రాజేంద్రనగర్‌కు రూ. 12 కోట్లు, కుత్బుల్లాపూర్‌కు రూ. 10 కోట్లు, ఉప్పల్‌కు రూ. 3 కోట్లు, గడ్డి అన్నారంకు రూ. 3 కోట్లు, మల్కాజగిరికి రూ. 2 కోట్లు, కాప్రాకు రూ. 1.70 కోట్లు, ఆల్వాల్‌కు రూ. 3 కోట్లు, కుకట్‌పల్లికి రూ. 5 కోట్లు, శేరిలింగంపల్లికి రూ. 5.75 కోట్లు, రామచంద్రాపురానికి రూ. 35 లక్షలు, మొత్తం రూ. 124 కోట్ల 80 లక్షలు ఇప్పటికి మంజూరు చేయబడి, పనులు జరుగుతున్నాయి. ప్రతి డిప్యూటీ కమీషనర్‌కు రెండు లక్షల రూ.లు వరకు మంజూరు చేసే అధికారం ఇవ్వడం జరిగింది. కమీషనర్‌కు రూ. 10 లక్షల వరకు మంజూరు చేసే అధికారం ఉంది.

శ్రీ జి. సాయన్న : అధ్యక్షా, డెవలప్‌మెంటల్ వర్క్స్ శాంక్షన్ చేశామని మంత్రిగారు చెపుతున్నారు. ఆ వర్క్స్ అన్నీ పూర్తి కావడానికి కనీసం మూడు సంవత్సరాలు పడుతుంది. మీరు మల్కాజగిరి మున్సిపాల్టీకి రూ. 2 కోట్లు మంజూరు చేశామన్నారు. కాని మా మల్కాజగిరి మున్సిపాల్టీకి చెందిన రూ.20 కోట్ల నిధులు మీ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ వద్దే ఉన్నాయి. అటువంటప్పుడు మీరు మాకు రెండు కోట్లు రూ.లు ఇవ్వడం ఏమిటి? ఒక్క ఎల్బీ నగర్ మున్సిపాల్టీకి రూ. 60 కోట్లు ఇచ్చారు. కాని మిగతా మున్సిపాల్టీల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులకు నిధులు ఇవ్వలేదు. గతంలో జరిగిన పనులే తప్ప కొత్తగా ఏమీ ఇవ్వలేదు. ఏమీ ఇవ్వకుండా, అది ఇచ్చాము ఇది ఇచ్చామని చెప్పితే ఎట్లా? శివారు మున్సిపాల్టీల్లో సరైన డ్రికింగ్ వాటర్ లేదు, సరైన రోడ్డు లేదు. డ్రైనేజ్ సిస్టమ్ లేదు. వాటన్నింటిని చేయకుండా, నిధులు ఇచ్చామని చెప్పితే ఎట్లా? మీరు చెప్పిన వర్క్స్ ఏవీ కూడా మూడు సంవత్సరాల లోపల పూర్తి కావు.

శ్రీ కోనేరు రంగారావు : విలీనం చేసి రెండున్నర మాసాలే అయింది. మంజూరు చేయబడిన పనులు జరుగుతున్నాయి. అంత క్రితం మూడు సంవత్సరాల నుండి జరగడం లేదు, నాలుగు సంవత్సరాల నుండి జరగడం లేదు అంటున్నారు. జరగడం లేదు కాబట్టే వాటిని గ్రేటర్ హైదరాబాద్‌లో చేర్చినట్లయితే జాతీయంగా, అంతర్జాతీయంగా వచ్చే నిధులు అక్కడ ఖర్చు పెట్టడానికి ఎలిజిబిలిటీ వస్తుందనే ఉద్దేశ్యంతోనే కలపడం జరిగింది. కల్పిన తరువాత చాలా పనులు జరుగుతున్నాయి. మంజూరు చేసిన తర్వాత అవన్నీ కూడా పూర్తి కావాలంటే ఎంత టైమ్ కావాలో గౌ.సభ్యులకు తెలుసు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనం అయినటువంటి మున్సిపాల్టీలు తప్పకుండా సమానమైన అభివద్ధి సాధించాలన్నదే ప్రభుత్వం యొక్క ముఖ్యోద్దేశ్యం అని తమరి ద్వారా గౌ.సభ్యులకు మనవి చేస్తున్నాను.

**MR. SPEAKER: Question No. 7885 (38) has been postponed at the request of the Member.**

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : సార్, నా నియోజకవర్గంలోని మున్సిపాల్టీకి సంబంధించినది. కాబట్టి సప్లిమెంటర్సీకు అవకాశం ఇవ్వండి.

MR. SPEAKER: I can understand but there is time factor, which we have to keep in mind. After 9.30 a.m., I will allow only single supplementary. Your member Sayanna has asked well. You can avail other opportunities.

(శ్రీ దేవేందర్ గౌడ్ నుండి అంతరాయం)

Question No. …

(తమకు అవకాశం ఇవ్వవలసిందిగా టిడిపి సభ్యుల నుండి అంతరాయం)

I am not disputing that.

(అంతరాయం)

మీ నియోజకవర్గంలోని మున్సిపాల్టే. తొమ్మిదన్నర తర్వాత సింగిల్ సప్లిమెంటరీ అనే సాంప్రదాయం నడుస్తోంది. సాయన్నగారు రెండుసార్లు అడిగారు. Now, we will leave it here.

SRI T. DEVENDER GOUD: The Minister is misleading the House.

MR. SPEAKER: If you want to register your protest then I will allow you to speak.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : ఇది చాలా ముఖ్యమైన ప్రశ్న అధ్యక్షా. గ్రేటర్ హైదరాబాద్ చేశామని ప్రభుత్వం గొప్పగా చెప్పుకుంటున్నది. మేము ఆ రోజే చెప్పాం ఇంత పెద్ద గ్రేటర్ హైదరాబాద్ క్రియేట్ చేస్తే, పరిపాలనాపరంగా చాలా సమస్యలు వస్తాయని, కావాలంటే రంగారెడ్డి జిల్లాలో ఉన్న మున్సిపాల్టీలను కొన్నింటిని కార్పొరేషన్స్‌గా డివైడ్ చేయండి అని చెప్పిన తర్వాత, గవర్నమెంట్ చేసింది. చేసిన తర్వాత ఫాలో అప్ యాక్షన్ ఏమి తీసుకున్నారు? హైదరాబాద్ చుట్టు పక్కల ఉన్న మున్సిపాల్టీలు గతంలో ఒక సిస్టమేటిక్‌గా పనిచేసేవి, వాటి ఆర్థిక పరిస్థితి మెరుగుపరుస్తూ, అక్కడ కొన్ని డెవలప్‌మెంటల్ యాక్టివిటీస్ జరుగుతున్న సందర్భంలో ఈ రోజు మీరు వాటన్నింటిని మర్జ్ చేసేశారు. చేసిన తర్వాత సంబంధిత ఎం.ఎల్.ఏ.లతో ఒక్క మీటింగ్ కూడా పెట్టలేదు. వారి ఇష్టానుసారం అడ్మినిస్ట్రేటివ్ యూనిట్స్ అన్నింటిని మార్చేశారు. ఇప్పుడే మంత్రిగారు చదివారు. ఒక మున్సిపాల్టీకి 65 కోట్ల రూ.లు, ఇంకొక మున్సిపాల్టీకి 1 కోటి రూ.లు, మరో మున్సిపాల్టీకి 2 కోట్ల రూ.లు, ఇంకొక మున్సిపాల్టీకి రూ.13 కోట్లు మంజూరు చేసినట్టు చెప్పారు. గ్రేటర్ హైదరాబాద్ అంతటికి ఒకే ఒక స్పెషలాఫీసరును పెట్టారు. ఆయన మొత్తం సిటీ తిరుగుతుంటారు. ఆయన దగ్గరకు ఎవరు వెళ్లగల్గుతారు? కాంప్రహెన్సివ్ డెవలప్‌మెంట్ ప్లాన్ అంటూ ఒకటి ఉండాలనా? ఒక పద్ధతి ఉండాలనా? ఏ పద్ధతిలో మీరు ఫండ్స్ ఇస్తున్నారు? ఉన్న ఫండ్స్ అన్నీ పులప్ చేసేయడం, మొత్తం ఇష్టం వచ్చినట్లు ఖర్చు పెట్టడం. దాంతో డెవలప్‌మెంటల్ యాక్టివిటీస్ బాగా కుంటుపడ్డాయి. గతంలో మేము ఢిల్లీ నుండి శ్రీధరన్ అనే అధికారిని పిలిచి మెట్రో వర్క్స్ స్టార్ట్ చేయించాలని మేము ఇనీషియేట్ తీసుకున్నాము. దానికి ఇంతవరకు అతీగతీ లేదు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి అతీగతి లేదు. మూసీ ప్రక్షాళనకు మేము నిధులు మంజూరు చేశామని ప్రభుత్వం చెప్పుకుంటున్నది. మా పీరియడ్‌లో వాజ్‌పేయిగారితో శంకుస్థాపన చేయించి, వర్క్స్ స్టార్ట్ చేయిస్తే, దానికీ ఇంతవరకు అతీగతి లేదు. మొన్న గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఏవో కొన్ని ఫండ్స్ ఇస్తే,

దాన్ని ఏదో మీరు ఇచ్చినట్లుగా చెప్పుకుంటున్నారు. ఒక వైపు ట్రాఫిక్ సమస్య, మరొక వైపు ఇతర సమస్యలు ఉన్నాయి. గ్రేటర్ హైదరాబాద్ చేసిన తర్వాత మొత్తం కన్‌ఫ్యూజ్ చేసేశారు. అంతకు ముందు శివారు మున్సిపాల్టీలకు చెందిన కమీషనర్లు మా అందరికీ అందుబాటులో ఉండేవారు. వారికి కొన్ని పవర్స్ ఉండేవి. వాటన్నింటిని తీసేశారు. ఓన్లీ సింగిల్ మ్యాన్ షో అయిపోయింది. ఇంత పెద్ద ఏరియాలో ఒక్క ఆఫీసర్ ఎంతవరకు తిరగగల్గుతాడు? సరైన ప్లానింగు లేదు. There is no coordination among the Officers. మొత్తం పరిపాలనను గాలికి వదిలివేశారు. పేరుకు మాత్రం గ్రేటర్ హైదరాబాద్ అని గొప్పగా చెప్పుకుంటున్నారు. కాని వాస్తవానికి మీరు ఏ మాత్రం పనులు చేయడం లేదు. నేను మంత్రిగారిని అడగదలచుకున్నాను. మీరు ఎప్పటిలోగా టోటల్‌గా దీనికి సంబంధించిన అధికారులను పోస్టు చేస్తారు? మీరు ప్లానింగ్ డిపార్టుమెంట్‌ను ఎప్పటిలోగా స్ట్రెంథన్ చేస్తారు? ఇప్పుడు ఎలాగూ ఎలక్టెడ్ బాడీస్ లేవు. ఉన్న ఒక్క హుడాకు ఒకే ఒక ఛైర్మన్. దానికి ఇంతవరకు పాలకవర్గం వేయలేదు. కాంప్రహెన్సివ్ ప్లానింగు లేదు. ఎం.ఎల్.ఏ.లతో ఇంతవరకు ఒక్క మీటింగు కూడా పెట్టలేదు. హుడా వాళ్లు పెట్టరు. మెట్రో వాటర్ వర్క్స్ వాళ్లు పెట్టరు.

ఉ.9.50

ఎలెక్టెడ్ బాడీస్ లేవు. రోడ్లు, డ్రైనేజి లేక వాటర్ రాక ఇబ్బందులు పడుతూ వుంటే ఇష్టానుసారం గ్రేటర్ హైదరాబాదు పేరుతో ప్రభుత్వం చేస్తూ వుంది. Let him specifically tell.

శ్రీ కోనేరు రంగారావు : గ్రేటర్ హైదరాబాదు పరిపాలనకు ఏ విధంగానూ ఇబ్బంది లేకుండా కమిషనర్, స్పెషల్ కమిషనర్, అడిషనల్ కమిషనర్స్ ఐదుగురు, జాయింట్ ఐదుగురు పోస్టులు మంజూరు చేసి, పోస్టింగ్ ఇవ్వడం జరిగింది. స్పెషల్ కమిషనర్నును మాత్రమే కలవాల్సిన అవసరం లేదు. దానికి అనుగుణంగా, గౌరవనీయ సభ్యులు ఎట్లా ఇచ్చారని అడుగుతున్నారు. వారి నియోజకవర్గంలో 3 మునిసిపాలిటీలకు కుతుబుల్లాపూర్‌కు రూ.10 కోట్లు మంజూరు చేశాము. పనులు జరుగుతున్నాయి. ఉప్పల్‌కు రూ.3 కోట్లు, కాప్రాకు రూ.1.7 కోట్లు ఇవ్వడం జరిగింది ఇప్పటివరకూ. పనులు జరుగుతున్నాయి. అందుచేత వారు కమిషనరును కలుసుకోవడానికి ఇబ్బంది లేదు. గ్రేటర్ హైదరాబాదు అయిన వెంటనే ఇటీవలనే జోన్సుగా విభజించి, వాటికి సరిపడా ముఖ్యమైన అధికారులను నిర్ణయించడం జరిగింది. డబ్బులు కూడా పక్షపాతం లేకుండా నిధులు అన్నీ గౌరవ సభ్యులకు అవసరమైనన్ని పెట్టి, మంజూరు చేసి, అవసరమైన సూచనలు చేస్తూ తప్పకుండా వాటిని అనుసరిస్తాము. తప్పకుండా వాటికి కావలసిన నిధులు మంజూరు చేస్తాము.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : అధ్యక్షా.

MR. SPEAKER: You can't hold the house to ransom. మీరు అడిగేరు, మంత్రి గారు రిప్లయ్ ఇచ్చారు. You have taken the opportunity to register your protest. ఒక్క నిముషం వినండి. 9.30 గంటల తర్వాత సింగిల్ సప్లిమెంటరీ. సాయన్న గారు అడిగేరు. మీరు మా నియోజకవర్గం, ప్రొటెస్టు చేస్తామన్నారు. ప్రొటెస్టుతో బాటు మీరు అన్ని వివరాలూ మాట్లాడేరు. Again Minister has replied.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : ప్రొటెస్టు రిజిస్టరు కాలేదు సార్.

MR. SPEAKER: You have not registered your protest - అంటే ఎట్లా? I am sorry. You have already registered your protest. వినండి దేవేందర్ గౌడ్ గారూ. You have been given the opportunity. You have availed the opportunity. You have to adopt flexibility. You have to kindly appreciate. Leave it there. If this is the situation, the House cannot run. You have to give respect for the Chair's direction.

(INTERRUPTIONS)

You are a Deputy Leader and you have been given an opportunity. You have not only registered your protest but also addressed the matter. You have to leave it. You have already registered. You are already on protest. Mike is given. You have registered your protest. మీరు అడిగేరు కాబట్టి, Minister had to respond. Your protest is already registered. How can there be a double protest.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : అన్నీ టెక్నికాలిటీస్‌తోనే నడిపిస్తున్నారా?

( తెలుగుదేశం పక్షానికి చెందిన గౌరవ సభ్యులందరూ లేచి అవకాశం కొరకు డిమాండు చేయసాగేరు.)

MR. SPEAKER: Yes. Absolutely it is going on. After 09.30 you have been given opportunity. I cannot totally run by your mood. I have to see the mood of the entire House. ఈ ప్రాక్టీసు గతంలో చేపట్టినవే. దాని ప్రకారమే నడుస్తోంది. How can they be justified? నేను మాట్లాడితేనే హౌసు నడుస్తుంది అంటే ఎట్లా? What is this? You have been given an opportunity. But you wanted to register protest. Yes. You have registered your protest. What more you want? Leave it here now. There is a way of means of doing it. నేను మొదలే చెప్పాను, 9.30 తర్వాత సింగిల్ సప్లిమెంటరీ అని. లేదు, జరగదు అంటే ఎట్లా? రెండుసార్లు వారు మాట్లాడేరు. తర్వాత మినిస్టరు గారిని చెప్పమన్నాను. You have to kindly understand. You have to appreciate this. Ultimately, we are in Question Hour only. మీరు చెప్పండి. ఎట్లా జరుగుతుంది? We have done only three questions within the last one and a half an hour. You say things are not coming up. How will they come when this is your attitude. ఎవరూ పట్టింపులకు పోవద్దు. On record you wanted. I have allowed. As a Speaker, some responsibility has to be fulfilled. 9.30 తర్వాత no supplementaries అన్నపుడు, అది మీరందరూ తీసుకున్న నిర్ణయమే. I have allowed it. You have to appreciate that. You have been given an opportunity. మీరు ఈ విధంగా చేస్తే ఎట్లా? ప్రొటెస్టు వరకూ అవకాశం ఇవ్వడం జరిగింది. Only for protest you have been given mike. నిరశన తెలుపుతూ అనేక అంశాలు మాట్లాడేరు. అయినా ఎలవ్ చేశాను.

( అంతరాయం)

Then you have to find a way out. This is not the way. I am sorry. By 10'O clock I have to close it. ప్రతిదాని పైన ఇంత పట్టింపులు ఎందుకు? మీరు అప్రీషియేట్ చేయాలి. అవకాశం వచ్చినపుడు ఉపయోగించుకున్నారు. నేను ఇంతకంటే నడిపించను అంటే మంచిది కాదు. You have

already protested. You have to understand. మీరేం మాట్లాడేరు? నిరశన తెలపడానికి మీరు మాట్లాడేరు. Am I not running the House as per the rules?

( తెలుగు దేశం పక్షానికి చెందిన గౌ. సభ్యులు తమ తమ స్థానాలను విడిచి ముందుకు వచ్చి నిలబడ్డారు.)

Don't lose your time. ఇప్పుడు కూడా చెప్పాను. What is this? మీరు చెప్పారు. అనేక అంశాలు మాట్లాడేరు. Few Members have spoken. This is the practice which we have to respect. I have given you opportunity. You have already spoken on that. What is this? నేనేం చెప్పాను? With due respect I have allowed. మీరు చెప్పే విషయాలన్నీ చెప్పారు. నిరశన సాధారణంగా ఒక నిముషంలో చెబుతారు. మీరు అనేక విషయాలు చెప్పారు. ప్రతిసారీ ఇలా ఎలవ్ చేస్తూ పోతే, this cannot be taken as a weakness of the Chair. You have to respect the Chair. దయచేసి, ఈ విధంగా పట్టింపులకు రాకండి. Let us take up next question.

ఉ. 10 .00

మిస్టర్ స్పీకర్ : ఈ విధంగా హౌస్ cannot go on. ఇది మంచి పద్ధతి కాదు . You are all senior Members. Kindly understand and appreciate it. We have to close the matter. Now, let us take up Zero Hour and then Short Discussion. దేవేందర్ గౌడ్ గారూ - you are a very Senior Member.

శ్రీ టి . దేవేందర్ గౌడ్ : హౌస్‌లో ప్రొటెస్ట్ చేసుకునే అవకాశం కూడా లేదా ?

MR. SPEAKER: I will show you the record as to what happened. You are an educated. You kindly understand. స్టార్ట్ అయినప్పటి నుండి ఇప్పటివరకు ఏమేమి జరుగుతుందో చూడండి . You can't pressurize like this. There are certain practices. రూల్స్ కన్వెన్షన్స్ ఉన్నాయి . మీకు ఇంకా అదనంగా అవకాశం కూడా ఇవ్వడం జరిగింది . Now, kindly leave the matter. This is not good. There is a need to discipline. You can't behave like this.

శ్రీ టి . దేవేందర్ గౌడ్ : ప్రొటెస్ట్ చేయడానికి కూడా అవకాశం ఇవ్వరా ? ఏమిటి సార్ ఇది ?

MR. SPEAKER: It is not good. హౌస్ జరగనివ్వము అనే భావన ఎవరికి వచ్చినా అయామ్ సారీ, రూల్స్ ఉన్నాయి . రెగ్యులేషన్స్ ఉన్నాయి . ఆ పద్ధతిలో నడవండి . ఇబ్బంది లేకుండా హౌస్ నడుస్తుంది . ప్రతి క్షణం ఒక్కొక్క సంప్రదాయం ఏర్పాటుచేయాలంటే కుదరదు .

డా . వై ఎస్ రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, నిజంగా I congratulate. మీ ఓపికకు చాలా ధన్యవాదాలు . కన్వెన్షన్స్ ప్రకారం, రూల్స్ ప్రకారం, అన్నింటి ప్రకారం 9 . 30 తరువాత సింగిల్ సప్లిమెంటరీ ఎలా చేస్తున్నారు . ఇది ...........

( టిడిపి నుండి అంతరాయం )

మిస్టర్ స్పీకర్ః ఎవరి క్వశ్చన్‌యినా, సింగిల్ సప్లిమెంటరీ for everyone. It has been going on.

డా .వై ఎస్ రాజశేఖర రెడ్డి ః ఏ క్వశ్చనయినా ...........

( టిడిపి గౌరవసభ్యుడు శ్రీ ఇ . దయాకర రావుచే అభ్యంతరం )

దయాకర్, you are a Senior Member. ఇన్ని సంవత్సరాల నుండి హౌస్‌లో ప్రొసీడింగ్స్ చూస్తుండి మళ్లీ మా క్వశ్చన్ అంటే ఎవరి క్వశ్చనయినా అంతే నాయనా . హౌస్‌లో ఎవరి క్వశ్చనయినా 9 . 30 తరువాత సింగిల్ సప్లిమెంటరీ ఎలా చేస్తారు . మీ తరపున మీ పార్టీ క్వశ్చనే కాదని అనడంలేదు . మీపార్టీ తరపున సాయన్న ఆ క్వశ్చన్ అడిగారు . క్వశ్చన్‌కు సంబంధించిన జవాబులన్నీ మంత్రిగారు చెప్పారు . మళ్లీ దేవేందర్ గౌడ్ నేను మాట్లాడాలి ఇంకొక సప్లిమెంటరీ అడగాలి అన్నాడు . స్పీకర్‌గారు ఇవ్వకపోతే ప్రొటెస్ట్ చేస్తామని పర్మిషన్ తీసుకున్నాడు . స్పీకరుగారు అనుమతిస్తే ప్రొటెస్ట్ ఎంత చెప్పారో నాకు తెలియదు గానీ 15 నిముషాలు స్పీచ్ ఇచ్చారు . ఫలానా ఫలానాది చేస్తారా లేదా అని మంత్రిగారిని అడిగారు . మంత్రిగారు దానికి మళ్లీ జవాబు చెప్పారు . మళ్లీ కూడా కంటిన్యూ చేయాలంటే ఇదెక్కడి న్యాయం . టైం వేస్ట్ చేసుకునేది నూటికి నూరుపాళ్లు మీరు . ఈ రోజు ఉదయం నుండి చూడండి, నిన్న చూడండి, ప్రతిరోజు టైం ఎంత ఎక్కువగా మీకు చేతనైనంతగా చేసుకునే కార్యక్రమం ఎక్కువగా మీ వల్లే జరుగుతున్నది . సమయాన్ని సక్రమంగా వాడుకుంటే చాలా రకాలుగా చర్చించుకోవచ్చు, జవాబులు రాబట్టుకునే ప్రయత్నం చేయవచ్చు . మా బాధల్లా ఏమిటంటే, గవర్నమెంట్ చెప్పే జవాబులు వారికి శాటిస్‌ఫ్యాక్షన్ వచ్చేవరకు we will take the House to ransom అనే పద్ధతిలో మాట్లాడుతున్నారు . ఇది న్యాయం కాదు . ఇది పద్ధతి కానే కాదు . మీరు అడిగేది అడగండి . మేము జవాబు చెప్పేది చెబుతాము . మీరు అడిగే ప్రశ్నలు, మేము చెప్పే జవాబులు కూడా ప్రజలు చూస్తున్నారు . వాళ్లు ఒక డెసిషన్ తీసుకుంటారు . అవసరం వచ్చినపుడు, ఎలక్షన్లు వచ్చినపుడు అయిదు సంవత్సరాలు పూర్తయినపుడు వాళ్లు తీసుకునే డెసిషన్ వాళ్లు తీసుకుంటారు . మేము మంచి పనులు చేశామని అనుకుంటే మళ్లీ మాకు అవకాశం ఇస్తారు . వారి సంతృప్తిమేరకు మేము పనిచేయలేదంటే మాకు అవకాశం ఇవ్వరు . ఇది పద్ధతి కాదు . ఈ రోజు మేము చెప్పినట్లు జరిపితేనే జరగనిస్తాము లేకపోతే లేదనే పద్ధతి ఏ మాత్రం మంచిది కాదని నా అభిప్రాయం . ప్రొటెస్ట్ చేస్తామని అవకాశం తీసుకున్న తరువాత , 15 నిముషాలు మళ్లీ మళ్లీ అదే క్వశ్చన్ మాట్లాడాలి అనడం ఏ మాత్రం పద్ధతి కాదు . కొన్ని పద్ధతుల ప్రకారం చాలా సమస్యలు చర్చించడానికి అవకాశం ఉంటుంది . మన అందరికీ కూడా ప్రతిపక్షంలోని ప్రతి సభ్యునికి కూడా స్పీకరుగారు అంటే అత్యంత గౌరవభావం ఉండాలి . స్పీకరుగారి నిర్ణయం ప్రకారం పాటించకపోతే ఎట్లా నడుస్తుంది ? దయచేసి మరొకవిధంగా అనుకోవద్దు . Let us go to the next question.

శ్రీ టి . దేవేందర్ గౌడ్ ః అపోజిషన్ పార్టీగా మా అభిప్రాయం చెప్పాలా వద్దా ?

MR. SPEAKER: What is your opinion Devender Goud garu on the rules and conventions?

శ్రీ టి . దేవేందర్ గౌడ్ ః స్పీకర్ సర్, ఛైర్ అంటే మాకు అత్యంత గౌరవం ఉంది . మేము ఈ రోజు కొత్తగా రాజకీయాలలోకి, ఈ హౌస్‌లోకి వచ్చినవాళ్లం కాము . వాళ్లకు ఉన్న అనుభవం మాకూడా ఉంది . మాకు కూడా ప్రొసీజర్ ఏమిటి, ఎవరు ఏమిటి ఏ విధానం ఏమిటి ఎక్కడ ఫంక్షన్ చేయాలి we know very well. ఎవరితో చెప్పించుకునే ఖర్మ మాకు పట్టలేదు . అధికారంలో వున్నవాళ్లకు అన్ని అధికారాలు చేతులో ఉంటాయి కనుక అపోజిషన్ పార్టీగా పీపుల్స్ వాయిస్‌ను వినిపించాల్సిన బాధ్యత మాకు ఉంటుంది .

మిస్టర్ స్పీకర్ ః మీరు ఒక్క నిముషం వినండి . దేవేందర్ గౌడ్‌గారూ, వన్ మినిట్ I am only advising you. ఇప్పుడు జరిగిన ఇన్సిడెంట్ పైన ముఖ్యమంత్రిగారు వారి అభిప్రాయం చెప్పారు.. దానిపైన నేను కూడా అదే చెప్పాను . హౌస్‌లో సంప్రదాయాలు ఉన్నాయి . 9 . 30 తరువాత కేవలం సింగిల్ సప్లిమెంటరీ ఉంటుంది . That is the practice which is not set by me. It has been going on for the last 10 to 15 years. 10, 15 సంవత్సరాల నుండీ ఈ సంప్రదాయాలు జరుగుతున్నాయి . 9 . 30 తరువాత సింగిల్ సప్లిమెంటరీ అయినా సాయన్నగారు రెండుసార్లు అడిగారు . మీరు మీ కానిస్టిట్యుయెన్సీ ఉందని చెప్పారు . I understand the importance. But, రూల్స్, కన్వెన్షన్స్ ఇబ్బంది ఉంది . మీరు మాట్లాడుతామని రిక్వెస్ట్ చేశారు . 9 . 30 తరువాత ఒకసారి if we break the tradition, it is difficult, kindly consider అంటే మీరు ఏమన్నారు . I want to protest - అని చెప్పారు . మీరు ప్రొటెస్ట్ చేసే సమయంలో అనేక అంశాలు చెప్పారు . I never stopped. After your protest, Minister replied. ఆ తరువాత మ్యాటర్ క్లోజ్ అయింది . ఇది పార్లమెంటరీ ప్రాక్టీసు . ప్రతిపక్షం అడిగే ప్రశ్నలకు ప్రభుత్వం ఇచ్చిన సమాధానం సంతృప్తి కలుగకపోతే దానిపై నిరసన అనేది పెట్టారు . I went on record and said. మీ నిరసనను రిజిస్టర్ చేస్తున్నాము . Your protest is registered అని నేను రెండుసార్లు మీకు చెప్పాను . In this context, what do you want to do?

ఉ . 10 . 10

శ్రీ టి . దేవేందర్ గౌడ్ ః సార్, దయచేసి ఒకసారి మీరు అర్థం చేసుకోండి . ప్రజలు అర్థం చేసుకోవాలని చేతులెత్తి నమస్కారం చేస్తున్నాను . మాకు మైక్ ఇస్తే మేము అయిదు నిముషాలు మాట్లాడగానే మీరు మొదలుపెడతారు . మాకు ఇక మైక్ దొరకదు . బంద్ ఐపోతుంది .

మిస్టర్ స్పీకర్ ః మైక్‌లో మాట్లాడుతూ మైక్ బంద్ అవుతుందంటే ఎట్లా ?

శ్రీ టి . దేవేందర్ గౌడ్ ః అవతల మాట్లాడేప్పుడు ఒక్క నిముషం కూడా మైక్ చూడరు . ఈ విధంగా ఉంటే మా పరిస్థితి ఏమిటండీ ? మెయిన్ అపోజిషన్‌గా మాకు వచ్చే కోటా రెండు ప్రశ్నలు . ఈ రోజు నేను ఏమి తప్పు చేశాను ? గ్రేటర్ హైదరాబాద్‌కు సంబంధించిన వ్యవహారం వచ్చింది . నా స్వంత కానిస్టిట్యుయెన్సీలో మూడు మునిసిపాలిటీలు ఉన్నాయి . అక్కడ పని జరగడంలేదు .

మిస్టర్ స్పీకర్ : దేవేందర్‌గౌడ్‌గారూ, మళ్లీ రిపిటీషన్ అంటారు . మీరు ఒక మాట వినండి . మీకు రెండు ప్రశ్నలు వస్తాయని అంటున్నారు . ముందు మీరు వినండి . The whole record has to be set straight. మా ఉద్దేశ్యం అది . If you have any grouse, I will appreciate it. I have been allowing you everyday to speak on one subject or the other. రెండవ అభిప్రాయం లేదు . మీరు ఏమన్నారు ? మాకు రెండే ప్రశ్నలు వస్తాయని అంటున్నారు . పార్టీ సంఖ్యను బట్టి ప్రశ్నలు వస్తాయి . అయినా మీ పేరు లేని అనేకమైన ప్రశ్నలు కూడా ప్రతిరోజూ నేను ఎలౌ చేస్తూనే ఉన్నాను . I am ensuring that the Main Opposition Party gets its due opportunity to speak on most of the questions. దానిని దృష్టిలో పెట్టుకుని చెప్పాము గానీ but as a senior Member you should also appreciate మీ ప్రొటెస్ట్ విషయంలో చాలా స్పెసిఫిక్‌గా మీ ఇబ్బంది నాకు అర్థం అయింది . ఒకటి మీ నియోజకవర్గం, రెండవది హౌస్‌లో ఉన్న రెగ్యులేషన్స్‌ను దృష్టిలో పెట్టుకుని ఎలౌ చేశాను . ప్రొటెస్ట్ చెబితే రెండు నిముషాలలో చెబుతారు . But, you went into the details of the subject and taking into consideration of the gravity of the issue, I have permitted even beyond the limits. Still, what more do you want?

శ్రీ టి . దేవేందర్ గౌడ్ : స్పీకర్ సర్, ఈ రోజు మాకు ఉన్న పరిస్థితులలో, టైం లిమిటేషన్‌లో మేము ప్రశ్న అడిగితే వారు కొంత జవాబు చెప్పారు . ఒకవేళ శాటిస్‌ఫ్యాక్టరీగా జవాబు వస్తే నేను ప్రొటెస్ట్ ఎందుకు చేస్తాను ? సార్, మంత్రిగారి జవాబులోనే చెప్పారు ఒక మునిసిపాలిటీకి రు . 65 కోట్లు ఇచ్చారు . మరొక మునిసిపాలిటీకి రు . 1 కోటి మాత్రమే ఇచ్చారు . ఆయనే చెప్పారు . నా నియోజకవర్గంలో అధికారులు వారి ఇష్టానుసారంగా చేస్తున్నారు . ఈ విషయాలు చెప్పకూడదా ? మీకు నమస్కారం చెబుతున్నాము . డెమొక్రసీ ఫంక్షన్ చేయాలంటే ప్రజల పక్షాన ఉండే ప్రతిపక్షం మనోభావనలు మీరు ప్రోత్సహించాలి . అధికారపార్టీని ప్రొటెక్ట్ చేసే పద్ధతిలో స్పీకరు పనిచేస్తున్నారు అనేది రాజకీయ చరిత్రలో చెడ్డపేరు వస్తుంది . దయచేసి అట్లా ఉండవద్దని మీ శ్రేయోభిలాషిగా చెబుతున్నాను . I don't want mention more than that. స్పీకర్‌పైన గౌరవం ఉన్న వ్యక్తిగా ఒక విషయం చెబుతున్నాను . మా ప్రొటెస్ట్, గ్రేటర్ హైదరాబాద్ విషయంలో ప్రభుత్వం ఎటువంటి చర్యలు ప్రాపర్‌గా తీసుకోవడంలేదు . గతంలో ఉన్న ఎడ్మినిస్ట్రేషన్‌ను కొలాప్స్‌చేశారు . అది నడవడంలేదు . నిధులు ఇవ్వడంలేదు . ఏ ఒక్క పని సక్రమంగా జరగడంలేదు . అధికార యంత్రాంగం ఎలక్టెడ్ పర్సన్స్‌ను ఎవరినన్నా పిలిచి ఒక్క విషయం కూడా చెప్పలేదు . ఇంతవరకు ఒక్క మీటింగ్ కూడా పెట్టలేదు . కార్పొరేషన్ మీటింగ్ లేదు . మునిసిపల్ మీటింగ్ లేదు . హుడా మీటింగ్ కూడా లేదు . వారి ఇష్టానుసారంగా అధికారులు పనిచేస్తున్నారు తప్ప వర్క్స్ జరగడంలేదు . అస్థవ్యస్థంగా ఉంది . దీనికి తీవ్రమైన నిరసన తెలుపుతూ సభనుండి వాకౌట్ చేస్తున్నాము .

( తెలుగుదేశం పార్టీ గౌరవసభ్యులు సభనుండి వాకౌట్ చేశారు )

డా . వై ఎస్ రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, ప్రధాన ప్రతిపక్ష పార్టీయొక్క బిహేవియర్ చాలా గర్హనీయంగా ఉంది . వీలున్నప్పుడల్లా, అవకాశం దొరికినప్పుడల్లా స్పీకర్ మీద మోటివ్స్ యాట్రిబూట్ చేసే ప్రయత్నం చేస్తున్నారు . ఈ సభను ఏ విధంగా నడపాలనేదానిపై నీతులు, సుద్దులు చెబుతున్నారు . వాళ్లు 9 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు ఏ విధంగా జరిగిందో స్పీకర్ ఛైర్ ఏ విధంగా వ్యవహరించిందో అంతకంటే చాలా బాగా స్పీకరు ఛైర్ వ్యవహరిస్తున్నది . గౌరవించే రీతిలో, స్పీకరు హుందాతనం, అన్ని రకాలుగా ఎంతో బాగా ఓపికగా వ్యవహరిస్తున్నారు అంటూ చాలామంది

నాతో అంటున్నారు . ఇంత చిన్న వయసులో స్పీకరుగారు ఎంతో హుందాతనం, ఓపిక ఎలా వచ్చింది అంటున్నారు . ఏదో ఒక కారణం పెట్టుకుని ఈ మాదిరిగా వ్యవహారం చేయడం ఏ మాత్రం బాగాలేదు . వాళ్లు అంటారు మాకు వచ్చేది రెండు ప్రశ్నలు అన్నారు . రెండు ప్రశ్నలే రావడానికి కారణం ఏమిటి ? వాళ్లకు ఉన్న మెంబర్‌షిప్ కేవలం 45 అని మర్చిపోతే ఎట్లా ? అంతకుముందు మేము అక్కడ ఉన్నపుడు మాకు నాలుగు క్వశ్చన్స్ వచ్చేవి . మా సంఖ్య అప్పుడు 90 ఉండేది . వారి సంఖ్య 45 పెట్టుకుని రెండు క్వశ్చన్స్ వస్తున్నాయి అంటే ప్రజలు ఇచ్చిన తీర్పుమేరకు హౌస్‌లో క్వశ్చన్ టైం వస్తుంది . మళ్లీ ఇప్పుడు కూడా అంటారు . అదేదో ప్రజలు తప్పు చేసినట్లు మాట్లాడుతున్నారు . 45 మంది ఎంఎల్ఏలను గెలిపించడం ప్రజల తప్పు అంటారు . ప్రొటెస్ట్ చేసేప్పుడు మేము శాటిస్‌ఫై అయ్యేవిధంగా గవర్నమెంట్ జవాబు చెప్పలేదు అంటారు . ప్రతిపక్ష పార్టీగానీ, లేక ఏ ఒక్క సభ్యుడు గానీ వారు శాటిస్‌ఫై అయేవిధంగా జవాబు చెప్పాలంటే ఎట్లా ? వాళ్లు తుచ తప్పకుండా జవాబు చెప్పాలంటే వీలు కానే కాదు . ప్రభుత్వం ఏ విధంగా అధికారం చేయాలనులకుంటుందో ఆ విధంగానే చేస్తుంది . ఒక మునిసిపాలిటీకి రు . 65 కోట్లు, మరొక మునిసిపాలిటీకి రు . 2 కోట్లు ఖర్చుచేశారు అంటారు . గ్రేటర్ హైదరాబాద్‌లో ఎక్కడెక్కడ ఏ ఏ లోటుపాట్లు ఉన్నాయో చూసుకుని వాటిని సవరించే కార్యక్రమం తప్పకుండా చేయాలి . గ్రేటర్ హైదరాబాద్ అనే ఉద్దేశ్యం ఎందుకు కలిగింది ? హైదరాబాద్ చుట్టూ చిన్న చిన్న మునిసిపాలిటీలు చాలా వున్నాయి . వాటికి సంబంధించిన ఆదాయం చాలా తక్కువగా ఉంది . హైదరాబాద్ నగరానికి ట్రాఫిక్ రద్దీకూడా బాగా పెరిగింది . కార్లు ఎక్కువ పెరిగాయి, ట్రాఫిక్ కూడా పెరిగింది . అటువంటప్పుడు హైదరాబాద్ నగరంలో మాత్రమే మౌలిక వసతులు బాగా వుండి చుట్టుప్రక్కల మునిసిపాలిటీల మౌలిక వసతులు పెరగకపోతే, అక్కడ రోడ్లు నారోగా ఉండి హైదరాబాద్‌లో వెడల్పుగా ఉన్నా ప్రయోజనం లేదు . వీటిని కాంప్రహెన్సివ్‌గా డెవలప్ చేయాలనే ఉద్దేశ్యంతో గ్రేటర్ హైదరాబాద్ కార్యక్రమం వచ్చింది . దాదాపు రు . 27 వేల కోట్ల పనులు జరుగుతున్నాయో లేక ప్రారంభించే కార్యక్రమాలు ఈ రోజు హైదరాబాద్‌లో జరుగుతున్నాయి . మెట్రో వరకే కేవలం రు . 7800 కోట్లు హైదరాబాద్ నగరంలో రాబోతున్నాయి . కేవలం 20 కిలోమీటర్లే వస్తుంది, నా మునిసిపాలిటీలో మెట్రో లేదంటే ఎట్లా ? ఎక్కడ రద్దీ ఉంటే అక్కడ వస్తుంది . ఏదో మన అదృష్టం కొద్దీ జెఎన్ఎన్‌యుఆర్ఎం వచ్చింది . దానివలన కేంద్రప్రభుత్వం విపరీతంగా డబ్బులు ఇచ్చే కార్యక్రమం చేస్తుంది . కేంద్రప్రభుత్వం ఇచ్చేదానికి మ్యాచింగ్ మనం కూడా ఇవ్వాల్సి వస్తుంది . కేంద్రప్రభుత్వం 35, 40 శాతం ఇస్తే, మరొక 55, 60 శాతం మన రాష్ట్ర ప్రభుత్వం, మునిసిపాలిటీలు ఇవ్వగలిగితే, కొంత కేంద్రప్రభుత్వం ఇస్తుంది, కొంత రాష్ట్రప్రభుత్వం, మునిసిపాలిటీలు ఇవ్వగలగాలి . ఇదేకాక ఈ గ్రేటర్ హైదరాబాద్‌లో దాదాపు 50 వేల ఇండ్లు నిర్మించే కార్యక్రమం చేస్తున్నాము . ఇంతకుముందు ఎప్పుడయినా జరిగిందా ? దయచేసి వారిని ఆలోచన చేసుకోవాలని కోరుతున్నాను . ప్రతి విషయంలోను ఇంతకుముందు ఎన్నడూ జరగని విధంగా అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి . ఓల్డ్‌సిటీకి ప్రత్యేకమైన ప్యాకేజ్, గచ్చిబౌలి లాంటి ప్రాంతాలలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ ఏర్పాటుచేస్తున్నాము . ఓల్డ్‌సిటి ఎంత భయంకరంగా ఉందంటే మరి 9 సంవత్సరాలు అధికారంలో ఉండి ఓల్డ్‌సిటీ గురించి ఎందుకు పట్టించుకోలేక పోయారు అంటున్నాను . అక్కడ మనుషులు తిరగడానికి అవకాశం లేని పరిస్థితి ఉంది . అటువంటి చోట డ్రైనేజ్ ఏర్పాటుచేస్తున్నాము . మూసీకి సంబంధించి ప్రత్యేకంగా బ్యూటిఫికేషన్ కార్యక్రమాలు ఏర్పాటుచేస్తున్నాము . హుస్సేన్‌సాగర్ క్లీన్సింగ్‌కు రు . 2 వేల కోట్ల రూపాయలు ఏర్పాటుచేస్తున్నాము . మొత్తం రు . 28 వేల కోట్ల రూపాయలు గ్రేటర్ హైదరాబాద్ నగరానికి సంబంధించి ఇంతకుముందు మున్నెన్నడూ కని విని ఎరుగని విధంగా చేస్తుంటే

హైదరాబాద్‌లో డెవలప్‌మెంట్ జరగలేదు ఎక్కడా జరగలేదు, ఏమీ జరగలేదు అని మాట్లాడడానికి ఉపయోగించుకుంటున్నారు తప్ప నిజాన్ని నిర్భయంగా ఒప్పుకోడానికి భయపడుతున్నారు . హైదరాబాద్ నగరానికి సంబంధించి ఏ రోజయినా చర్చ చేయడానికి మాకు ఏ విధమైన అభ్యంతరం లేదు .
ఉ.10.20

మీరేదైనా సమయం కేటాయించండి, చర్చించడానికి మాకు ఏ విధమైన అభ్యంతరమూ లేదు. హైదరాబాదు నగరం గ్రేటర్ హైదరాబాదు అయిన తరువాత ఈవాళ జరుగుతున్న లేకపోతే ఇంకొక 6 నెలల్లో మొదలు పెట్టబోయే ఏన్నో కార్యక్రమాల డిటెయిల్డ్ లిస్టును ఇచ్చే కార్యక్రమం చేస్తాము. హైదరాబాదు నగరం గ్రేటర్ హైదరాబాదు అయిన తరువాత అది ఒక వరల్డ్ క్లాస్ సిటీ. కేవలం 3 మాసాలు అయింది గ్రేటర్ హైదరాబాదు అయి. వరల్డ్ క్లాస్ సిటీగా హైదరాబాదును అభివృద్ధి చేసే కార్యక్రమం చేస్తున్నాము.

హైదరాబాదు నగరంలో ఈవాల్టి జనాభా 60 లక్షలు వుంటే, మరొక 7, 8 సంవత్సరాలలో ఇది 120 లక్షలు కావడానికి అవకాశం వుంది. మంచి నీటి సమస్యను తీర్చే విషయంలో ప్రత్యేకమైన కృషి కావాలి, డ్రైనేజ్ అవసరాలు తీరే విషయంలో ప్రత్యేకమైన కృషి కావాలి, రోడ్లకు సంబంధించి, మెట్రోలకు సంబంధించి, ఎలక్ట్రిసిటీకి సంబంధించి, ప్రతి చోటా ఎప్పుడూ, కనీ వినీ ఎరుగని హైదరాబాదు డవలప్‌మెంటును చూస్తున్నాము. ఈ డవలప్‌మెంట్ ఇంకా కూడా కొనసాగుతుంది. ఇష్టానుసారంగా చేసే కార్యక్రమం కాదు.

దేవేందర్ గౌడ్ గారి అసెంబ్లీ సెగ్మెంట్‌కు సంబంధించిన ఒక మునిసిపాలిటీలో తక్కువ డవలప్‌మెంట్ చేయాలని మాకు లేదు. ఎక్కడెక్కడ అవసరమో, ప్రజలకు సంబంధించిన అవసరాలను గుర్తించి, వీరు కలలో కూడా ఊహించి ఎరుగని విధంగా, కనీవినీ ఎరుగని విధంగా ఎంత పెద్ద ఎత్తున డవలప్‌మెంట్ జరగడానికి అవకాశం వుందో, అంత మేరకూ డవలప్‌మెంట్‌ను చేయడం జరుగుతుంది. In the very near future, the City of Hyderabad would definitely become as one of the World Class Cities.

( ప్రతిపక్ష సభ్యులచే తీవ్ర అంతరాయం )

MR.SPEAKER: Question No.38 (7885) has been postponed at the request of the Hon'ble Member.

(Interruptions)

If you want to have any further discussion over the issue, I will allow the Short Discussion and then you can participate.

డా. జి.విజయ రామారావు : స్పీకర్ సర్, ముఖ్యమంత్రి గారు చాలా వివరణాత్మకంగా హైదరాబాదు నగరం అభివృద్ధి గురించి సమాధాన పరిచే ప్రయత్నం చేసారు. తెలుగుదేశం పార్టీ నుంచి దేవేందర్ గౌడ్ గారు అడిగింది ఏమిటి ? మీరు గ్రేటర్ హైదరాబాదును ఏర్పాటు చేసిన తరువాత గ్రేటర్ హైదరాబాదు పరిధిలో వున్న మునిసిపాలిటీలకు కేటాయించిన నిధులకు రేషనాలిటీ లేదని. మీరు కేవలం హైటెక్ సిటీ, కూకట్ పల్లి, రాజేంద్రనగర్ ప్రాంతాలలో పుష్కలంగా నిధులను కేటాయిస్తే హైదరాబాదు డవలప్‌మెంట్ అయిపోయినట్లేనా ?

ఈ నిధుల కేటాయింపు సందర్భంగా ఒక్క విషయం చెబుతాను. ఇప్పుడు ప్రస్తుతం గ్రేటర్ హైదరాబాదు నగరానికి ఎన్నుకోబడిన స్థానిక ప్రజా ప్రతినిధులు లేరు, వున్న శాసన సభ్యులను కాన్ఫిడెన్స్‌లోకి

తీసుకోలేదు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నపుడు, వాటిని పట్టించుకున్నట్లుగా కనిపించడం లేదు. అధికారులు వారి ఇష్టానుసారంగా వున్న డబ్బును ఎక్కడ ఖర్చు పెట్టాలనుకుంటే అక్కడ ఖర్చు పెట్టి కొన్ని ప్రాంతాలను నిర్లక్ష్యం చేసి పట్టించుకోకపోవడం వల్లనే హైదరాబాదులో ఇప్పుడు విద్యానగర్, అంబర్‌పేట, ప్రాంతాలలో చాలా సమస్యలున్నాయి. హైటెక్ సిటీని చూపెట్టి మొత్తం హైదరాబాదు అంతా డవలప్ అయిపోయిందంటే ఎట్లా ? ప్రభుత్వం గ్రేటర్ హైదరాబాదుకు సంబంధించి అభివృద్ధి కోసం నిధుల కేటాయింపులలో పారదర్శకత చూపెట్టనందువల్ల రేషనాలిటీ లేనందువల్ల అభివృద్ధిలో పక్షపాతం చూపించినందుకు, ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సబబుగా లేదని టి.ఆర్.ఎస్. పక్షాన నిరసన వ్యక్తం చేస్తున్నాను.

శ్రీ జి.కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్): అధ్యక్షా, గ్రేటర్ హైదరాబాదు అభివృద్ధి కార్యక్రమాల గురించి ముఖ్యమంత్రి గారు చాలా చెప్పారు. ఈ సమావేశాలకు హాజరయ్యేందుకు గాను శాసన సభ్యులు తమ ఇళ్ల నుంచి బయలుదేరితే మధ్యలో రోడ్లపై ట్రాఫిక్ సమస్య ఏ విధంగా వుందో ఒకసారి ఆలోచించండి. కనీ వినీ ఎరుగని అభివృద్ధి అట. ఆ అభివృద్ధి మాకు మాత్రం కనిపించడం లేదు, హైదరాబాదు ప్రజలకు కనిపించడం లేదు, ముఖ్యమంత్రి గారికి మాత్రమే కనిపిస్తోంది.

కనీవినీ ఎరుగని అభివృద్ధి వున్నపుడు అది మాకు కనిపించాలి కదా. ట్రాఫిక్ జామ్‌లు గంటల తరబడి వుంటూ వుంటే ప్రభుత్వం కాని, పోలీసు అధికారులు కాని, మునిసిపల్ అధికారులు కాని, పట్టించుకోవడం లేదు. వర్షంతో హైదరాబాదు రోడ్లు గుంతలు పడి నడవలేని పరిస్థితులలో, ఆ గుంతలలో పడి చనిపోతూ వుంటే, కనీసం కాల్వలకు సిల్ట్ తీయించలేదు. చిన్నపాటి వర్షం వస్తే, రోడ్లపై ట్రాఫిక్ ఆగిపోతే, హైదరాబాదును ఇంద్రభవనంగా, చంద్రభవనంగా ముఖ్యమంత్రి గారు పొగడడం ఎట్లా వుందంటే, వాస్తవాలను ప్రక్కదారి పట్టించినట్లుగా కనబడుతోంది.

సిబ్బంది లేరు, పారిశుద్ధ్య కార్యక్రమాలు లేవు, అధికారులకు అకౌంటబిలిటీ లేదు. ప్రభుత్వం వీటిపైన దృష్టి కేంద్రీకరించినట్లయితే ఒక శాసన సభ్యునిగా ఈ ప్రభుత్వం తీసుకున్న అన్ని రకాల అభివృద్ధి కార్యక్రమాలకూ మేము సహకారం అందిస్తామని చెబుతున్నాను. రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తరువాత ఒక మీటింగ్ జరిగింది, 2005లో. అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ముఖ్యమంత్రి గారు ఇంత వరకూ శాసన సభ్యులతో ఒక్క మీటింగ్ కూడా పెట్టలేదు. ఈ రకంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులను ఈ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోంది. అందుకు నిరసనగా, ప్రభుత్వం గ్రేటర్ హైదరాబాదు పట్ల, అభివృద్ధి కార్యక్రమాల పట్ల వహిస్తున్న నిర్లక్ష్యానికి నిరసనగా మా పార్టీ వాకౌట్ చేస్తోంది.

SRI AKBARUDDIN OWAISI(Chandrayangutta) : Mr. Speaker, Sir, just now, the Hon'ble Chief Minister was mentioning about various developmental activities being carried out in the City of Hyderabad and in particular he had mentioned about the special package announced by the Government recently for the overall development of the Old City. We have gone on record and thanked the Congress Government particularly Dr. Y.S. Rajasekhara Reddy, Hon'ble Chief Minister for having announced a special package for the Old City. But, Sir, this question is pertaining to the Greater Hydrabad and the Old City package was declared before the emergence of Greater Hyderabad. The Greater Hyderabad has come into emergence only after merging the surrounding municipalities into it. But, the District re-organisation has not yet been done. Greater Hyderabad limits and jurisdictions come into the Hyderabad District, Ranga Reddy

District and certain parts of Medak District. The Government should look into the problems being faced by these areas and that total development work needs to be done. After the emergence of the Greater Hyderabad, the workload has been increased and that the additional staff has not been recruited as a result of which, the existing staff are not able to cope up with the increasing workload. Further, the reason for my protest is that after the completion of three years in the office, the Congress Government in the State had declared that no new taxes would be imposed on the part of the people particularly on the people of Hyderabad. Contrary to it, the Government has recently issued the Orders according to which after the emergence of Greater Hyderabad, the taxes have been increased manifold. Property taxes have also been increased and the Government has also increased all other taxes. Further, after the emergence of Greater Hyderabad, the City of Hyderabad is totally put under darkness. Therefore, I request the Government to kindly withdraw that Government Order with immediate effect, otherwise, it would become a great burden for the poor people living in the City of Hyderabad.
ఉ.10.30

No street lights are coming. There is no maintenance. In the DRC meeting also, all the city MsLA have raised this issue saying that there is poor maintenance. But it has not been taken care of. The previous Government has neglected the old city. This Government has given the package. But after the emergence of Greater Hyderabad, again old city is being neglected. There should be an equal share of budget allocation for the development of the entire city. Not the new areas should be concentrated because the old city needs playgrounds, parks and we need everything. Our party protests the G.O. that has been issued enhancing the property taxes. Our party demands that the G.O. should be withdrawn.

శ్రీ నోముల నర్సింహయ్యః పట్టణ ప్రాంతాలకు సంబంధించి ప్రత్యేకంగా,గ్రేటర్ హైదరాబాద్‌కు సంబంధించి రాజ్యాంగ స్ఫూర్తి కోసం 74వ రాజ్యాంగ సవరణ జరిగిన తరువాత క్రమం తప్పకుండా 5 సంవత్సరాలకొకసారి, అన్ని రకాల సౌకర్యాలు ఇవ్వాలని స్థానిక ప్రజాప్రతినిధులు కూడా కోరారు. దురదృష్టం ఏమంటే, హైదరాబాద్‌కి సంబంధించి ఇప్పుడు కూడా అదే పరిస్థితి వచ్చింది. ఇప్పుడు చెప్పిన పాత బస్తీ విషయంలో ఇతర హైదరాబాద్ ప్రాంతాలను చూసినప్పుడు అధ్వాన్న పరిస్థితి ఉంది. ముఖ్యమంత్రిగారు హైదరాబాద్‌ని, గ్రేటర్ హైదరాబాద్‌గా ప్రపంచంలోనే క్లాస్-1 సిటీగా ఉంచే కోర్కె తప్పు లేదు. కోర్కె ఉన్నంతమాత్రాన నెరవేరదు. దానికి కావలసిన యంత్రాంగం, మిషనరీ, మెకానిజం లేకుండా అవుతుందా? మొఖం నిండా నామాలు పెట్టుకుంటే సత్‌బ్రాహ్మణుడు కాడు. దానికి కావలసిన స్టాఫ్, మెకానిజం, డబ్బు, కార్యాచరణ లేకుంటే ఎలా? మున్సిపాలిటీలలో ఎన్నికలు ఆపారు. ఎన్నికలు లేవు. మున్సిపల్ కార్పొరేషన్స్‌లో ఎన్నికలు లేవు. అన్ని రకాల సమస్యలు నిర్లక్ష్యానికి గురవుతున్నాయి. ఈ ప్రభుత్వం ఆ రకమైన పద్ధతిని ప్రోత్సహించినట్లవుతుంది. దీని నుండి బయట పడాలంటే, తక్షణమే, ఎక్కడైతే వెనకబడి ఉందో ఆ ప్రాంతాలను గుర్తించి ప్రజల అవసరాలను, వాటిని నెరవేర్చడానికి ప్రభుత్వం ముందుకు రానందుకు మేము ప్రొటెస్ట్ చేస్తున్నాము.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డిః అధ్యక్షా,గ్రేటర్ హైదరాబాద్ అయిన తరువాత ట్యాక్స్‌లు కొత్తగా పెంచేది లేదన్నాము. దానికి అనుగుణంగా కట్టుబడి ఉంటాము. We are standing by that. No taxes have been increased. బిల్డింగ్ పర్మిషన్స్‌కి సంబంధించి డెవలప్‌మెంట్ ఛార్జీలు పెంచాముతప్ప మున్సిపాలిటీస్‌కి సంబంధించి ఏ విధమైన ట్యాక్స్‌లు పెంచలేదు.

( అంతరాయం )

రు.26,188 కోట్లకు సంబంధించి అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. హైదరాబాద్‌కి సంబంధించి ఈ అభివృద్ధి కార్యక్రమాలు, I will just enlist in 14 major heads.

| | (Rupees in crores) |
|---|---|
| Development of ORR | 4,600 |
| Development of Airport | 1,700 |
| Development of 31 radial roads | 2,027 |
| Metro Rail System | 8,482 |
| Old City Development Package | 2,000 |
| Musi Beautification | 900 |
| Road Widening | 500 |
| ROB's and Bridges | 300 |
| BRTS | 498 |
| Elevated Express Way | 500 |
| Lakes and Water Bodies Restoration | 500 |
| Development of Nalas | 300 |

Master Plan for improvement of sewerage network throughout GHMC; Supply of drinking water everyday in the entire GHMC area. ఫేజ్ 2 గడచిన సంవత్సరం కృష్ణా వాటర్ సప్లయి స్కీమ్ పూర్తి చేశాము. దానికి సంబంధించి డిస్ట్రిబ్యూషన్ నెట్ వర్క్ చాలా ఉన్నాయి. ఇంతవరకూ హైదరాబాద్‌లో మూడు రోజులకు, నాలుగు రోజులకు ఒకసారి నీరు వచ్చే ప్రాంతాలున్నాయి. మరొక ఆరు నెలల్లో హైదరాబాద్ నగరంలో మొత్తం ఎక్కడయినా సరే, ప్రతీ రోజూ నీరు వచ్చే కార్యక్రమం చేపడతాము.

( గౌరవ సభ్యులు శ్రీ నాయిని నర్సింహారెడ్డి నుండి అభ్యంతరాలు )

ప్రతి రోజూ నీరు వచ్చే కార్యక్రమం వద్దా? ఊరుకోండి. ఇంతవరకూ జరిగిన అభివృద్ధి జరుగుతూనే ఉంటుంది. కనీసం మంచినీరుకు కూడా నోచుకోని ప్రాంతాలు హైదరాబాదులో ఉన్నాయి.

( అంతరాయం )

ప్రొటెస్ట్ అయిన తరువాత ఎందుకు అటు నుండి మాట్లాడుతున్నారు? సాయిల్ ఇన్వెస్ట్‌మెంట్ మేనేజ్‌మెంట్‌కి రు.2,500 కోట్లు, మొత్తం అన్నీ కలిపి రు.26,000 కోట్లకుపైగా అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఇవన్నీ రెండు, మూడు నెలల్లో మొదలయ్యే కార్యక్రమం జరుగుతుంది. ఇంతకుముందు ఎప్పుడూ జరగని అభివృద్ధి హైదరాబాద్ నగరంలో అటు వైపు వారికి ఇష్టం ఉన్నా, చేస్తాము, వారికి ఇష్టం లేకున్నా చేస్తాము.హైదరాబాద్ అంటే కేవలం నలుగురు ప్రతిపక్షానికి సంబంధించిన శాసనసభ్యులది కాదు. హైదరాబాద్ ఇప్పటికి 60 లక్షల మంది ప్రజలకు సంబంధించిన సమస్య. మరొక 10 సంవత్సరాల్లో ఇది 120 లక్షల అవుతుందని అనుకుంటున్నాము. 120 లక్షల జనాభా వచ్చినా కూడా వారికి కావలసిన మౌలిక వసతులు ఏ విధంగా కల్పించాలనే ఉద్దేశ్యంతో ఇంత పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరుపుతున్నాము. వారికి ఇష్టం ఉన్నా జరుపుతాము, వారికి ఇష్టం లేకున్నా జరుపుతాము.

MR.SPEAKER: Now, it is already 10.35 a.m. There are two more questions. I will postpone them to a later date.

SRI AKBARUDDIN OWAISI: G.O.Ms.No.472 is issued and the property taxes have been enhanced. The House is being mislead.

جناب اسپیکر صاحب۔ اویسی صاحب! اگر آپ کے پاس کچھ سناچارہو، جی او ہو، you please forward it to the Government۔ آپ protest کر رہے ہیں۔

جناب اکبرالدین اویسی۔ اسپیکر صاحب! میں protest کرنا چاہتا ہوں۔

( డా. జి. విజయరామారావు, ముఖ్యమంత్రిగారు మాట్లాడిన తరువాత సభ్యులు ఉత్తర్వుతోసహా వచ్చారుఅని అనసాగారు )

మిస్టర్ స్పీకర్ః విజయరామారావుగారూ, ఒక్కసారి వినండి, మరొక్కసారి వినండి.

ఉ.10.40

MR.SPEAKER: We will take it up at the earliest. I will take it up. Time and again will not be allowed. We will take it up at a later date.

(INTERRUPTIONS)

I will take it up during the course of the Session only. I have an announcement. Now, the matter is closed.

SRI AKBARUDDIN OWAISI: We have a copy of the G.O. Sir. The House is being mislead .

MR.SPEAKER: The matter is closed. If you have any information, you pass it on. You have already registered your protest. Now, please sit down.

SRI AKBARUDDIN OWAISI: We have a copy of the G.O. The House is being misled Sir.

MR.SPEAKER: The matter is closed. If you have any information, you please pass it on. You have already registered your protest. Now, please sit down. మీరు నిరసన తెలిపారు. Please Owaisi Sahab.

SRI AKBARUDDIN OWAISI: The G.O. is issued by the Government Sir.

MR.SPEAKER: If you have any information, you pass it on to the Government. You have already registered your protest.

SRI AKBARUDDIN OWAISI: I just want to come on record and say that what the Hon'ble Chief Minister has just now stated is wrong. He is misleading the House.

(INTERRUPTIONS)

MR.SPEAKER: If this the way, we go on, where do we head? Kindly understand. Please sit down. Owaisi Sahab, will you please listen to me? If there is some contradiction, you have the other options. Now please sit down.

(INTERRUPTIONS CONTINUED)

SRI AKBARUDDIN OWAISI: I will read it.

MR.SPEAKER: You have already read it. When you are registering your protest, you have raised so many issues. Yes.

جناب اکبرالدین اویسی صاحب۔ آپ بتا دیجئے۔ آپ پڑھ دیکھیے۔

جناب اسپیکر صاحب۔ آپ سنیے۔ آپ کے پروٹیسٹ کا مطلب کیا ہے؟

جناب اکبرالدین اویسی صاحب۔ آپ ہی بول رہے ہیں صاحب، کوئی دوسرا نہیں بول رہا ہے صاحب۔

جناب اسپیکر صاحب۔ اس کی وجہ یہ ہے کہ آپ آلریڈی بول چکے ہیں۔

جناب اکبرالدین اویسی صاحب۔ میں بول چکا ہوں لیکن ایوان کو گمراہ کیا جا رہا ہے، صحیح کرنا کام نہیں ہے؟

MR.SPEAKER: You have already registered your protest. If you have any information, you please pass on to me. Owaisi Sahab, you have mentioned so many issues while registering your protest. Now, let us leave it here.

(INTERRUPTIONS)

Now, you wanted me to convert this into a Debate. Now, the Chief Minister has mentioned certain things for which you did not agree.

SRI AKBARUDDIN OWAISI: Let me say something.If you only want to say, I will go. You are not at all allowing me.

MR.SPEAKER: Yes, what is that you want to say? You tell me. One minute. After 9.30 a.m., you said further people have to be allowed. Then you wanted to register your protest. Now again, after registering your protest, the Government has replied as per rules and conventions. They have replied it and if you feel that if there is something contradictory, then you have various options or raising the matter. But this subject will close after your protest.

اسپیکر صاحب۔ اویسی صاحب! آپ کے protest کا مطلب کیا ہے؟

You are not happy with the reply. You are not satisfied with the reply. That is the reason as to why you have protested. Otherwise, why do you protest?

(INTERRUPTIONS FROM MEMBERS BELONGING TO MIM PARTY CONTINUED)

Since you are not satisfied, you have protested. While protesting, you have said certain reasons for which the Government has replied. Now in that, if there is difference of opinion, you will have occasions to raise it. But I cannot continue the House like this. Again and again, you are raising the same issue.

SRI AKBARUDDIN OWAISI: The Chief Minister is misleading the House Sir. The G.O. that has been issued.........

MR.SPEAKER: Owaisi Sahab, one minute. You are talking of a .G.O. and the aspects of it. If I continue like this, it will go on. There are other aspects to be discussed in the House. I know as to what you want to say? You have registered your protest. There are conventions.

جناب اکبرالدین اویسی صاحب ۔ اسپیکر صاحب ! آپ ہی بول رہے ہیں، کسی دوسرے کو کچھ بولنے کا موقع ہی نہیں دے رہے ہیں ۔

جناب اسپیکر صاحب ۔ اس کی وجہ یہ ہے کہ آپ already بول چکے ہیں ۔

SRI AKBARUDDIN OWAISI: Can I say something Sir?

MR.SPEAKER: I know as to what you want to say. I do not want to get on to this one to one. Let me make an announcement.

SRI AKBARUDDIN OWAISI: It is my responsibility to rectify the wrong.

MR.SPEAKER: Now, I will adjourn the House and I will call the Floor Leaders. I cannot continue the House like this. Everytime, why I should I plead to every Member?

اسپیکر صاحب ۔ اویسی صاحب ! ایک منٹ آپ سنئے، آپ ایک بات سنئے ۔

We have Rules, we have Regulations. We have conventions. Owaisi Sahab, we have practices.

(INTERRUPTIONS)

We are guided by certain rules and regulations. We have certain conventions. If you want to speak on that, you quote a rule. You quote a convention or you quote a practice. But none of you so far has quoted a rule, or a convention or a practice. And you say, the Speaker should give the opportunity. What is this? Flexibility from the Chair should not be misused. It is my advice to the Members. You have every right to say.

اسپیکر صاحب ۔ اگر آپ کچھ بولنا چاہ رہے ہیں، احتجاج کرنا چاہ رہے ہیں، ایوان اگر غلط راستے پر چل رہا ہے تو اس کے لئے ہمارے پاس rules, conventions and practices ہیں ۔

Yes మీరు నిరసన తెలిపారు. హౌజ్ ఏమైనా తప్పుదారిలో నడుస్తుంటే మనకు రూల్స్, కన్వెన్షన్స్, ప్రాక్టీసెస్ ఉన్నాయి.

SRI AKBARUDDIN OWAISI: I can raise a Point of Order Sir.

MR.SPEAKER: I am going to call all of you and we will sort out on this. Otherwise, this will be a bad brand for the House. It is not good for the House to be continued in this state. Everytime, the Speaker keeps pleading, it is not good. Now, let me make an announcement. Yes, there is an announcement.

## ప్రకటన

## ఉప సభాపతి ఎన్నిక గురించి

"I am to announce to the House that under Rule 8 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, the election of the Deputy Speaker will be held at 11.00 a.m. on 24th July, 2007.

The nomination paper for the election of Deputy Speaker shall be delivered to the Secretary at any time between 10.30 a.m. and 5.00 p.m. on 23rd July, 2007 either by the Proposer or the Candidate nominated. The nomination papers are available with the Secretary, Legislature."

Now, Zero Hour.

## జీరో అవర్

శ్రీ సిహెచ్. వెంకటరావు (మైలవరం ):- అధ్యక్షా, మొన్న 13వ తేదీన కత్తి నర్సయ్య అనే దళితుడు నల్గొండ జిల్లా కలక్టర్ ఆఫీసు దగ్గర పది గంటల సమయంలో ఆత్మహత్య చేసుకొన్నాడు. రాష్ట్రంలో ఉన్న దళితులంతా కూడా ఆందోళన చెందుతున్నారు. శాసన సభ సమావేశాలు ప్రారంభమైన నాటి నుండి జీరో అవర్‌లో ఈ అంశాన్ని ప్రస్తావిద్దామని అనుకొన్నాను. జీర్ అవర్‌కి ఇంతవరకు అవకాశం రాలేదు. అతనికి ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. పెద్ద కూతురి భర్త చనిపోయాడు. మనవరాలి పోషణార్థం మేకలు పెంచుకోడానికి ఎస్.సి. కార్పొరేషన్‌కి రూ. 50వేల నిమిత్తం అతను దరఖాస్తు చేసుకొన్నాడు. దీనికి లోకల్ ఎమ్.ఎల్.ఏ. గారు కూడా రికమండ్ చేశారు. గతంలో కూడా ఒక పర్యాయం ఆయన సూయిసైడ్ అటెంట్ చేసినా అధికారులు స్పందించలేదు. విధిలేని పరిస్థితుల్లో అతను ఆత్మహత్య చేసుకొన్నారు. ఆ కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతున్నాను. ఇటువంటి తప్పు రాష్ట్రంలో ఏ అధికారి మరోమారు చేయకుండా చూడాలి. మేము 'ఆంధ్రజ్యోతి' పత్రిక ద్వారా సంఘటనను తెలుసుకొన్నాము. ఈ విషయమై ప్రభుత్వం స్పం దించి ఒక స్టేట్ మెంట్ ఇస్తే దానిపై మేము మాట్లాడతాము. దళితులకు న్యాయం చేయడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి మంత్రి గారు స్టేట్‌మెంట్ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ :- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకొన్నాను. తప్పకుండా, సంబంధిత శాఖ మంత్రి గార్కి చెప్పి తగు చర్య తసుకొమంటాను.

శ్రీ సిహెచ్. వెంకటరావు :- నేను స్టేట్‌మెంట్ గురించి అడుగుతున్నాను. స్టేట్‌మెంట్ ఇప్పించండి.

మిస్టర్ స్పీకర్ :- జీరో అవర్‌లో ఇష్యూ రైజ్ చేశారు. వారు నోట్ చేసుకొన్నారు. We will leave it there.

శ్రీ సిహెచ్. వెంకటరావు :- ఒక దళితుడు ఆత్మహత్య చేసుకొంటే ప్రభుత్వం స్టేట్‌మెంట్ ఇవ్వడానికి అభ్యంతరం ఏమిటి?

MR.SPEAKER: In whatever form it has to come, it will come. That's all.

(అంతరాయం)

శ్రీ సిహెచ్. వెంకటరావు :- స్టేట్‌మెంట్ ఇప్పించే విషయంలో న్యాయం చేయాలి.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ :- వెంకటరావుగారు ఇది జీరో అవర్. జీరో అవర్‌లో మీరు మెన్షన్ చేశారు. మీరు స్టేట్‌మెంట్ కావాలని అన్నారు. జీరో అవర్‌లో నోట్ చేసుకొన్న తరువాత, వెంటనే అనౌన్స్ చేసే ప్రొసీజరు లేదు. మొదట మీరు అర్థం చేసుకోవాలి. ఆ ఇష్యూ రైజ్ చేశారు. This is the practice. He has already made a note of it.

శ్రీ ఇ. రాజేందర్(కమలాపూర్)

:- అధ్యక్షా, ఆంధ్ర రాష్ట్రంలో స్వర్ణ కారులు దాదాపు 30, 4 లక్షల మంది కుల వృత్తులు చేసుకొంటూ బ్రతుకుతున్నారు. ఏవేనీ దొంగతనాలు జరిగిన సందర్భాల్లో, దొంగల స్టేట్‌మెంట్ ఆధారంగా చేసుకొని పోలీసులు రకరకాలుగా స్వర్ణ కారులను వేదిస్తున్నారు. దొంగ సొత్తుతో స్వర్ణకారులకు ఎటువంటి సంబంధం లేకపోయినా, వారి దగ్గర రికవరీ కాకుండా ఉన్నప్పుడు వారిపై అనేక రకాల అక్రమ కేసులు పెట్టి జైళ్లకు పంపిస్తున్నారని వారు అనేక పర్యాయాలు రిప్రజంట్ చేశారు. ఇప్పటికే, కంపెనీ నగలు, బెంగాలు నగలు, రోల్డ్ గోల్డు నగలు మార్కెట్‌లోకి రావడం వల్ల వీరి వృత్తి సర్వనాశనం అయింది. చాలా మంది స్వర్ణ కారులు ఆత్మహత్యలు చేసుకొన్నారు. వరంగల్‌లో ఒకే పర్యాయం నాలుగురు ఆత్మహత్య చేసుకొన్నారు కుటుంబాలకు, కుటుంబాలు ఆత్మహత్యలకు పాల్పడి సర్వనాశనం అయ్యాయి. వారి వృత్తికి ప్రత్యామ్నా యంగా ఉపాధి కల్పించే బాధ్యత ప్రభుత్వం ఎప్పుడూ తీసుకోలేదు. 1985వ సంవత్సరంలో ఆనాడు పోలీస్ హెరాస్‌మెంట్ కి వ్యతిరేకంగా ఒక సర్క్యులర్ 3341ని జారీ చేయడం జరిగింది. అది ఇంత వరకు అమలు చేయకపోవడం వల్ల స్వర్ణకారులు అనేక అవమానాలకు గురై, రికవరీ సందర్భంలో అట్టి బంగారాన్ని ఇవ్వలేక వారు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. దయచేసి 3341 సర్క్యులర్‌కు వెంటనే చట్టబద్ధత కల్పించాలని కోరుతున్నాను. ఈ రోజు చేనేత కార్మికులు, రైతులు ఆత్మహత్యలకు గురైనప్పుడు, ఏదైతే రెండు లక్షల రూపాయలు ప్రభుత్వం సహాయం అందిస్తుందో, అదే మాదిరిగా వీరికి కూడా ప్రభుత్వం ఉదారంగా రెండు లక్షల రూపాయల కాంపెన్సేషన్ ఇవ్వాలని కోరుతున్నాను. వీరికి గాను ఒక ఫెడరేషన్‌ని ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత, గౌరవ ముఖ్యమంత్రిగారికి 2006వ సంవత్సరంలో అనేక రకాల డిమాండ్స్‌ను

విన్నవించుకొన్నారు. దాంట్లో న్యాయబద్ధంగా ఏవైతే డిమాండ్స్ ఆచరించడానికి వీలు ఉందో వారికి ఒక ఫెడరేషన్ ఏర్పాటు చేసి లోన్స్ ఇచ్చి వారి కాళ్లపై వారు నిలబడే ఏర్పాట్లు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ఒకవేళ చేయకపోతే చేనేత కార్మికుల ఆత్మహత్యలు ఉధృతంగా ఏవిధంగా జరుగుతున్నయో అదే మాదిరిగా ఈ ఆత్మహత్యలు జరిగే అవకాశం ఉంది. ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాను.

ఉ. 10.50

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ : అధ్యక్షా, వారు చెప్పిన విషయాన్ని నేను నోట్ చేసుకున్నాను. మంత్రి గారికి విషయం తెలియజేయడం జరుగుతుంది. వారు పరిశీలన చేయడం జరుగుతుంది.

శ్రీ జె. రంగా రెడ్డి : అధ్యక్షా, ఇంతకు ముందు తెలుగు దేశం పార్టీ గౌరవ సభ్యులు ప్రస్తావనకు తీసుకు వచ్చిన విషయం ఇది . మా నల్గొండ జిల్లాలో కత్తి నర్సయ్య అనే దళిత రైతు లోన్ కోసం కలెక్టరు ఆఫీసు చుట్టూ, ఎస్‌సి కార్పొరేషన్ చుట్టూ తిరిగి తిరిగి విసిగి పోయాడు. చివరకు ఒక రోజు నువ్వు లంచం ఇస్తే తప్ప ఇక్కడ లోను శాంక్షన్ కాదని, రాదని చెప్పి కొంత మంది అధికారులు అతనికి చెప్పడంతో, లంచం ఆశించడంతో విసిగి పోయివున్న కత్తి నర్సయ్య ఎస్‌సి కార్పొరేషన్ ముందు, కలెక్టరు ఆఫీసులో పాయిజన్ తీసుకుని ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. ఈ విషయాన్ని అతను చనిపోతూ చెప్పాడు. ఆ విధంగా ఒక దళితునిగా ఇన్ని రోజులు తిరిగినా తనకు న్యాయం జరగలేదన్న బాధతో ఆ విధంగా చేయడం అతడు ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. ఆ వార్త అన్ని పత్రికలలో కూడా రావడం జరిగింది. చాలా పేద వాడు, దళితుడు అయిన ఆ వ్యక్తి మా నియోజక వర్గంలోని గరుడపల్లి మండలం కొత్తగూడెం గ్రామానికి చెందిన వాడు. అతను ఈ నెల 16 వ తేదీన చనిపోవడం జరిగింది. అతని కుటుంబం వారు చాలా పేదరికంలో ఉన్నారు. ఆ కుటుంబానికి పెద్ద మొత్తంలో ఎక్స్‌గ్రేషియా కనీసం రూ. 2 లక్షలు ఇవ్వాలని , ఆ కుటుంబంలోని ఒక వ్యక్తికి చిన్న ఉద్యోగాన్ని ప్రభుత్వం కల్పించాలని నేను ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ఈ విధంగా చేయడం మూలంగా ప్రభుత్వం ప్రతిష్ట పెరుగుతుంది. ఇకపై ఇటువంటి సంఘటనలు జరగకుండా , తగు చర్యలను ప్రభుత్వం తీసుకోవాలని కోరుతున్నాను. తర్వాత ఎస్‌సి కార్పొరేషన్ లో జరుగుతున్న ఈ విధమైన అవకతవకలపై విచారణ జరపాలని కూడా కోరుతున్నాను. ఈ సంఘటన జరగడానికి కారణం అక్కడి అధికారులలోని లంచగొండితనమే. కాబట్టి అటువంటి చర్యలకు పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు రంగా రెడ్డి గారు చెప్పిన విషయాన్ని నేను నోట్ చేసుకున్నాను. వారు చెప్పిన అంశాన్ని తప్పని సరిగా పరిశీలిస్తాము.

శ్రీ జి. దేముడు : అధ్యక్షా, ఇది హోం మినిస్టర్ గారికి సంబంధించింది. ఈ నెల 11 వ తేదీన రాత్రి 11 గంటలకు నా నియోజక వర్గం హెడ్ క్వార్టర్సు చింతపల్లిలో కొందరు వ్యక్తులు బాక్సైట్ త్రవ్వకాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ పోలీసు స్టేషను దగ్గరకి వచ్చారు. అక్కడ ఉన్న బస్ స్టేషన్ ముందు టైర్సుకు నిప్పు పెట్టి , మండించారు. ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ను, జె.ఇ గారి రూమును, ఒక విద్యుత్ ఫీడర్‌ను, దూరదర్శన్ టవర్‌ను ఎక్స్‌ఎమ్మెల్యే గారి ఇంట్లో ఫర్నిచర్‌ను ధ్వంసం చేయడం జరిగింది. బాక్సైట్ తవ్వకాలకు వ్యతిరేకంగా నినాదాలు చేయడం జరిగింది. అక్కడ ఉన్న పోలీసులు, స్పెషల్ పోలీసులు, సిఆర్‌పి వాళ్లు అందరూ దీపావళి పండగలా దానిని చూస్తూ వుండిపోయారు తప్ప వారిని ఎవరూ ఎదుర్కోలేదు. ఆ సంఘటన రాత్రి

జరిగితే మరునాడు మధ్యాహ్నం 12 గంటలకు సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకున్నారు. అంటే అన్ని గంటల పాటు గ్రామస్థులు అలా చూస్తూ వుండిపోయారు. ఈ విధంగా గ్రామస్థులందరూ చాలా ఇబ్బందులు పడుతున్నారు. తర్వాత అక్కడకు వెళ్లిన పోలీసులు గిరిజనులపై తప్పుడు కేసులు పెడుతున్నారు. ఇది ఎలా వుందంటే, అడవి పంది రాత్రి చేను మేసిపోతే, ఉదయం లేచి, చెవులు కోసినట్లుంది. ఆ విధంగా చేస్తున్నారు వారు .

మరో విషయం. పోడు వ్యవసాయానికై పనులు చేసుకోడానికి కొండవైపుకు దళితులు వెడుతూ వుంటే అక్కడ పోలీసులు మీరక్కడకు ఎందుకు వెడుతున్నారు, ఎక్కడ తిరుగుతున్నారని, ఏం చేస్తున్నారని అడుగుతున్నారు. పోడు వ్యవసాయం అంటే ఊరికి దూరంగా ఉంటుంది. వ్యవసాయం పనులు ముమ్మరంగా జరుగుతూ వున్నాయి కాబట్టి, తర్వాత కాఫీ, టీలు కాచుకోడానికి వారు వస్తువులు తీసుకుపోతూ వుంటే, అక్కడ నక్సలైట్సుకు భోజనం వండి పెడుతున్నారా అని గిరిజనులను పోలీసులు ఇబ్బంది పెడుతున్నారు. గిరిజనులకు, అక్కడ ఉన్న నక్సలైట్సుకు ఓపెన్‌గా ఆ విధంగా వారు పనులు చేస్తున్నట్లుగా చెప్పి, ఏమీ అనని అమాయక గిరిజనులను తీసుకువచ్చి, వారిపై నక్సలైట్సు అంటూ కేసులు పెడుతున్నారు. ఒక వ్యక్తిపై 40 కేసులు పెట్టిన సంఘటన లున్నాయి. ఈ విషయాన్ని గతంలో జరిగిన సమావేశంలో కూడా నేను హోం మినిస్టరు గారి దృష్టికి తీసుకురావడం జరిగింది. మా జిల్లా మంత్రి గారి దృష్టికి ఇప్పుడు తీసుకువస్తున్నాను.

వ్యవసాయ పనులు ముమ్మరంగా కొనసాగుతున్న ఈ తరుణంలో గిరిజనులు అక్కడకు వెళ్లలేకపోతున్నారు. అక్కడ ఉన్న పోలీసులు వేరే రాష్ట్రాలకు చెందిన వారు. అక్కడ పోలీసులకు తెలుగు రాదు. వీరికి హిందీ రాదు. ఆ విధంగా ఏదేదో చెప్పి, ఇదేదో పెద్ద గందరగోళంగా చేస్తున్నారు. ఇప్పటికైనా గిరిజనులపై పెట్టిన కేసులను, హెరాస్‌మెంటును లేకుండా చేయాలని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ : దేవుడు గారు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను.

جناب سید احمد پاشاہ قادری۔ اسپیکر صاحب ہماری ریاست میں کالجوں میں داخلہ کیلئے کونسلنگ کا آغاز ہو چکا ہے۔ میں آپ کے ذریعہ حکومت کے علم میں یہ بات لانا چاہتا ہوں کہ ریاست آندھرا پردیش میں آٹھ مقامات پر کونسلنگ ہو رہی ہے اور حیدرآباد میں دو مقامات پر عثمانیہ یونیورسٹی اور جے۔این۔ٹی۔یو۔ میں کونسلنگ ہو رہی ہے۔ وہاں پر پچھلے دو دن سے اکھل بھارتیہ ودیارتھی پریشد کی جانب ہنگامے ہو رہے ہیں اور توڑ پھوڑ کیا جا رہا ہے۔ املاک کا نقصان کیا جا رہا ہے اور کونسلنگ میں مداخلت کی جا رہی ہے۔ آپ بتایئے اس کے خلاف کیا کاروائی کی گئی ہے۔ کونسلنگ کا سلسلہ جاری ہے' مزید کونسلنگ ہونے والی ہے۔ حکومت کیا اقدامات کر رہی ہے۔ دو دن سے مسلسل کونسلنگ کے وقت ہنگامہ آرائی ہو رہی ہے۔ توڑ پھوڑ کیا جا رہا ہے۔ مکہ مسجد میں بم بلاسٹ ہوا تو مسلمانوں نے دہشت گردی کے خلاف احتجاج کیا تو مسلمانوں کو گولیاں مار کر ختم کر دیا گیا۔ آج مسلمانوں کے خلاف' تحفظات کے خلاف توڑ پھوڑ کی جا رہی ہے۔ لیکن پولیس کوئی کاروائی نہیں کرتی ہے اور نہ اُن کے خلاف کوئی کیس رجسٹر کیا جاتا ہے۔ نہ اُن کو کسی سکشن میں ارسٹ کر کے اُن کے خلاف کوئی کاروائی نہیں کی جاتی ہے۔ تعلیمی اداروں میں کام درہم برہم کرنا' ہنگامہ کرنا کہاں تک درست ہے؟ میں پوچھنا چاہتا ہوں کہ جواب کے سلسلہ میں یہاں پر نہ ہوم منسٹر ہیں اور نہ ایجوکیشن منسٹر ہیں' آخر کیا بات ہے؟ کوئی یہاں پر سوال کرنا چاہتا ہے لیکن کی حکومت کی طرف سے ریپلائی دینے کیلئے کوئی نہیں۔ میں یہ گزارش کرنا چاہتا ہوں کہ کونسلنگ کے وقت غیر سماجی عناصر کو روکو اور اُن کے خلاف سخت کاروائی کروتا کہ آنے طلبہ کا تحفظ ہو سکے۔ حکومت نے غلط یا صحیح جو بھی انداز سے ریزرویشن کا اعلان کیا ہے وہ الگ مسئلہ ہے لیکن یہاں پر ہم کو طلبہ کا تحفظ مقصود ہے۔ وہاں پر ہنگامہ آرائی کر کے کونسلنگ کو ختم کیا جا رہا ہے۔ حکومت اور پولیس کے عہدیدار نہایت ہی صبر سے کام لے رہے ہیں۔ نہ کوئی بندوبست ہے اور نہ کوئی پولیس کا موثر انتظام۔ پولیس والے ہنگامہ ہونے کے بعد آتے ہیں اور دو چار بچوں کو پکڑ کر لے جاتے ہیں اور پھر چھوڑ دیتے ہیں۔ یہ مسئلہ کا حل نہیں ہے۔ حکومت اس پر سخت ترین کاروائی کرے تاکہ آئندہ اس قسم کے واقعات رونما نہ ہوں۔ اس سلسلہ میں غیر سماجی عناصر کو فوری بند کر دینا چاہئے۔

جناب محمد فرید الدین۔ میں شکایت نوٹ کر لیا ہوں۔ ایجوکیشن منسٹر اور ہوم منسٹر نہیں ہیں وہاں کونسل چل رہی ہے کچھ منسٹرس یہاں موجود ہیں اور کچھ وہاں پر موجود ہیں۔ لہذا گورنمنٹ کی جانب سے دوسرے وزراء نوٹ کر رہے ہیں۔ Definitely ایکشن لیا جا رہا ہے۔

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, ప్రభుత్వ ఆధ్వర్యంలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాల పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉంది. అనేక హాస్టల్సులో ఎలక్ట్రిసిటీ బిల్ కట్టలేదని కరెంటు డిస్కనెక్టు చేశారు. అదే విధంగా చాలా హాస్టల్సులో త్రాగు నీరు సౌకర్యాలు కూడా లేవని పత్రికలలో వార్తలు రావడం మనం చూస్తున్నాము. హాస్టల్ విద్యార్థులకు వైద్య సౌకర్యాలు సరిగా అందడం లేదు. వారికి మందులు దొరకడం లేదు. దోమలతో, మందులు లేక విష జ్వరాలతో పిల్లలు చాలా బాధలు పడుతున్నారు. పిల్లలు కప్పుకునేందుకు దుప్పట్లు కూడా లేక విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. హాస్టల్సు రెంటల్ భవనాలలో ఉన్నాయి. అవి శిథిలావస్థకు చేరుకుంటున్నాయి. భవనాలు ఉన్న చోట్ల టాయిలెట్సు లేవు. టాయిలెట్సు ఉన్న చోట్ల క్లీనింగ్ ఉండటం లేదు. ఒక వార్డెను 4 లేక 5 హాస్టల్స్‌కు ఇన్‌ఛార్జీగా ఉంటున్నాడు.

ఆంధ్ర ప్రదేశ్ లోనే అతి పెద్దదైన ఎస్‌సి విద్యార్థుల హాస్టల్ నా నియోజక వర్గంలోని నింబోలీ అడ్డలో ఉంది. దానికి వార్డెన్ లేరు. 2– 3 హాస్టల్స్‌కు ఒక ఇన్‌ఛార్జ్ వార్డెన్ ఈ రోజు పనిచేస్తున్నాడు. కాబట్టి అక్కడ హాస్టలు పిల్లలను పట్టించుకునే వార్డెన్ ఉండటం లేదు. పరిస్థితులు ఆ విధంగా ఉన్నాయి. మొన్న మేము వెళ్లి

అక్కడ శ్రమదానం చేసి బూజు దులపడం వంటివి చేయడం జరిగింది. ఈ రోజు ప్రభుత్వ హాస్టల్స్ చాలా దయనీయమైన స్థితిలో ఉన్నాయి.

ఉ.11.00

పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఉపకారవేతనాలు పెంచకపోవడం వల్ల విద్యార్థులకు కనీసం కడుపు నిండా తిండి పెట్టలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉంది. విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. కాబట్టి ఎస్సీ, ఎస్టీ హాస్టళ్లపై ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించి, హాస్టళ్లోని పరిస్థితుల్ని మెరుగుపరచవలసిందిగా నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పి. సుభాష్ చంద్ర బోస్ : గౌ.సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. I will sort out all the issues.

శ్రీ ఎల్. రాజారావు(పాడేరు) : అధ్యక్షా, విశాఖ జిల్లా గిరిజన ప్రాంతంలో ఒకే ఒక డిగ్రీ కళాశాల ఉంది. కొన్ని జూనియర్ కళాశాలలు ఉన్నాయి. చాలా సంవత్సరాల నుండి కంట్రాక్టు పద్ధతిలో లెక్చరర్లను భర్తీ చేస్తున్నారు. అది కూడా సకాలంలో భర్తీ చేయడం లేదు. అదే విధంగా బోధనేతర పోస్టులు చాలా ఖాళీగా ఉన్నాయి. వీటిని భర్తీ చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోంది. దాని వల్ల గిరిజన ప్రాంత విద్యార్థులు చదువుకోలేకపోతున్నారు. కార్పొరేట్ కాలేజీల చదువులను " కొన " లేకపోతున్నారు. మా ప్రాంతంలో మంత్రులు వంటి పెద్ద పెద్ద వాళ్లు ఎవరు వచ్చినా విద్యార్థులకు సందేశం ఇస్తుంటారు. బాగా చదువు "కొన" వలెను అని. కాని ఎస్సీ, ఎస్టీ, బిసి విద్యార్థులు కేవలం ప్రభుత్వ కళాశాల ద్వారానే హయ్యర్ ఎడ్యుకేషన్ పొందే అవకాశం ఉంది. అటువంటి పరిస్థితుల్లో విద్యార్థులు మాస్ కాపీయింగ్ మీద ఆధారపడి పరీక్షలు వ్రాసి పాస్ అవుతున్నారు. దాని వల్ల విద్యా ప్రమాణాలు దెబ్బతింటున్నాయి. అందువల్ల కాలేజీల నుండి బయటకు వచ్చిన తర్వాత వాళ్లు ఎందుకు పనికి రాకుండా పోతున్నారు. కాబట్టి జూనియర్ మరియు డిగ్రీ కాలేజీల్లో ఖాళీగా ఉన్న లెక్చరర్ల పోస్టులను వెంటనే సీనియర్లతో భర్తీ చేస్తే తప్ప ఈ సమస్య పరిష్కారం కాదు. కాబట్టి ఈ విద్యా సంవత్సరంలోనే అన్ని ఖాళీలను భర్తీ చేయాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ డి. ఎస్. రెడ్యా నాయక్ : రాజారావుగారు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. తప్పకుండా పరిశీలిస్తాము.

శ్రీ పి. శశిధర్‌రెడ్డి(మెదక్) : స్పీకర్ సార్, ఒక శ్రేయోరాజ్యంలో ప్రజల యొక్క ఆరోగ్యం చాలా ముఖ్యం. ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా కురిసిన వర్షాల వల్ల అతిసార వ్యాధి తీవ్రరూపం దాల్చింది. మెదక్ జిల్లాలో అతిసార వ్యాధి వల్ల అయిదారు మంది చనిపోయారు. నా నియోజకవర్గంలోని గాదిరెడ్డిపల్లి, వెంకటాపూర్, సూరంపల్లి అనే గ్రామాల్లో నాలుగైదు రోజుల కిందట ముగ్గురు అతిసార వ్యాధి వల్ల చనిపోయారు. ఈ విషయాన్ని జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకుని వెళ్లినప్పటికీ ఇంతవరకు దానిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదు. నిన్ననే బోడగడ్డ అనే గ్రామంలో ఈ వ్యాధికి గురైన 50 మందిని పెద్దశంకరంపేట మండల హెడ్‌క్వార్టర్స్ హాస్పిటల్‌కు తరలిస్తే, అక్కడ తగిన సిబ్బంది లేకపోవడం, మందుల కొరత ఉండటంతో, వారందర్నీ తిరిగి ప్రయివేటు హాస్పిటల్‌కు తరలించడం జరిగింది. ఒక ప్రక్క ప్రభుత్వం మెడికల్ అండ్ హెల్త్ డిపార్టుమెంట్‌కు భారీఎత్తున బడ్జెట్ కేటాయింపులు ఇస్తున్నా, మందుల కొనుగోలుకు ఎక్కువ మొత్తంలో నిధులు కేటాయించినప్పటికీ, మెదక్ జిల్లాలో ఈ విధంగా ప్రజలు బాగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం మీ ద్వారా ప్రభుత్వానికి

తెలియచేస్తున్నాను. కాబట్టి యుద్ధ ప్రాతిపదిక మీద, టాప్ ప్రయార్టీ కింద, ఎందుకంటే ప్రజల ఆరోగ్యాన్ని కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంటుంది కాబట్టి ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరుతున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యా నాయక్ : గౌ.సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. తప్పకుండా చర్యలు తీసుకుంటాను.

శ్రీ షేక్ సుబానీ(గుంటూరు I ) : అధ్యక్షా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్‌లో పనులన్నింటిని కాంట్రాక్టు పద్ధతిలో ఇచ్చి అవకతవకలకు పాల్పడుతున్నారు. దాని మీద దృష్టి కేంద్రీకరించి, ఒక కమిటీని వేయాలని కోరుతున్నాను. అలాగే అధ్యక్షా, గుంటూరు ఒకటవ నియోజకవర్గంలో 150 మురికివాడలు ఉన్నాయి. వాటిని శుభ్రపరిచే పనుల్లో అవకతవకలు జరుగుతున్నాయి. గుంటూరు మున్సిపల్ హైస్కూల్‌లో టీచర్ల కొరత ఉంది. ఒక స్కూల్‌లో 8 మంది ఉంటే, మరో స్కూల్‌లో నల్గురే ఉన్నారు. లెక్కల సబ్జక్టులో టీచర్స్ లేరు. అలాగే స్కూళ్లనీ రేకులతో ఉండటం వల్ల వర్షాలు కురిసినపుడు విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈ సమస్యలన్నింటిని పరిష్కరించడానికి ఒక కమిటీని వేయాలని నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అలాగే మంచి నీటికి కొరత ఉంది. దానిని వెంటనే పరిష్కరించాలి. మున్సిపల్ కార్పొరేషన్‌లో సిబ్బందిని డెప్యూటేషన్ పద్ధతిలో తీసుకుని వస్తున్నారు. అర్హులైన ఎ.ఇ.లను వేయాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, గౌ.సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. వారు చెప్పిన సమస్యలన్నింటిని కూడా పరిశీలింప చేస్తాను.

శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి(నల్గొండ) : అధ్యక్షా, ఇది నల్గొండ జిల్లాకు సంబంధించిన చాలా తీవ్రమైన సమస్య. నల్గొండ జిల్లా అంటేనే ఫ్లోరైడ్ సమస్య గుర్తుకు వస్తుంది. గత మూడు సంవత్సరాలుగా దాదాపు 250 గ్రామాలకు కృష్ణా జలాలను అందిస్తున్నాము. అయితే ఫ్లోరైడ్ ఎఫెక్ట్ అయిన గ్రామాలు ఇంకా 300 వరకు ఉన్నాయి. నాలుగు మాసాల కిందట ముఖ్యమంత్రిగారు నల్గొండ పర్యటనకు వచ్చినపుడు వెంటనే పనులు మొదలుపెట్టి మిగిలిన గ్రామాలకు కూడా రాబోయే రెండు సంవత్సరాల్లో కృష్ణా జలాలు అందిస్తామని అన్నారు. ఇప్పటి వరకు నిధులు మంజూరు కాలేదు. 250 కోట్ల రూ.లు వ్యయం అయ్యే ఈ ప్రాజక్టు వల్ల ఆలేరు, భువనగిరి, నకిరేకల్లు ప్రాంతాలకు ఉపయోగం జరుగుతుంది. కాబట్టి వెంటనే పనులు మొదలుపెట్టి ఫ్లోరైడ్ బారి నుండి నల్గొండ జిల్లాను కాపాడాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యా నాయక్ : ఈ విషయం చాలా గట్టిగా నోట్ చేసుకున్నాను. తప్పకుండా సంబంధిత మంత్రిగారికి తెలియచేస్తాను.

శ్రీమతి ఎస్. స్వర్ణ సుధాకర్(అమరచింత) : అధ్యక్షా, గౌ.ముఖ్యమంత్రిగారు మహిళా శిశు సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు. కాని గవర్నమెంట్‌కు ఉన్న చిత్తశుద్ధి అధికారులకు లేకపోవడం వల్ల పౌష్టికాహార పంపిణీలో అవకతవకలు జరుగుతున్నాయి. ఉదాహరణకు మా అమరచింత నియోజకవర్గంలో ఐసిడిఎస్ సిడిపిఓగా పనిచేస్తున్న దేవకన్య అనే అధికారిణిపై అనేక ఫిర్యాదులు

సంబంధిత అధికారికి వెళ్లినప్పటికీ, ఆమెపై ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఇప్పుడు మహిళా శిశు సంక్షేమ మంత్రిగా శ్రీమతి రాజ్యలక్ష్మిగారు వచ్చారు. కాబట్టి తప్పకుండా ఆ శాఖను ప్రక్షాళన చేసి సంబంధిత అధికారిణిపై చర్యలు తీసుకోవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి : అధ్యక్షా, నోట్ చేసుకోవడం జరిగింది. దీని మీద చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీమతి పడాల అరుణ (గజపతినగరరం): అధ్యక్షా, ఇందాకా, ఇందిరాక్రాంతి పథకంకు సంబంధించి మాట్లాడేందుకు అవకాశం ఇవ్వకపోయినా, ఇప్పుడు ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాను.

అధ్యక్షా, విజయనగరం మున్సిపాల్టీలో మొన్న 13వ తేదీన రోడ్ వైడనింగ్ పనులు మొదలుపెట్టడం జరిగింది. ఆ సందర్భంగా ఒక ముస్లిం యువకుడితోపాటు, మరో యువకుడు ఎలక్ట్రిక్ షాక్ వల్ల స్పాట్‌లోనే చనిపోవడం జరిగింది.

**ఉ.11.10**

ఒకమ్మాయి అయితే ఎలక్ట్రిక్ షార్ట్ సర్క్యూట్ కావడం వల్ల మొత్తం ఒళ్లు కాలిపోయి, ఆసుపత్రిలో జాయిన్ కావడం జరిగింది. అంతకు ముందు ఇద్దరు హాస్పిటల్‌లో ఉండటం జరిగింది. దీనికి కారణం ఏమిటంటే, ముఖ్యంగా కౌన్సిల్ సమావేశం మధ్యాహ్నం పెట్టి, ఇమీడియెట్‌గా మర్నాడే షాపు ఓనర్సుకు గాని, షాపు వాళ్లకు గాని అవకాశం ఇవ్వకుండా రోడ్డు వైడెనింగ్ చేయడంతో ఈ ప్రమాదం జరిగింది. వాళ్లకు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి. ముస్లిం సోదరుడికైతే ఉండటానికి ఇల్లు కూడా లేదు. ఎంబిఎ చదువుతున్నాడు. మర్నాడు కౌన్సిలింగ్ ఉందతనికి. కాబట్టి, వీరికి తక్షణమే వైద్య సదుపాయం కల్పించాలని గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ డిఎస్. రెడ్యానాయక్ : గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. తప్పకుండా పరిశీలిస్తాము.

## ప్రభుత్వ బిల్లులు

## 1. 2007, ఆంధ్రప్రదేశ్ వేతనములు, పింఛను చెల్లింపు, నిరర్హతల తొలగింపు (సవరణ) బిల్లు (ప్రతిపాదించబడినది)

SRI N RUGHUVEERA REDDY : Sir, with your permission, on behalf of the Chief Minsiter, I beg to move :

" That leave be granted to Introduce the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 2007."

MR. SPEAKER : Motion moved. Now, the question is :

" That leave be granted to Introduce the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 2007."

(Pause)

The motion was adopted and the Bill was Introduced.

**2. 2007, ఆంధ్రప్రదేశ్ వేతనములు, పింఛను చెల్లింపు, నిరర్హతల తొలగింపు ( రెండవ సవరణ) బిల్లు**

**(ప్రతిపాదించబడినది)**

SRI N RAGHUVEERA REDDY : Sir, with your permission, on behalf of the Chief Minister, I beg to move :

" That leave be granted to Introduce the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Second Amendment) Bill, 2007."

MR. SPEAKER : Motion moved. Now, the question is :

" That leave be granted to Introduce the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Second Amendment) Bill, 2007."

(Pause)

The motion was adopted and the Bill was Introduced.

**3. 2007, ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ (సవరణ) బిల్లు**

**(ప్రతిపాదించబడినది)**

SRI JC DIWAKAR REDDY : Sir, with your permission, I beg to move :

" That leave be granted to Introduce the Andhra Pradesh Panchayat Raj (Amendment) Bill, 2007."

MR. SPEAKER : Motion moved. Now, the question is :

" That leave be granted to Introduce the Andhra Pradesh Panchayat Raj (Amendment) Bill, 2007."

(Pause)

The motion was adopted and the Bill was Introduced.

**4. 2007, ఆంధ్రప్రదేశ్ జిల్లా ప్రణాళికా కమిటీల (సవరణ) బిల్లు**

**(ప్రతిపాదించబడినది)**

SRI JC DIWAKAR REDDY : Sir, with your permission, I beg to move :

" That leave be granted to Introduce the Andhra Pradesh District Planning Committees (Amendment) Bill 2007."

MR. SPEAKER : Motion moved. Now, the question is :

"That leave be granted to Introduce the Andhra Pradesh District Planning Committees (Amendment) Bill 2007."

(Pause)

The motion was adopted and the Bill was Introduced.

### 5. 2007, ఆంధ్రప్రదేశ్ పట్టణ ప్రాంతాల (అభివృద్ధి) (సవరణ) బిల్లు

SRI KONERU RANGA RAO : Sir, with your permission, I beg to move :

" That leave be granted to introduce the Andhra Pradesh Urban Areas (Development) (Amendment) Bill, 2007."

MR. SPEAKER : Motion moved. Now, the question is :

" That leave be granted to introduce the Andhra Pradesh Urban Areas (Development) (Amendment) Bill, 2007."

( Pause)

The motion was adopted and the Bill was Introduced.

### 6. 2007, హైదరాబాదు మహా నగర నీటి సరఫరా, మురుగునీటి పారుదల (సవరణ) బిల్లు (ప్రతిపాదించబడినది)

SRI KONERU RANGA RAO : Sir, with your permission, I beg to move :

" That leave be granted to Introduce the Hyderabad Metropolitan Water Supply and Sewerage (Amendment) Bill, 2007."

MR. SPEAKER : Motion moved. Now, the question is :

" That leave be granted to Introduce the Hyderabad Motropolitan Water Supply and Sewerage (Amendment) Bill, 2007."

(Pause)

The motion was adopted and the Bill was Introduced.

### 7. 2007, ఆంధ్రప్రదేశ్ ప్రత్తి విత్తనముల (సరఫరా, పంపిణీ, అమ్మకముల క్రమబద్ధీకరణ అమ్మకపు ధర నిర్ధారణ) బిల్లు (ప్రతిపాదించబడినది)

SRI N RAGHUVEERA REDDY : Sir, with your permission, I beg to move :

" That leave be granted to Introduce The Andhra Pradesh Cotton Seeds (Regulation of Supply, Distribution, Sale and Fixation of Sale Price) Bill, 2007."

MR. SPEAKER : Motion moved. Now, the question is :

" That leave be granted to Introduce the Andhra Pradesh Cotton Seeds (Regulation of Supply, Distribution, Sale and Fixation of Sale Price) Bill, 2007."

(Pause)

The motion was adopted and the Bill was Introduced.

## 8. 2007, ఆంధ్రప్రదేశ్ ముస్లింలలో సామాజికంగానూ, విద్యావిషయకంగానూ వెనుకబడిన తరగతులకు రిజర్వేషను బిల్లు

(ప్రతిపాదించబడినది)

SRI N. RAGHUVEERA REDDY : Sir, with your permission, I beg to move :

" That leave be granted to Introduce the Andhra Pradesh Reservation in favour of socially and Educationally Backward Classes of Muslims Bill, 2007.

MR. SPEAKER : Motion moved. Now, the question is :

" That leave be granted to Introduce the Andhra Pradesh Reservation in favour of socially and Educationally Backward Classes of Muslims Bill, 2007.

(Pause)

The motion was adopted and the Bill was Introduced.

MR. SPEAKER : Now, we will continue with Short Discussion. Five Members have already spoken, two or three left and after that we will have the reply. The discussion will be taken after Tea-Break.

Now, Tea-Break for ten minutes.

( The House then adjourned for Tea-Break at 11-18 AM )

( టీ విరామానంతరం సభ తిరిగి ఉ . 11 . 30 గంట లకు ప్రారంభమయింది )

( టిడిపి గౌరవసభ్యులు వెల్ వద్దకు వచ్చి తిరుమల సంఘటనపై క్లారిఫికేషన్ కావాలని కోరసాగారు )

## సభా కార్యక్రమము

## (తిరుమల పవిత్రతను కాపాడే అంశం గురించి )

MR.SPEAKER: As far as the copies of the statement made by the Hon'ble Minister for Home are concerned they will be supplied to the Members. దానిపై క్లారిఫికేషన్ కావాలని అన్నారు . As both the Houses are functioning at a time, we have to see the convenience of the Ministers. I will sort out the issue within a half an hour. In the meanwhile, let the Hon'ble Member begin his speech.

(Interruptions)

శ్రీ ఇ . దయాకర రావు : మినిస్టరుగారు నిన్న మాట ఇచ్చారు . మీరు 1 . 30 కి క్లోజ్ చేసి వెళతారు .

మిస్టర్ స్పీకర్ : నిన్న మినిస్టరుగారు స్టేట్మెంట్ చదివి వినిపించారు . మీరు క్లారిఫికేషన్ అడిగారు . అగ్రికల్చర్‌పైన కూడా స్టేట్మెంట్ అడిగారు . ఈ రెండు విషయాలపైన చెప్పాల్సి ఉంది . ఇప్పుడు హౌస్ నడవనివ్వండి . ఇప్పుడు కౌన్సిల్‌లో వున్నారు కాబట్టి I will sort out the issue.

( తిరుమల పవిత్రతను కాపాడాలి తెలుగుదేశం పార్టీ గౌరవసభ్యులు నినాదాలు చేయసాగారు )

మిస్టర్ స్పీకర్ : కొంతమంది అక్కడ ఉన్నారు . కొంతమంది ఇక్కడ వున్నారు .

శ్రీ నాయని నర్సింహా రెడ్డి : అగ్రికల్చర్ మినిస్టరుగారు ఇక్కడే వున్నారు సార్ .

మిస్టర్ స్పీకర్ : వివరాలు తెలుసుకుని చెబుతాను . Let the Minister come over here from the Council.

శ్రీ ఇ . దయాకర రావు : హోం మినిస్టరుగారిని పిలవండి .

మిస్టర్ స్పీకర్ : మీరు అరగంట టైం ఇస్తే సార్టవుట్ చేస్తాను .

( తిరుమల పవిత్రతను కాపాడాలిని తిరిగి టిడిపి గౌరవసభ్యులు నినాదాలు చేయసాగారు )

మిస్టర్ స్పీకర్ : నిన్న మినిస్టరుగారు ఆల్‌రడీ స్టేట్‌మెంట్ చేశారు . దానిపై క్లారిఫికేషన్ కావాలని అన్నారు . వారు కౌన్సిల్‌లో వున్నారు . వారిని రానివ్వండి . తరువాత సార్టవుట్ చేస్తాను . ఈ రోజు స్టేట్‌మెంట్ కావాలంటే మినిస్టరుగారు తెప్పించి స్టేట్‌మెంట్ ఫోటోస్టాట్ కాపీలు సర్క్యులేట్ చేస్తారు . ఇందులో సాధించేది ఏమిటి ? తిరుమల సంఘటన పైన మినిస్టరుగారు స్టేట్‌మెంట్ ఇచ్చారు . ఏమి యాక్షన్ తీసుకుంటున్నారో చెప్పారు . I will sort out the issue. తరువాత నేను మాట్లాడుతాను అన్నాను కదా , I will call you to my chambers at 12.00 Noon and sort out the issue. మాకు కూడా సమయం కావాలి .

( తిరుమల పవిత్రతను కాపాడాలని అని మరల టిడిపి గౌరవసభ్యులు నినాదాలు చేయసాగారు )

అరగంట ఆగండి . అరగంట లోపల సార్టవుట్ చేస్తాను . వారిని మాట్లాడనివ్వండి అంటున్నాను .

( టిడిపి గౌరవసభ్యుల నుండి అభ్యంతరం )

మిస్టర్ స్పీకర్ : నిన్న మినిస్టరుగారు జవాబు చెప్పారు . మొన్న జరిగిన ఇన్సిడెంట్స్‌పైన రెండవ అభిప్రాయం లేదు .

## సభా సమక్షములో ఉంచిన పత్రములు

MR. SPEAKER: All the papers are deemed to have been laid on the Table of the House.

1. A copy of the 43rd Annual Report of the Andhra Pradesh Industrial Development Corporation Limited for the year 2003-2004, in compliance with Section 619 (2) of the Companies Act, 1956.

2. A copy of the Audit Report on the Accounts of the Visakhapatnam Urban Development Authority for the year 2002-2003, as required under Section 24 (4) of the Andhra Pradesh Urban Areas (Development) Act, 1975.

## ప్రకటన

## (23-07-07 తేదీ సాయంత్రం సమావేశంలో బిల్స్ టేకప్ చేసే అంశం గురించి)

MR. SPEAKER: I am to announce to the House that the following Bills will be taken up by the Assembly in the evening sitting on Monday, the 23rd July, 2007 and the amendments to the Bills will be received upto 5.00 p.m. on Saturday, the 21st July, 2007:

1. The Hyderabad Municipal Corporations (Amendment) Bill,I 2007 (L.A.Bill No. 10 of 2007)

2. The Andhra Pradesh Propagation of other religion in the places of worship or prayer (Prohibition) Bill, 2007 (L.A. Bill No. 11 of 2007).

3. The Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualification's (Amendment) Bill, 2007 (L.A.Bill No.12 of 2007)

4. The Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualification's (Second Amendment) Bill, 2007 (L.A.Bill No.13 of 2007)

5. The Andhra Pradesh Panchayat Raj (Amendment) Bill, 2007 (L.A. Bill No. 14 of 2007).

6. The Andhra Pradesh District Planning Committees (Amendment) Bill, 2007 (L.A. Bill No. 15 of 2007).

7. The Andhra Pradesh Urban Areas (Development) (Amendment) Bill, 2007 (L.A. Bill No. 16 of 2007).

8. The Hyderabad Metropolitan Water supply and sewerage (Amendment) Bill, 2007 (L.A. Bill No. 17 of 2007).

9. The Andhra Pradesh Cotton Seeds (Regulation of Supply, Distribution, Sale and Fixation of Sale Price) Bill, 2007 (L.A. Bill No. 18 of 2007).

10. The Andhra Pradesh Reservation in favour of Socially and Educationally Backward Classes of Muslims Bill, 2007 (L.A.Bill No. 19 of 2007).

ఉ.11.40

## లఘు చర్చ

## ప్రభుత్వ భూములు, కోనేరు రంగారావు కమిటీ నివేదిక సిఫారసులతో సహా తత్సంబంధిత అంశాలపై (కొనసాగింపు)

SRI AKBARUDDIN OWAISI: I appreciate the action of the Congress Government in coming forward for a Short Discussion on "Government Lands and related issues, including recommendations of Koneru Ranga Rao Committee". In his four-page statement, the Hon'ble Revenue Minister has listed out the measures taken by the Government for distribution of land to landless poor and construction of permanent houses for all the eligible poor in a time-bound manner.

He has assured that the Government would never hesitate or waver in its resolve to implement land reforms measures vigorously. He has also sought the co-operation from all sections of the House in helping the Government to address the various land issues that have come up and strengthen the Government's hands in implementing the land reforms. However, I am sorry to say that in spite of our repeated demand for allocation of land and the houses to the minorities in urban areas 20% and in rural areas 7% houses, though the Government had issued orders, it had not implemented the same. Again, when the issue was raised on the Floor of the august House of the Legislative Assembly, the Government has issued a G.O.Ms.No. 46 dated 20-09-2004 providing 20% of the houses for the minorities compulsorily, but it has not been implemented so far.

The CPI-M' took up "Bhoo Poratam" on May 2 this year and the CPI has subsequently joined hands with them on this issue. But, I feel that the CPI-M's land struggle looks redundant and politically motivated. Ironically, CPI-M, which is hobnobbing with the Telugu Desam now, remained silent on the issue of land distribution during the nine-year rule of Mr. N. Chandrababu Naidu and the eight -year-rule of TDP founder N.T. Rama Rao. I may point out here that both the Communist Parties were allies of TDP during 1984-98 and they broke ranks with TDP only after the TDP dumped

the United Front and extended support to BJP-led National Democratic Alliance to form the coalition Government at the Centre.

But, during TDP rule under NTR and Mr. Naidu, CPI-M and CPI never thought of launching a land struggle, though the fact remained that TDP regime did not distribute a single acre of land to the poor landless and houseless people in the State. On the other hand, the successive Congress Governments not only initiated the land reforms but also took up distribution of lands and house-sites to the poor. But, the Government has not implemented its order in the case of minorities in the State. The present Congress Government took up distribution of lands to landless poor in 2005. So far, in three phases, the Government has distributed 4.37 lakh acres of land to the poor.

(Interruptions)

ఉ.11.45

It was only Rs.32 crore. It was in T.D.P. regime. Narendra Modi was supported by T.D.P. There is not even a Muslim member in T.D.P. party. This shows what they have done to the minorities. It is very clear.

(Interruptions from Sri Nomula Narsimhaiah)

MR.SPEAKER: What is the clarification that you are seeking?

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, నా సబ్మిషన్ ఏమిటంటే, ప్రభుత్వం ఒక నోట్ ఇచ్చింది. శాసన సభా వ్యవహారాల సమావేశం సమయంలో ప్రభుత్వమే ముందుకు వచ్చి చర్చిద్దామని అంది. మంత్రి గారితో వేసిన కమిషన్ సిఫార్సులకు సంబంధించిన చర్చ జరుగుతోంది. నాకేమీ అభ్యంతరం లేదు. కాంగ్రెస్ వైపు నుంచి మాట్లాడినపుడు నేను చెప్పాల్సింది చెప్పాను. కాని అక్బరుద్దీన్ ఒవైసీ గారు ఒక డోలు తెచ్చుకుని భజన చేస్తానని చెప్పినా నేను అభ్యంతరం చెప్పను కాని, తెలుగుదేశం ప్రభుత్వం కాలంలో కమ్యూనిస్టులు నిశ్శబ్దంగా వున్నారని అంటే మాత్రం ఊరుకోను.

తెలుగుదేశం కాలంలో మేము చేసిన స్ట్రగుల్స్ గురించి ఒక్కసారి హిస్టరీలోకి వెళ్లమనండి. మొత్తానికి మొత్తంగా, ఆ కాలంలో మాతో కలసి వచ్చింది కాంగ్రెస్ పార్టీ, ఎం.ఐ.ఎం. పార్టీలే. ఈ రోజు మీకు నెగెటివ్‌గా వుండవచ్చును గాక, మీకు అక్కరకు రాకపోవచ్చును గాక. మేము ఎవరి కోసం పోరాటం చేస్తున్నాము ? ప్రజల కోసం చేస్తున్నాము. నాజీ నైజామ్‌ను తరిమింది భూ పోరాటం. 10 లక్షల ఎకరాలను పంచి 4000 మంది బలి దానమయ్యారు. చరిత్ర తెలియకుండా చరిత్ర హీనులుగా మాట్లాడితే ఎట్లా ?

డా. నాగం జనార్ధన రెడ్డి : అధ్యక్షా, అక్బరుద్దీన్ ఒవైసీ గారు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం ఒక్క ఎకరం కూడా పంచలేదని అంటున్నారు. వారిని మాతో రమ్మనండి, ఎన్ని ఎకరాలు పంచామో చూపిస్తాను. మొట్టమొదట అక్బరుద్దీన్ ఒవైసీ గారికి తెలియాలి. భారత దేశం లోపల మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసింది తెలుగుదేశం పార్టీయేనని మరచిపోకూడదు. అదే విధంగా మైనారిటీలకు కల్పించిన రిజర్వేషన్లు కాని, షాదీఖానాల ఏర్పాటు కాని, వారికి ప్రత్యేకంగా ఇచ్చిన ఫైనాన్షియల్ అసిస్టెన్సు కాని, రోషిణీ పథకం కాని, మేము చేసినట్లుగా ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఏ ప్రభుత్వమూ చేయలేదు. అవన్నీ మరచిపోయి కాంగ్రెస్ వారికి డబ్బా కొట్టుకునేలా ఈ విధంగా మాట్లాడడం మంచిది కాదు.

SRI AKBARUDDIN OWAISI: Speaker Sir, I want to set the record straight. First thing is that my learned friend Dr.Janardhana Reddy Garu has said that Minorities' Finance Corporation was formed by Telugu Desam Government. Sir, the Minorities Finance Corporation was formed in the Congress regime under the Chief Ministership of Sri T.Anjaiah.

DR.N.JANARDHAN REDDY: That is not correct.

MR.SPEAKER: The question is whether it was formed or not. We will leave it there.

DR.N.JANARDHAN REDDY: It was formed by Sri N.T.Rama Rao Garu. It is he who created it.

SRI AKBARUDDIN OWAISI: That Corporation was formed by Sri Anjaiah. I know that Sir.

DR.N.JANARDHAN REDDY: It is the Telugu Desam Government, which did a lot for the minorities.

SRI AKBARUDDIN OWAISI: What was the Budget allocation made in the year 2004? If the Hon'ble Member says that when the Telugu Desam Party was in power...

DR.N.JANARDHAN REDDY: It was Rs.69 crore.

SRI AKBARUDDIN OWAISI: That was election year. In the year 2003 the Budget allocation made was Rs.36 crore. In the year it was Rs.34.40 crore. When it comes to 2001, it was Rs.27.24 crore only.

**ఉ.11.50**

جناب اکبرالدین اویسی۔ مجھے کانگریس اورٹی ڈی پی کے بارے میں کہنے سے منع کیا جارہاہے اورزمینات کے بارے میں کہنے کے لئے کہا جارہا ہے۔

ہاں، اب میں زمینات کے بارے میں ہی کہہ رہا ہوں۔

SRI AKBARUDDIN OWAISI : Sir, second thing, my learned friend N. Janardhana Reddy, reacted very fast to my comments. He was angry with me. Sir, my question is very simple. Is **it** not a fact that CPI and CPI (M) parties were the allies of Telugu Desam Party during the previous elections ? Yes, they were. My question is, during that time, how many times did they carry out such struggles as they are doing now? My question is, they did it or not? It is a very simple question. When they were allies of the Telugu Desam Party, they never thought of carrying out these struggles.

Sir, the present Congress Government started distributing the lands to landless poor from the year 2005. Sir, one more thing. My learned friend Sri Narasimhaiah told that they were carrying out the struggle so that the poor should be given the land. But Sir, in the State of West Bengal they are snatching away the land from poor.

(Comments drawn Claps from Treasury Benches and Protests from CPI (M) Benches)

Sir, here, they are asking lands for the poor and in the States where they are in rule, they are taking away the lands from the poor.

(Repeated interruptions from CPI (M) benches)

Sir, they are also questioning Nizam's rule.

శ్రీ ఎం.ఏ. గఫూర్: పశ్చిమ బెంగాల్ గురించి వారికి ఏ.బి.సి.డి., తెలియదు. వారేమి మాట్లాడతారు?

( ఈ సందర్భంలో సి.పి.ఐ., సి.పి.ఎం., గౌరవ శాసనసభ్యులు కొందరు పోడియం వద్దకు చేరుకున్నారు )

మిస్టర్ స్పీకర్: మీరు మీ మీ సీట్లలోకి వెళ్లండి.

SRI AKBARUDDIN OWAISI : Sir, they are telling that I do not know ABCDs of West Bengal State. Sir, not only ABCDs but I can tell up to Z about West Bengal when the discussion on Sachaar Committee Report would be taken up in this August House. I can tell as to what the Communist People have done to the people of West Bengal.

Sir, they are talking about Wakf lands. What is there in West Bengal. There they got Takhedhar Law, means, anybody having in possession of land may take it over. So, the Wakf Lands have been taken over by the West Bengal Government.

★★*extracting money from the poor people. The poor people are getting bamboos, they are getting ballies and they are getting all sorts of things. Thousands of rupees are being collected in the city from the poor people.

( The comments drawn loud protests from CPI (M) Benches. The Members raised from their seats and started strongly appealing to the Chair to give them an opportunity to speak)

Sir, we should also inquire as to who are these people who collected the money from the poor people.

(Repeated interruptions)

Yes, money was taken from the poor people, but they have not given land to the poor.

---

* Expunged as ordered by the Chair.

MR. SPEAKER : Owaisi Saab, please put an end to these comments and confine to the subject.

SRI NOMULA NARASIMHAIAH : Sir, let me clarify one thing.

MR. SPEAKER : Narasimhaiah Garu, what is it that you want to clarify. First, I would like to request the Members who are standing at the podium to kindly go back to their seats.

( In the meanwhile, Sir MA Gaffoor, CPI (M) Member, started making comments against Sri Akbaruddin Owaisi)

SRI MA GAFOOR : ★★ I can prove it.

SRI AKBARUDDIN OWAISI : Sir, let an inquiry be conducted into this.

శ్రీ నోముల నర్సింహయ్య: ల్యాండ్ గ్రాబింగ్ చేసింది ఎవరు? ★★ అప్పుడు ఎవరిది ఎంత ఉందో తెలుస్తుంది.

( అంతరాయం )

ఈ రోజు పాతబస్తీలో వీరు చేస్తున్న అరాచకాలన్నీ నిలదీస్తాము.

**( పోడియం వద్ద ఉన్న సిపిఐ., సిపియం., పార్టీ గౌరవ సభ్యులు తమ తమ స్థానాలను చేరుకున్నారు )**

శ్రీ నోముల నర్సింహయ్య: నేను అనేదేమంటే, మా ఒవైసీకి పూర్తిగా తెలుగు అర్థం కాదేమో, గేదె వచ్చి పిల్లి కాలు తొక్కితే, పిల్లి పోయి ఎలుక మీద మీసాలు దువ్వినట్లుంది వారి కథ. ఈ రోజు వారిని మాట్లాడమన్నది కోనేరు రంగారావు భూ కమిటికి సంబంధించి . అసలు పశ్చిమ బెంగాల్‌లో వారు భూమిని గ్రాబ్ చేశారని నీచమైన అజ్ఞానమైన విధంగా మాట్లాడితే, ఆయన కాంగ్రెస్‌కి భజన చేస్తే చేయమనండి. పశ్చిమ బెంగాల్‌లో మైనారిటీలు ఉన్నారు. వారిని మాట్లాడమనండి. కాంగ్రెస్‌కి మసి పూసినది అవన్నీ కూడా అక్కడ వారు మాట్లాడతారు. వీరు ఇక్కడ మాట్లాడదలచుకుంటే, విజ్ఞత, సభ్యత, సంస్కృతి ఉన్నవారిగా మాట్లాడితే వినడానికి సిద్ధంగా ఉన్నాము. కానీ, భజన చేసి డోలు కొట్టుకోవడానికి సిద్ధంగా ఉంటే, మేము కూడా ఎంఐఎం., పార్టీ చక్కదనం, వారి పార్టీ ఏ విధంగా ముస్లింలను సర్వనాశనం చేసిందనేది రుజువు చేయడానికి సిద్ధంగా ఉన్నాము. ఈ రోజు వరకూ చూస్తే, పాత బస్తీలో వారి పీటలు కదులుతున్నాయి, అందుకే లాగూలు ఊడిపోతున్నాయి. అందుకే ఈవిధంగా తప్పుడు మాటలు మట్లాడుతున్నారు. కమ్యూనిస్ట్‌లమీద మాట్లాడే నైతిక హక్కు లేదు. ఈ రోజు ఒవైసికి ఏ మాత్రమైనా, కనీసం కమ్యూనిస్ట్ పరిజ్ఞానం ఉంటే, కమ్యూనిస్ట్ చరిత్ర మీద అవగాహన ఉంటే, అటువంటి మాటలు వెనుకకి తీసుకోవాలి. ఈ రోజు లౌకికవాదం కోసం నిలబడే కమ్యూనిస్ట్‌లు మతోన్మాదులుగా ముందుకు పోలేరు. ఆ రోజు దుర్మార్గమైన మతోన్మాదం రెచ్చిపోయినప్పుడు మా పార్టీ ముందుకు నిలబడింది. ఆ రోజు జ్యోతిబసుగారు చెప్పారు. అయ్యా మీ బాబ్రీమసీదు కూలగొట్టమన్నారని చెప్పారని మొట్టమొదట ఫోర్‌క్యాస్ట్ చేసి చెప్పింది మేమే. ఈ దేశంలో లౌకికవాదాన్ని కాపాడుతున్నది మేమే. మత సామరస్యం కాపాడుతున్నది మేమే. మతాన్ని అడ్డం పెట్టుకొని అన్ని రకాలుగా

సర్వనాశనం చేస్తున్నది వారి పార్టీ. ప్రజల కోసం పని చేస్తున్నది, ప్రజల హక్కుల కోసం పని చేస్తున్నదీ, అన్ని వర్గాల ప్రజల కోసం పని చేస్తుంది మేమే. ల్యాండ్ గ్రాబింగ్ చేస్తున్నారని అంటున్నారు. నందిగ్రామ్‌లో స్థానిక సంస్థలలో మొత్తానికి మొత్తం మా సిపియం పార్టీ గెలిచింది. కనీసం ఆ ఆలోచన కూడా లేదు. భజన చేయదలచుకుంటే చేయాలి. నందిగ్రామ్‌లో స్థానికంగా గెలుచుకున్నాము మేము. వారిని ఈ సబ్జక్ట్ మీద మాట్లాడమనండి. మేము ఏమీ అనము. దుర్మార్గమైన నాటి నైజాంలాగా మాట్లాడితే, ఖబర్‌దార్‌అనే సంగతి చెప్పదలచాము. ఎంత సేపు మాట్లాడతారో మాట్లాడమనండి. ఏమి చెబుతారో చెప్పమనండి. సబ్జక్ట్ గురించి మాట్లాడమనండి. వక్ఫ్ భూములు ఆక్రమించింది ఎవరన్నది తేల్చమనండి. ఎంఐఎం తీసుకుంటే చెప్పమనండి, సిపిఎం తీసుకుంటే చెప్పమనండి. మనం ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీలో మాట్లాడుతున్నాము. ఇక్కడ విషయాలు వదిలి భజన చేయడం కోసం పశ్చిమ బెంగాల్ విషయంలోకి ఎందుకు పోతారు. వారు పశ్చిమ బెంగాల్‌లో ప్రాతినిధ్యం వహిస్తున్నారా? ఎంఐఎంకి ప్రాతినిధ్యం వహిస్తున్నారా? రు.1,000 వసూలు చేస్తున్నారని అంటూన్నారు...

MR. SPEAKER : Now, the issue is with regard to land . Therefore, I would advise the Members to confine to this issue.

శ్రీ నోముల నర్సింహయ్య: అక్బర్ చాలా తెలివయిన వాడని అనుకున్నాము. అనవసరమయిన మాటలు మాట్లాడారు. సిపియం., పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడారు. రు.500, రు.1,000 తీసుకునే సంస్కృతి వారికి తెలుసు. ఎవరెవరు వక్ఫ్ భూములు ఆక్రమించారో తెలుసు. ఎంఐఎం., పార్టీ తరపున వారు ఇందాక మాట్లాడిన మాటలు విజ్ఞతతో వాపసు తీసుకుంటారో లేదో చెప్పమనండి. అం తవరకూ మేము వదలము.

SRI AKBARUDDIN OWAISI : Sir, here, I am standing on behalf of my party, that is MIM party. I am not representing any other party, nor do I wish to support Congress Party here. Therefore, I would like to totally dispute with what my learned friend had stated.
మ.12.00

Sir, It is a false allegation that our party is going to the rescue of the Congress Government. I want to make it quite clear that we don't want anybody's support and I think that the Congress Party needs our party's support. They have struggled in the individual capacity as also we. We are not cooperating with the Congress Party. You see the yesterday's Presidential Election. Madam Pratibha Patil has made a remark on the "Pardha" being worn by the muslim women and the muslim Moghal Rulers. We have never asked for the support of the Congress Party. We have our own identity. It was again "Shariat". in once again want to make it clear that we have our own identity. We are representing the muslim minorities and we will always fight for the betterment of the muslims.

MR.SPEAKER: Now all of you have made your respective parties' political stand. Let us come to the subject.

SRI AKBARUDDIN OWAISI: Mr. Speaker, Sir, as I said just now, if I am wrong, the Government is at liberty to conduct an enquiry into the issue. Money is being collected from the poor people for laying the huts in the Government lands. They are asked to bring bomboos and other related material.

(Interruptions)

(At this stage, the CPI (M) Party Members rushed to the Podium protesting against the remarks made by the above Member).

MR. SPEAKER: Let me please set the records straight. I request you to please resume your seats. It is not good to come over here and argue with me.

(Interruptions)

When your leader himself spoke, what more would you require? Mr. Narasimhaiah garu, you please ask your Members to resume their seats. It is not good.

(Interruptions)

This type of behavior is not appreciable. I request you to please go back to your seats. Kindly cooperate with the Chair.

మ. 12.10

శ్రీ పి. వెంకట రెడ్డి : అధ్యక్షా, అన్ని రాజకీయ పార్టీల వారు ప్రభుత్వం భూసంస్కరణలపై చేస్తున్న ఒక విధానం గురించి చర్చలో పాల్గొంటున్నారు. దురదృష్టవశాత్తూ ఎమ్ఐఎమ్ పార్టీ ఈ చర్చలో పాల్గొంటూ ఉంటే మేము ఏమో వారికి ఈ విషయాల గురించి తెలియదు, వారికి గ్రామీణుల భూములు వ్యవసాయం గురించి అనుభవంలేని , వారికి గ్రామీణ ప్రాంతంలో రైతులు లేరు. వ్యవసాయం గురించి వారికి అనుభవం లేదు కానీ పట్టణాలలో ఉన్న ఇళ్ల సమస్యలపై వారు స్పందిస్తారని అనుకున్నాము. కాని వారికి ఈ సమస్యపై కూడా అవగాహన లేదు. వారు నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారు. ఈ కమ్యూనిస్టు భూ పోరాటాల గురించి విమర్శించే బాధ్యత హక్కు వారికి ప్రధానంగా లేదు. ప్రభుత్వం వారి చొరవతో ఈ విధానాన్ని ప్రతిపాదించారు. అన్ని పార్టీల వారు ప్రభుత్వం ప్రతిపాదించిన ఈ విషయంపై చర్చ చేస్తున్నారు. అయితే, ఎమ్ఐఎమ్ పార్టీ వారు చర్చలో పాల్గొంటూ అనవసరంగా కమ్యూనిస్టు వారిని రెచ్చగొట్టే విధంగా డబ్బులు తీసుకుని చేస్తున్నారు అనే విధంగా తీవ్రమైన ఆరోపణలు చేస్తున్నారు. ఒక వేళ పేద వారి మీద, మైనారిటీస్ మీద వారికి ప్రేమ ఉంటే ఉండవచ్చు. వారు డబ్బులు వసూలు చేయకుండా, ఏమీ చేయకుండా స్వచ్ఛమైన పోరాటం చేస్తే స్వచ్ఛందంగా మైనారిటీలంతా వారిని ఆకర్షిస్తారు. కమ్యూనిస్టులను అంటే ఎవరూ రారు. కానీ ఆ విధంగా వారు పోరాటం చేయకుండా పోరాటం చేస్తున్న పార్టీలపై ఈ విధంగా నిందారోపణలు చేయడం సరైంది కాదు. వారు ఈ విధంగా చేసిన ఆరోపణలన కాంగ్రెసు పార్టీ సోదరులంతా ఖండించాలి. కానీ ఈ విధంగా చేయకూడదు. మీరు చర్యలు తీసుకోండి మాకు అభ్యంతరం లేదు. ఎవరు డబ్బు తీసుకోవడం, అవినీతి పనులు చేయడం జరిగితే, ఆ విధంగా చేసే వారిపై చర్యలు తీసుకోండి మాకు అభ్యంతరం లేదు. ఈ సమస్య ఇంతటితో పరిష్కారం కాదు. రెచ్చగొట్టే చర్యలకు పూనుకోవద్దు. అక్బరుద్దీన్ సాహెబ్ తమ మాటలను విరమించు కోవాలని నేను తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : అధ్యక్షా, ఈ రోజు తెలుగు దేశం పార్టీ, సిపిఐ, సిపిఎమ్ పార్టీల వారు చాలా ఆందోళనను వ్యక్తం చేస్తున్నారంటే ఒక సభ్యుడు ఒక పార్టీ మీద ఆరోపణ చేసే సరికి చాలా తీవ్రంగా వారు స్పందించారు. నిజంగా నేను వాళ్లను , వారి ధైర్యానికి అభినందిస్తున్నాను. ఎందుకంటే , వాళ్లు ఏ ఆధారాలతో ఈ విధంగా చేస్తున్నారు?

శ్రీ తమ్మినేని వీరభద్రం : అంటే మీరు వారిని సమర్థిస్తున్నారా?

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : మీ ప్రవర్తన కూడా చూస్తున్నాము. మీ ప్రవర్తన ఏ విధంగా ఉందంటే మనిషి మీదకు ఉరికి ఉరికి పోతున్నారు మీరు. ఇప్పుడు ఆ పరిస్థితులు చూస్తున్నాము. లక్ష ఆరోపణలు చేస్తున్నారు అధ్యక్షా. ఈ చెబుతున్న పెద్ద మనుషులు ప్రభుత్వం మీద ఎన్ని ఆరోపణలు చేశారు? వ్యక్తి గతంగాను, ప్రభుత్వంలో ఉండే పెద్దల మీద వారు చేసిన ఆరోపణలు , బయటా, ఇక్కడా కూడా మరి ఆ ఆరోపణలు చేసినప్పుడు ఎక్కడైనా ఒక్క క్షణం మీ మనసుకు నొప్పి కలగలేదా అని అడుగుతున్నాను. అంటే మీరు ఆరోపణలు చేస్తే మాత్రం ఎవరూ మాట్లాడి కూడదు. అవి వాస్తవాలా? ఆ భగవంతుడు తనకు ప్రతిరూపంగా వాస్తవాలను చెప్పేందుకు మిమ్మల్ని పంపాడు. వాస్తవాలు చెపే ్ప చాలా గొప్ప వారిగా మిమ్మల్ని పంపాడు. మరొకరు ఏదైనా సందర్భం వచ్చినప్పుడు ఆవేశకావేశాలతో మరొక మాట మాట్లాడితే మీకు నొప్పి కలుగుతే అడగండి. కానీ అతను చేసిన ఒక వ్యాఖ్యను పట్టుకుని , ఒక్క మాటను పట్టుకుని సర్వం ఇక్కడ తప్పు జరుగుతున్నది అని చెప్పడానికి మీరు చేస్తున్న ప్రయత్నాన్ని ఎవరూ అప్రిషియేట్ చేయరు. ఆ హక్కు మీకు లేదు.

ప్రత్యేకంగా , తెలుగు దేశం పార్టీ, సిపిఎమ్‌లకు ఆ అధికారం లేదని చెబుతున్నాను. ఎన్ని ఆరోపణలు చేస్తున్నారు. ఇప్పుడు దేవేంద్ర గౌడ్ గారు అంటున్నారు, ఉద్యమాలు చేస్తున్న పార్టీని గొప్ప చరిత్ర కలిగిన పార్టీని, క్రెడిబిలిటీ ఉన్న పార్టీని పట్టుకుని ఈ విధంగా ఇమాట్లాడటం సరైంది కాదు అని . ఎంత ఊసరవెల్లి రాజకీయాలండీ మీవి దేవేంద్ర గౌడ్ గారూ. మీరు జతకట్టినప్పుడు ఒక రకం . మిరు ఈ రాష్ట్రంలో వారితో జతకట్టినప్పుడు ఒక్క ఎకరం భూమిని అయినా ఇవ్వకుండా , ఆ రోజుల్లో కమ్యూనిస్టులు కనీసం పెదవి కూడా విప్పలేనటువంటి పరిస్థితి బాగానే ఉంది. రైట్ అది బాగానే ఉంది. మాకు అభ్యంతరం లేదు. మీతో విభేదిస్తే ....... నేను ఎవరినీ నొప్పించే మాట చెప్పలేదు. ఎవరినీ బాధ పెట్టే మాటలు మాట్లాడటం లేదు. అన్‌పార్లమెంటరీ మాటలు మాట్లాడటం లేదు. ఉన్న విషయాలను చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నాను.

ఎవరి లిమిటేషన్సు వారికి ఉంటాయి. ఎవరి హద్దులు వారివి. వాటిని తెలుసుకో వలసిన అవసరం వారికి ఉంది. రాష్ట్ర ప్రజలు ఆ రోజు కూడా మరచి పోలేదు. ఆ రోజు చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వంలో కమ్యూనిస్టులు విభేదిస్తే వాళ్లు నల్ల జెండాలు చూపిస్తే, ధర్నాలు చేస్తే, ఇదే దేవేంద్ర గౌడ్ , అదే చంద్ర బాబు నాయుడు కమ్యూనిస్టులపై మాట్లాడిన మాటలు దయచేసి మీకు గుర్తున్నాయా? గుర్తు లేకపోతే ఒకసారి గుర్తుకు తెచ్చుకోండి. మరచిపోయారా? పని లేకపోతే, పనీపాటా లేని వారు రూ. 5 లేక రూ. 10 వసూళ్ల కోసం ఉద్యమం చేసే వారని వారు చెప్పారు.

MR.SPEAKER: Let us leave it here now.

(INTERRUPTIONS FROM MEMBERS BELONGING TO TDP)

We will leave it here now. Let me put an end. One minute. You please sit down for a minute. Raghuveera Reddy Garu, please sit down. Owaisi Sahab, while you were speaking on the land issue, you had made certain remarks for which some political parties raised objections.

(INTERRUPTIONS CONTINUED)

I request all of you to sit down for a moment. Everybody, please sit down. Let the Minister complete. Then I will come to you.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : సార్, కాంగ్రెసు పార్టీగా మేము ఎప్పుడూ ఆరోపణలు చేయవలసిన అవసరం లేదు. ఆ విధంగా చేయడం జరగదు కూడా. కాకపోతే మేము నీతి నిజాయతీగా , డాక్టర్ రాజశేఖర రెడ్డి గారి నాయకత్వంలో నాలుగున్నర లక్షల ఎకరాల భూమిని కేవలం 3 సంవత్సరాలలో బీద వారికి పంచినటువంటి చరిత్ర ఈ రాష్ట్రంలో ఎక్కడైనా ఉందాని అడుగుతున్నాను. ఇది నిజమా కాదా? ఈ రోజు రాష్ట్రంలో ఒక్క సంవత్సరంలో రూ. 500 కోట్లు ప్రజలకు ఇళ్ల కోసం బడ్జెటులో కేటాయించిన సందర్భాలు ఎక్కడైనా ఉన్నాయా? ఈ రోజు మేము 50 లక్షల ఇళ్లు కాంగ్రెసు, తెలుగు దేశం, బిజెపి, సిపిఐ , సిపిఎమ్, ప్రతి ఒక్కరికీ, పార్టీ భేదం లేకుండా ఇవ్వడం జరుగుతోంది. ఆ విధానం ఎక్కడైనా ఉందా?
మ.12.20

MR.SPEAKER: You have made your point. Let me take the opinion from others.

(Interruptions from Members belonging to Telugu Desam Party)

MR.SPEAKER: Let Mr. Vijaya Rama Rao speak. Let me first bring back normalcy in the House. Let him speak.

(Interruptions)

. MR.SPEAKER: If there is anything further, I will allow you to speak.

డా.జి. విజయరామారావు : స్పీకర్ సార్, ఇది అత్యంత ప్రాధాన్యత కల్గిన, పేదలకు సంబంధించిన ఇష్యూ. ఇళ్లు లేని నిరుపేదలకు సంబంధించి, దళితులకు సంబంధించి, భూపంపిణీకి సంబంధించిన అంశాపై చర్చ జరుగుతున్న సందర్భంగా అక్బరుద్దీన్ ఒక కామెంట్ చేశారు. వారి దగ్గర ఆధారాలు ఉన్నాయో లేదో తెలియదు., వారు ఏ విధంగా ఆరోపణ చేశారో దాని మీద ఎంక్వయిరీ చేసి నిర్ధారించవలసిన అంశం . కాబట్టి అక్బర్ సైడ్ నుండి కాని గవర్నమెంట్ వైపు నుండి కాని ఎంక్వయిరీ చేయవలసిన అవసరం ఉంది. ఇక్కడ ఒక అంశాన్ని మీ దృష్టికి తీసుకుని వస్తున్నాను. స్పీకర్‌సార్, మీరూ, నేనూ కొంత కాలం మహేంద్ర హిల్స్‌లో ఉన్నాము. సికింద్రాబాద్‌లోని మహేంద్ర హిల్స్ కొండపైన 40, 50 ఎకరాల భూమి ఖాళీగా ఉంటే, ఆ ఖాళీ భూమిలో మూడు వారాలు, నాలుగు వారాలు వరుసగా ఇళ్లు లేని పేదవాళ్లు తెల్లారి నాలుగైదు గంటలకే తాటాకులు, వాసాలు కొనుక్కొని మూడుసార్లు గుడిసెలు వేశారు. మూడుసార్లు పోలీసులు వచ్చి ఆ గుడిసెలను తీసేసి వాళ్లను బయటకు పంపించివేశారు. పోలీసులు లాఠీఛార్జ్ చేశారు. అయితే ఈ సందర్భంగా ఒకటి గమనించాలి. మూడుసార్లు వాళ్లు గుడిసెలు వేయడానికి ప్రయత్నం చేసిన సందర్భంగా వాళ్లు వేల రూపాయలు ఖర్చు పెట్టుకున్నారు గుడిసెలు వేసుకోవడానికి. చివరకు మిగిలింది ఏమిటి? స్థలం రాలేదు, గుడిసెలు లేవు. పోలీసులు మాత్రం లాఠీ ఛార్జ్ చేశారు.

అధ్యక్షా, గత ఎన్నికల్లో వామపక్షాలు, టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ వాళ్లం అందరం కలిసి పోటీ చేశాము. మా మధ్య అనేక అంశాల్లో భావసారుప్యత ఉన్న కారణంగా కలిసి పోటీ చేశాము. అయితే తరువాత మాకు ఉన్న అంశం పట్ల కాంగ్రెస్ పార్టీ మాకు న్యాయం చేసేటట్లుగా లేదని భావించి మేము ప్రక్కకు తొలిగాము. అదే విధంగా వామపక్షాలు కేంద్రంలో సపోర్టు చేస్తున్నాయి. ఇక్కడ అంశాల వారీగా సపోర్టు చేస్తున్నారు. వామపక్షాలు నిజంగా ఇళ్లు లేని పేదలకు, వ్యవసాయ కూలీలకు భూ పంపిణీ చేయాలనే అంశాన్ని సీరియస్‌గా

తీసుకుంటే, మీపైనే ఆధారపడి కేంద్రం పనిచేస్తోంది కాబట్టి, ఈ సమస్య పరిష్కారం కొరకు ఈనాడు మీరు కేంద్రం మీద ఒత్తిడి తీసుకుని వచ్చిన దాఖలాలు కనపడటం లేదు. అటువంటప్పుడు ఇక్కడ ఎందుకు చేస్తున్నారు? ఇక్కడేమో ధర్నాలు చేస్తారు, జైలుకు పోతారు. మీరు యుపిఏ గవర్నమెంట్‌లో భాగస్వాములు. మరి ఈ అంశం పట్ల , పేదల పట్ల సీరియస్‌నెస్ ఉంటే , అంకిత భావం ఉంటే, కేంద్రంలో భాగస్వాములుగా ఉన్న మీరు కాంగ్రెస్ పీద ఒత్తిడి తీసుకుని వచ్చి సమస్య పరిష్కారానికి మీరు చేసిన ప్రయత్నాలు ఎక్కడ ఉన్నాయి? మీరు పేదల పక్షాన ఉంటే, మీరు ఎందుకు బయటకు రారు? ఈ విధంగా రెండు నాటకాలైతే బాగోలేదు సార్ .

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : అధ్యక్షా, నేను ఇంతకు ముందు కూడా చెప్పాను. నా స్పీచ్‌ను మొదలుపెట్టినపుడే చెప్పాను చర్చ వల్ల అల్టిమేట్‌గా ఏమీ జరగదని. శాసనసభ పైన ఇప్పటికే రకరకాల అభిప్రాయాలు వస్తున్నాయి. ఇక్కడ ఏమీ జరగదు, వాళ్లేదో చెపుతారు గొడవ పెడతారు, గొడవ అయిపోతుంది, దాని వల్ల నెట్ రిజల్టు ఏమీ ఉండదని ప్రజల్లో ఒక అభిప్రాయం కల్గుతోంది. ఆ విధంగా గతంలో ఎన్నడూ లేని విధంగా శాసనసభ మీద , మన మీద చెడ్డ అభిప్రాయం వస్తున్నది. మీకు మాకు ఏమి ఉన్నా, శాసనసభ అంటేనే కేవలం తిట్టుకోవడానికే తప్ప సమస్యల పరిష్కారానికి శాసనసభలో ఏమీ చర్చించారు అనే అభిప్రాయం వస్తోంది. అధ్యక్షా, ఈ రోజు ఒక మంచి డిబేట్ జరుగుతోంది, ప్రభుత్వం నుండి మంచి పరిష్కారం లభిస్తుందని మేము ఆశించాము. ఖచ్చితంగా ప్రభుత్వం నుండి పాజిటివ్‌గా కొంత రెస్పాన్స్ వస్తుంది, బయట ఉన్న సమస్యకు పరిష్కారం దొరుకుతుందని ఆశించాము. కాని ఒక రాజకీయ పార్టీగా ఈనాడు ఎమ్.ఐ.ఎమ్. ఈ విధంగా మాట్లాడటం పొరపాటు. అదే విధంగా అన్నింటి కంటే ముఖ్యంగా రఘువీరారెడ్డిగారు లేచి చాలా చరిత్ర చెప్పుకుంటూ వచ్చారు. వారికి ఒక విషయం తెలియాలి. ఈనాడు కేంద్రం వామపక్షాల సపోర్టుతో నడుస్తోంది. అది మరచిపోవద్దు. ప్రతి రోజూ మీరు కమ్యూనిస్టులతో మాట్లాడకుండా, వారి పర్మిషన్ లేకుండా మీరు ఏ పనైనా చేసే అవకాశం కేంద్రంలో ఉందా? అక్కడ ఆ విధంగా ఉంటారు మీరు. అధ్యక్షా, గత ఎన్నికల గురించి నేను చెప్పదలచుకున్నాను. గతంలో జరిగిన ఎన్నికల్లో మేము వామపక్షాలతో కొంత విభేదించాము. మాకు ఉన్న పరిస్థితుల్లో , ఇక్కడ మేము ప్రాంతీయ పార్టీగా ఉన్నాము కాబట్టి, వాళ్లు కాంగ్రెస్ పార్టీకి సపోర్టు చేస్తామన్నారు. అయితే కాంగ్రెస్ పార్టీ దేశాన్ని సర్వ నాశనం చేసిన పార్టీ కాబట్టి మేము చేయమన్నాము......

(అధికార పక్షం నుండి అభ్యంతరం)

కాబట్టి ఎట్టి పరిస్థితుల్లోనూ మేము చేయమని చెప్పి మాకు ఉన్న లిమిటేషన్స్‌తో అవుట్‌సైడ్ సపోర్టు చేశాము. ఆ విధంగా మేము వాళ్లతో ఒక ప్రధానమైన అంశం మీద డిఫర్ అయ్యాము. అంతే తప్ప మీలాగా చేయలేదు. 2004 ఎన్నికల్లో వీళ్లకు ఎక్కడ క్రెడిబిలిటీ ఉందండీ. సిపిఐ, సిపిఎం ఉద్యమాల పుణ్యాన, వారి ఉద్యమాల పట్ల ప్రజల్లో ఉన్న విశ్వాసం పుణ్యాన మీరు కొంత వరకు ఓట్లు వేయించుకున్నారు. అధికారంలోకి వచ్చారు. మిమ్మల్ని నమ్మి ఎవరు వేశారండీ మీకు ఓట్లు? కాబట్టి ఆ విషయాన్ని మర్చిపోయి, వాళ్లను తిట్టడం ఎందుకు? ఇష్యూలో ఏదైనా తేడా వస్తే తప్పకుండా మేము డిఫర్ అవుతాము. ఇష్యూ బేస్డ్‌గా మేము డిఫర్ అవుతాము తప్ప ఈ విధంగా వ్యక్తిగతంగా రాజకీయ పార్టీలను అవమానించడం మంచిది కాదు. 500 రూపాయలకు, వేయి రూపాయలకు ఉద్యమాలు చేస్తారా? ఏ విధంగా మాట్లాడుతారండీ? ఆ విధంగా మాట్లాడిన వారిని సమర్థించడానికి మంత్రులుగా మీకు కనీసం విజ్ఞత అయినా ఉండాలండీ. వాళ్ల మీద

ఆధారపడి, వాళ్లతో ప్రభుత్వాన్ని నడిపించుకుంటున్న మీ పార్టీ కనీసం వేయి రూ.లు తింటున్నారంటే, కనీసం దాన్ని ఖండిస్తే, మీ పెద్దరికం నిలబడేది.....

MR.SPEAKER: We will leave it here.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : ఆ విధంగా చేయకుండా ఇంకా కంట్రవర్సీ చేస్తూ మాట్లాడటం మీ దిగజారుడుతనానికి నిదర్శనం తప్ప, ఇంకొకటి కాదని చెప్పదలచుకున్నాను.

(తనకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వవలసిందిగా శ్రీ ఎన్. రఘువీరారెడ్డి కోరసాగారు)

MR.SPEAKER: Let me take the views.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, భూమికి సంబంధించిన ఆరోగ్యకరమైన చర్చ జరుగుతోంది. రెండు మాసాల నుండి జరుగుతున్న ఆందోళనకు ఎంతో కొంత పరిష్కారం ఇక్కడ ప్రభుత్వం నుండి వస్తుందని ఆశించాము. కాని వారు తొడపాశం పెట్టుకుంటూ పైకి నవ్వినట్లుగా, వారికి సంబంధించి ఎవరు ఉన్నా కమ్యూనిస్టు వ్యతిరేకులతో మాటలు అనిపించాలన్నట్లుగా కనపడుతోంది. ఇది అత్యంత శోచనీయమైన విషయం. రెండవ అంశం ఏమిటంటే, నిన్ననే మా నాయిని నర్సింహారెడ్డిగారు చెప్పవలసిందంతా చెప్పేసి, మేము కమ్యూనిస్టు పోరాటంలో రేపటి నుండి జాయిన్ అవుతామని అన్నాడు. పాపం మా విజయరామారావు ఎటు విన్నాడో ఏమో, ఆయన దాన్ని అర్థం చేసుకోలేదు, ఆయన నుండి ఇంకొక అభిప్రాయం వచ్చింది. హౌజ్‌లో కూడా ఆ రకమైన అభిప్రాయం ఉంటే బాగుండేదేమో , అది గమనించాలి. ఇంకొకటి ఏమిటంటే, ఇప్పుడు ఎక్కడ ఏమి జరిగింది అనేది కాదు. కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు పార్టీగా భారతదేశంలో ఉన్న పరిస్థితి మీకు తెలుసు. మేము చెప్పవలసిన పని లేదు. ఆంధ్రదేశంలో వీరోచిత పోరాటలను చేసినపుడు, పెద్దలు రాజశేఖర్‌రెడ్డిగారు ప్రతిపక్ష నాయకులుగా ఉన్నప్పుడు విజయవాడలో మా రాఘవులుగారి భార్య పుణ్యవతి తల పగిలితే , కమ్యూనిస్టులు అంటే అట్లా ఉంటారని చెప్పేసి అన్న విషయం పేపర్లో పెద్దగా వచ్చింది. వారితోపాటు 11 రోజులు ఉంటి పెద్దఎత్తున పోరాటం చేస్తే, అబ్బ, కమ్యూనిస్టులు వీరోచితమైన పోరాటం చేస్తారు, వాళ్లను చూసి నేర్చుకోవాలన్నారు. మేము అనేది ఒకటే. ఈ రోజు కూడా, ఇప్పుడు కూడా అదే చెప్పేది. ఇప్పుడు నేను చెప్పదలచుకునేది కూడా అదే. మేము భూ పోరాటలు చేస్తున్నాము. మీరే మంత్రి అధ్యక్షతన కమిటీ వేశారు. మీ మంత్రిగారు సిఫార్సులు చేశారు. దానికి సంబంధించి ఇప్పుడు చర్చ జరుగుతోంది. ఆ చర్చ సందర్భంగా మేము ఒక ప్రతిపక్ష పార్టీగా మాట్లాడుతున్నాము, మా ఉద్యమాల్లో వేలాది మంది మహిళలు పాల్గొంటున్నారు. వాటి గురించి చెప్పడం లేదు. ఆ స్థలాల పంపిణీ గురించి మా సోదరుడు ఏదైనా మాట్లాడుతాడేమో అని అనుకుంటే, అది వదిలివేసి, ఆయన మాట్లాడిన తీరు, 500 రూ.లు, 1000 రూ.లకు అమ్ముడుపోతారని చెపుతున్నారు. మేము మతం పేరుతో ఇనిస్టిట్యూషన్స్ పెట్టుకుని సీట్లు అమ్ముకొని బతకడం లేదు సార్.

మ.12.30

మేము చెప్పేది ఒకటే. మేము విశాలమైన హృదయంతో ఉన్నాం. మొత్తం అన్నీ చెప్పి మాట్లాడదాం. మొదట అక్బర్ చేసిన వ్యాఖ్యలు, 500 రూపాయలు, వెయ్యి రూపాయలు తీసుకుంటున్నామన్నది. అవును, అది మీ రికార్డుల్లోకి వచ్చింది. విత్‌డ్రా చేసుకుని, అపాలజీ చెబుతున్నాడా లేదా? అది చెప్పమనండి. లేదూ

అంటే, ఎంఐఎం చరిత్ర, దానికి ఉన్న పరిమితి, ఢిల్లీలో దాని పరిస్థితి, ఢిల్లీలో లేదు లెండి. అది పాతబస్తీ దాటలేదు. బావిలో ఉన్న కప్ప ప్రపంచాన్ని చూసినట్లుంది. మీరేం చెప్పదలచుకున్నారు? ఆ రకమైన వ్యాఖ్యలు చేయడం సమంజసమా?

మా రఘువీరారెడ్డి గారు చెబుతున్నారు, ఆరోపణలు కోకొల్లలు చేశామని. మీరు ఇటువైపున్నపుడు చేసినవి చెప్పండి. అందుకనే మేము అట్లా చేయడం లేదు. విషయాన్ని చెప్పి, ఈ రకంగా ఉందని, ప్రజలకు సంబంధించిన అం శం కాబట్టి పరిశీలించండి అంటున్నాం. దానికేదో ఉలిక్కి పడుతున్నట్లు చెబుతున్నారు. ప్రభుత్వం మీ చేతిలో ఉంది. ఎంక్వయిరీ చేయండి. కమ్యూనిస్టులు తప్పుదోవలో ఉద్యమాలు నడుపుతూ వుంటే, అంత శక్తి లేని చేతకాని ప్రభుత్వమా మీది? డబ్బు వసూలు చేస్తున్నారని అనుకుంటే, డబ్బు వసూలు చేసినందుకు మనీ ఎక్స్‌ట్రాక్షన్ కింద కేసులు పెట్టండి. అంచేత అక్బర్ గారు మాట్లాడిన మాటలు ఉపసంహరించుకోవాలి. క్షమాపణ చెప్పాలి.

SRI AKBARUDDIN OWAISI : Sir, I do not know if there is misunderstanding with the language I was speaking. Sir, I had spoken about only one thing. I said that the poor people have lost their money, because they are getting bamboos, they are getting ballies and they are getting all this stuff and they are erecting huts over there. The poor people are losing their money and a few people are collecting money for all this stuff and it has become a money making racket for those people. I also told that innocent poor man is losing his money.

Sir, if my allegation is wrong let the matter be inquired into and through you I would also like to request the Hon'ble Minister to give a reply to a question which I am going to ask. Sir, I have read out in the newspapers and I do not know as to whether it is right or wrong. Sir, if I am wrong, I may be corrected and if I am right action may kindly be initiated in this regard.

Sir, is it not a fact that one land grabber in the Ranga Reddy dist. by the name .....

(Interruptions from CPI (M) Benches)

has given Rs.5.00 lakhs to Mr. Rajaiah... sorry Sir, from Mr. Rjaiah . I mean to say that Rajaiah, a land grabber had given Rs.5.00 lakhs to a Ranga Reddy Dist. Communist Leader. Is it right or wrong ?

( The above comments drawn loud protests from CPI (M) Benches.

SRI NOMULA NARASIMHAIAH (without mike) : Hundred percent right. I will stand by it.

SRI AKBARUDDIN OWAISI : Sir, as far as levelling charges agaisnt MIM Party is concerned...

MR. SPEAKER : Owaisi Saab, don't get into the larger aspect of the debate. (Addressing Sri Nomula Narasimhaiah) Narasimhaiah garu, kindly resume your seat. Owaisi Saab, kindly confine to the subject. Here, lot of

ideologies and political stances came out. That is enough. Now, we will leave it here now.

` శ్రీ నోముల నర్సింహయ్య : కోట్లు వసూలు చేసిన వాళ్ల గురించి చెప్పమంటారా?

డా. నాగం జనార్ధన రెడ్డి : ఐదు దినాలయ్యాయి ఒక్క సమస్యకు ఇన్ని దినాలు పొడిగిస్తారా? 3 గంటల వరకూ కూర్చునైనా ఈ సమస్యను పూర్తి చేయండి.

MR. SPEAKER : Can't you watch what is happening here అరగంట నుంచి సభ అల్లరి అయ్యింది, ఎందుకు అయిందని ఇప్పుడు మీరు లేచి అడిగితే నేనేం చెప్పాలి?

డా. నాగం జనార్ధన రెడ్డి : ఇన్ని రోజులాండీ?

.

SRI AKBARUDDIN OWAISI : Sir, coming back to the point, I would like to make it very clear that our Party's firm stand is that the Government lands should be distributed amongst the poor. My Party's stand does not say that the Government lands should not distributed amongst the poor.

Sir, our stand is very clear. Land should be distributed to the poor people and in that the Muslim share should also be allocated. Sir, the present Congress Government started distribution of land to the landless poor during the year 2005. It was being carried out in three phases and extent of 4.37 lakh acres was expected to be distributed among the poor. Under the Indiramma Programme, the present Government had promised houses for all the poor by the year 2008. So far, two phases under this programme have been completed and the Government is now contemplating on the Third Phase.

Sir, when I talk about Indiramma Programme, I would like to say that minorities should be given their fair share under this programme. Sir, there are GOs with regard to this, covering both rural and urban areas and the allocation should be subject to the said GOs. So far, that has not been done and I would like the Government through you, to look into that. Sir, the minorities should get 7% and 20% as their respective shares in both rural and urban areas.

Sir, the Government's substantial interest shown in land reforms was the positive fall out of its failed talks with the Maoists way back in the year 2004. During the talks the maoists raised the land issue and even submitted a list of land grabbers, including prominent industrialists, business houses, Indian corporate and even multi-national companies. Sir, when the Hon'ble Minister raises to give his reply, I want to know from him as to how much of land was given in both Hyderabad and Ranga Reddy Districts, to the multi national companies, soft-ware companies or for parks and how much of land was given to the poor people in the form of pattas. Sir, I think the Leftist Parties took up the land issue taking a cue from the Maoists.

Sir, the present Government appointed a High Level Committee chaired by the Municipal Administration Minsiter Sri Koneru Ranga Rao to assess the implementation of Land Distribution Programme. The Koneru Ranga Rao Committee had suggested to vigorously pursue the land distribution programme as it is a vehicle for social justice. It had also suggested to the Government to ensure one acre of land to every poor family for cultivation purpose.

Sir, the Government had also brought in amendment to AP Assigned land Act, under which all transfers made under violation of the said act have been banned from registration. A penal provision has been provided to prosecute the people who acquired assigned lands by transfer in violation of the Act. The Government had also announced a scheme to voluntarily surrender the assigned lands which are under illegal occupation. Sir, as per the note circulated by the Minster for Revenue, from the very formation of Andhra Pradesh, i.e., from the year 1956, nearly 55 lakh acres of land had been given to the poor. A survey on assigned lands had also been conducted in the State by way of physical verification and it was found that 47.96 lakh acres of land had been transferred in violation of the said act and 5.15 lakh acres have been taken back. Notices have been served to violators and action has been initiated to take back those lands. Sir, these 5.15 lakh acres are is in the possession of rich and influential people.

In the name of Bhooporatam, the Left Parties instigated poor people to forcibly occupy Government lands in Hyderabad and other major towns and cities across the State and revenue authorities are facing a tough time in controlling the situation, which is slowly getting out of hand. In many cases, police resorted to lathi charge to disburse the lumpen elements. Section 144 had been imposed in areas where efforts have been made to forcibly occupy the Government lands. In the last two and half years, poor people occupied more than three lakh acres of Government, private and wakf lands located in the State.

(SRI NADENDLA MANOHAR IN THE CHAIR)

మ.12.40

But, most of them were cleared. Why does the Government give an opportunity to the poor people to come and sit there. Why can't the Government by itself identify its land, distribute among the landless poor people and make them legal owners of that land. Anybody can take the poor people and resort to agitation, but the land cannot become their own as it is an illegally occupied land. Therefore, the Government should look into all these aspects carefully. The CPI-M's state leadership cannot escape the blame for creating the law and order situation in the state by instigating and provoking the poor and innocent people and to take the law into their own hands. When we are living in a democratic country, when we are ruled by the rule of law and we being the law makers, are not supposed to instigate or provoke the people to take the law into their hands. Whatever the struggle and fight that is needed to take the poor people on to the streets, it should be within the limits and jurisdiction of the law. They are simply making the poor people scapegoats thereby trying to defame the present Government, as it is an anti-poor Government. The CPI-M state leadership is implementing the hidden agenda of the Telugu Desham Party by conducting "Bhooporatam". But, it is surprising as to whether the CPI-M is supporting or opposing the regional parties.

Mr. Chairman, Sir, further I would like to bring to the notice of this august House that from our view point the disturbing trend is that both the Telugu Desham and the Congress Governments have merrily allotted thousands of acres of Government land to

various industries, Indian Companies, multi-national companies in the name of promotion of industries, viz. pharma, bio-tech, Information Technology, IT enabled services and Special Economic Zones. If the former Chief Minister, Sri N. Chandrababu Naidu had allotted the prime land to the IMG at a meager rate, the present incumbent Chief Minister has allotted hundreds of acres of Government land to the FAB CITY which is being promoted by an NRI whose credentials are yet to be established.

The successive Governments have enacted many legislations during the last five decades to take over the surplus land from the land holders mostly belonging to the muslim community. Immediately after the police action in the year 1948, the erstwhile Hyderabad Government had enacted the Jagirdar Abolition Act in the year 1949 due to which 975 Jagirdars mostly belonging to the muslim community were abolished and lakhs and lakhs of their lands were taken over by the Government and in lieu of it, they were paid a meager amount of Rs. 12.00 crores towards compensation. Similarly, due to the abolition of Inam Act in the year 1955, nearly about 12 lakh acres of land of thousands of Inamdars mostly belonging to the muslim community was taken over by the Government. As if it was not suffice, there was yet another blow to the muslim community i.e. Agricultural Land Ceiling Act due to which lakhs of agricultural land was taken over by the Government. Besides these, the then Government had come up with the Urban Land Ceiling Act, 1976 under which 3132 hectares of land belonging to the muslim community was taken over by the Government.

The important point is that right from the initiation of the Police Action in the year 1949, the muslim community had lost all their important lands in the form of enactment of various laws and if we see as to how much land was given to the muslims, it is very sad. In this connection, I may recall in this august House itself, I hadraised this issue on several occasions requesting the Government to allocate a maximum extent of land to the muslim community. I have the figures of allotment of land to the muslim community by the Government in the recent past.

Ever since assumption of the office of the Government by the Congress Party in the State, during the course of the first phase of land distribution, the total land assigned to the poor people was about 1552174 acres, out of which the total number of beneficiaries is about 1,12,290. During the course of the second phase, the total land assigned was about 1,68,081.84 acres and the number of beneficiaries are about 1,06,770 and in the third phase it is about 73,287.09 acres and the beneficiaries are about 37,449. Overall 4.48 lakh acres of land was distributed among the landless poor people in the State. In that, if we see the percentage of the beneficiaries, SCs - 32%, STs - 22%, BC-28% and when it comes to the minorities it is just only 1%. The figures, which I am quoting, are not my own figures. These figures were given by the Hon'ble Minister concerned when I addressed a letter to him under the Right to Information Act.

Further, I would like to inform that the Government of India during the current financial year has sanctioned Rs. 581.20 crores towards construction of 2.30 lakh houses under Indira Awas Yojana for the minorities in the country and the district wise allocations and targets will be decided by each state depending upon the concentration of the muslim population. Out of which the share of our State is about Rs. 476.74 lakhs towards construction of 1887 houses. In this connection, I would like to know from the Government as to whether the Government of India has released that amount and if so, so far how many houses have been constructed.

Coming to the Housing scheme being implemented by the Government of Andhra Pradesh, so far 7,16,715 houses have been sanctioned under different schemes, out of which 5,28,552 houses are completed which comes to 74%. Out of which the total number of houses allotted to the muslim community is about 54,835 and if we convert it into percentage, it will be just 5%. Even out of these 54,835 sanctioned

houses, only 28,227 houses have been completed. All these details were obtained under the Right to Information Act.

CHAIRMAN: Please conclude.

SRI AKBARUDDIN OWAISI: Mr. Chairman, Sir, I am very much pained to say that when we have lost our lands under various Acts for the last six decades, the Government must come to the rescue of the muslim community by giving due share of land and houses by implementing the various Government Orders being issued by it every now and then. We have not only lost our lands, but we are also loosing our land in another form i.e. the Wakf Land, which is being encroached upon none other than by the Government. I have a copy of the details of the Wakf Land, which is under the possession of the Government. With the permission of the Hon'ble Chair, I will submit a copy of the same to the Government for its kind information and necessary immediate action. Besides this, out of 5,000 acres of important prime Wakf land situated in Visakhapatnam, the Government has allotted 2500 acres to the NTPC and Hinduja companies at a meager price of Rs. 2.00 lakhs per acre, which comes to a total of Rs. 6.63 crores. Out of this amount, even now, the District Collector of Visakhapatnam has not paid single paise to the local Wakf Board. The remaining 2500 acres of Wakf land is still under the control of the Government.

మ.12.50

For Hindujas, for a meagre amount of Rs.2 lakh per acre was given. The Collector, Visakhapatnam did not release the amount of Rs.6,63,00,000/- due to the Wakf Board and remaining Ac.2005 of land is still under the control of the District Collectorate. Alamgiri Mosque, Yadada Village, Gudiwada Mandal, an extent of Ac.2100 of land is in the possession of the District Collector. Darga Hazrat Maqdoom Biabani, Aluru Mandal, an extent of Ac.1600 of land is a wakf land. The Government has notified an extent of Ac.1050 of land for an Industrial Park at the rate of Rs.88,000/- per acre and the remaining land is under the control of the Government.

Of the land pertaining to Baba Sharfuddin, Mamidipalli, Serilingampalli, again an extent of Ac.2131.38 extent of land is allotted to APIIC and other Government departments. Shagir Hussain Qatal, Saroornagar Mandal an extent of Ac.580 of land has been taken by the Government. Dargah Hussain Shahwali, Manikonda at Gachibowli, the total area is Ac.1,900 of land. The entire Manikonda jagir and the village is a wakf land. It is not that I am just making a false complaint. I am not just raising a hue and cry of these lands. There is an Athiyad Court judgment. The Athiyad Court gave its judgment in favour of the Wakf Board and the same was challenged in the High Court. The High Court gave a judgment in the year 1959 saying that the judgment passed by the Athiyad Court is absolutely right and that these lands are wakf lands. Then again, the then Chief Minister, Mr.Brahmananda Reddy had given a letter. I have a copy of the letter, stating that yes, the land of Hussain Shahwali is a wakf land. But because there is a dispute of Muthawallliship and other things, this land would be under the control of the Government and the Government would be the custodian of the land and that after the final judgment, this land would be handed over to wakf. The final judgment of the High Court has come. But the lands were not handed over to Wakf Board. But it was allotted to Multi National Companies. LANCO is now constructing Lanco Hills over there. ISB is there. WIPRO is there.

MICROSOFT is there. Urdu University is there. It is not a false claim that I am making. I am really surprised and I am also happy and I thank my TRS friends for waking up to the shoutings and hue and cry made by the MIM party for the last three years in this House. Finally, at least one party has realised that these lands are wakf lands. They have also mentioned about it. I thank them for that.

When the Communist Party is working for the distribution of lands to the poor, they should also come and support the MIM Party for getting the Wakf lands back to the Wakf Board and see that the muslim community is helped with the wakf lands.

Again, Dargah Hussain Shahwali at Guntapalli village, an extent of Ac.1400 of land and at Dargah Hussain Shahwali, Rayadurg, Serilingampalli Mandal, an extent of Ac.38 of land are wakf lands.

In Narsapur, Medak District, an extent of Ac.100 of land and Dargah land at Aluru Village, Chevella Mandal an extent of Ac.1,200 of land and at Jamia Big Mosque in Guntur an extent of Ac.200 of land are the wakf lands. In Nalgonda District, Sri Nomula Narsamhaiah's area, an extent of Ac.480 of land is a wakf land, I hope the Hon'ble Member lends his support in getting back that land to Wakf Board.

Budda Buddi Mosque at Kurnool from where my learned friend Mr.Gaffoor hails, in an extent of Ac.89 of wakf land, a CPM colony has come. It has come on the wakf land. The name of the colony is CPM Colony. It is not the allegation I am putting. The House Committee has gone and visited and seen that wakf land. It is there as CPM Colony.

Again, an extent of Ac.7 of land was taken for Nizamabad Railway Station. In Dargah Hazrat Peer Hussain, Ibrahimpatnam, where again a Communist Party MLA is there, he is supporting the land grabbers over there and the extent of land is nearly Ac.200. At Kutub Shahi Mosque, Serilingampalli an extent of Ac.1.15 of land, and at Vuyyuru, Vijayawada, an extent of Ac.40 of land, the Government has sold out the precious land to the so called tenants for a paltry sum. But the Hon'ble Chief Minister was kind enough to cancel those registrations. At Ashurkhana Nale Mubarak, Begumpet Sir, an extent of Ac.3,000 of land is a wakf land. These are the only lands which are in the possession of the Government and not the private parties. Idgah land at Nellore is under encroachment for more than two decades. Wakf land worth crores of rupees at Gurramkonda in Chittoor District is another one occupied by the Agricultural University. The Institute is not paying any lease amount to the Government. Sir, the International Airport that is coming is also again a wakf land. Wakf properties relating to Dargah Jamaluddin Shah at Amberpert, Hyderabad is under the occupation of the Government Primary School for Boys. They are not paying any rent. Qutub Shahi Mosque Graveyard an extent of Ac.3,735 of land is a wakf land but no rent is being paid. Dargah Hazrat Rajdar Khan at Gachibowli, an extent of Ac.1.18 of land is wakf

land. Anees-ul-Gurba at Nampally is also a wakf land. Sir, there are many other lands.

Sir, the question that arises is that the muslims lost their lands in Inam Abolition Act. They gave away their lands in Jagir Abolition Act. Their lands went away in Agricultural Ceiling Act. They lost their lands in Urban Ceiling Act. Lakhs of acres of land they have lost. And again, now the muslim community is losing their lands in a new form, i.e. lands being encroached by none other than the Government agencies. We need to say that the muslims have been big hearted by giving lakhs of acres of land to the Government and to the poor people. My learned friend was saying about Nizam. Sir, the Nizam has given lands to the poor people. The Assembly House is the remarkable example, the building the architecture is the sign of the Nizam regime. And the Council Hall is also constructed by Nizam. They have given so much to this country. They are the Nizams who gave us Hussain Sagar and Osman Sagar water. The muslims gave away lakhs of land for the poor people. And now the MIM Party says that yes, lands should be given to the poor people. But they should be given in a legal form.

The erstwhile Nizam, ex-Prince Mukarrah Jha had lost hundreds of acres of land. Chiran Palance which is near the Brahmananda Reddy Park, the total extent of which is Ac.395 of land. The total extent of land was taken away by imposing the provisions of Urban Land Ceiling Act. You took the land from the erstwhile rulers. At least, the park should have been named after him. But that was also not done.

In this backdrop, our party demands the Government to come out with a white paper on the implementation of the A.P.Land Reforms (Ceiling on Agricultural Holdings) Act 1973, A.P. Urban Ceiling (Ceiling & Regulation) Act 1976, A.P.Assigned Lands (Prohibition of Transfers Act), 1975 and other legislations pertaining to lands. The white paper should provide all the details regarding the number of declarations filed, lands declared surplus, lands taken possession by the Government and distributed to the poor.

Before concluding, I would like to request that a House Committee should be constituted to go into the implementation of these Ceiling Acts, exemptions granted by the Government and violations by influential persons. We will have no objection if the Chief Minister also appoints a Commission of Inquiry under the Inquiries Act to go into this important issue. And lastly, I say that lands should be given to the poor but in a legal form. Before concluding, once again I say that the existing G.Os. should be implemented and muslims should be allocated 20% and 7% in urban and rural areas.

Lastly, before concluding, I would like to say that I have been shouting from long back that these are the precious lands. Nearly, an extent of Ac.11,000 of land is in Ranga Reddy District. The worth of this land is more than Rs.35,000 crore. I would like to request the Hon'ble Chief Minister to please intervene in this. Please call for a meeting and see as to whether the records are right or wrong. If the ownership document says and establish that these are wakf lands,

then please release them. We are not against the ongoing activities of ISB or MICROSOFT, or Udu University or WIPRO. The only thing that our party wants as also the muslims want is that, be the tenant of Wakf Board. Have a lease agreement and pay that amount to the Wakf Board. Similarly, wherever there is an open land, we can develop a project on that open land. If there is Ac.10 of vacant land, Ac.5 of land could be used for some betterment, say for some projects, for an institution, for a school, for a hospital, for a medical college or for an engineering college. And Ac.5 of land could be leased out and that leased out amount could be spent on that project. Such basis could be created for the protection of wakf lands and also making the best use of wakf land. A letter was given to the Hon'ble Minister for Revenue in this regard. I have given a letter to the Hon'ble Minister for Minorities Welfare pointing out all the details. I have met the Hon'ble Chief Minister. It has been for three years that I have been raising this issue with regard to protection of wakf lands. Please protect these lands and see that the best use is done of these lands. I thank you very much for giving me this opportunity.
మ.1.00

శ్రీ ఎం.ఏ. గఫూర్(కర్నూల్)ః గౌరవ సభ్యులు అక్బర్ ఇందాక మాట్లాడారు. వారికి ఆ ఫ్యాక్ట్స్ ఎలా వచ్చాయో నాకు తెలియదు. బహుశా సరైన వాస్తవాలు తెలియనందువల్ల అలా మాట్లాడారు. కర్నూలు జిల్లాలో సిపిఎం., కాలనీ అన్నది లేనే లేదు. ఆ పేరు మీద కర్నూలులో లేదు. బహుశా ఏమైనా అక్బర్ పెట్టారెమో తెలియదు. కర్నూలులో ఆ పేరు మీద కాలనీ లేదు. నేను కర్నూలు రిప్రజెంటేటివ్ని.

CHAIRMAN: O.K., You have clarified it. మీ పేరుతో అన్న అంశాన్ని మీరు క్లారిఫై చేశారు.

శ్రీ ఎం.ఏ. గఫూర్ః వక్ఫ్ ల్యాండ్ మీద అన్నారు. సిపిఎం కాలనీ అది వక్ఫ్ ల్యాండా, కాదాఅనేది చూడాలి. వక్ఫ్ ల్యాండ్‌కి సంబంధించినది వారికి ఎంత ఉంది, మాకెంత ఉంది చూడమనండి.

ఛైర్మన్ః మీ పేరు ప్రస్తావించిన దానిపై క్లారిఫై చేశారు కదా.

( అంతరాయం )

SRI AKBARUDDIN OWAISI: No, no. I never said that. I never used his name. I only requested him to support me in getting back that land.

శ్రీ ఎం.ఏ. గఫూర్ః ఆయన స్టాండ్ క్లియర్ చేశారు. కర్నూలులో లేదు. వక్ఫ్ బోర్డ్ ల్యాండ్‌కి సంబంధించి ఆ ఏరియాలో సమస్య ఉంటే, నేను శాసనసభ్యుడిగా ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకువచ్చి ఆ భూములకు నష్టపరిహారం ఇప్పించడానికి ప్రయత్నం చేశాను. వక్ఫ్ ప్రాపర్టీకి సంబంధించి ఈ సభలో మేము ఒత్తిడి తీసుకువచ్చి హౌజ్ కమిటి వేయించి, సదరు రిపోర్ట్ ఇచ్చాము. అది ప్రభుత్వం దగ్గర ఉంది. ప్రభుత్వం చర్య తీసుకొని వాటిని ఆపాలి. దానికి అక్బర్ సపోర్ట్ చేయాలని కోరుతున్నాను.

CHAIRMAN: There is a non-official resolution to be moved by Sri Chada Venkat Reddy. I think he is not here. Sri Demudu will move in his absence.

## అనధికార తీర్మానములు

1. శ్రీ జి. దేముడు : '' తెల్ల రేషన్ కార్డుల జారీకి వార్షిక ఆధాయ పరిమితిని ముప్పయి ఆరువేల రూపాయలకు పెంచాలని ఈ సభ ప్రభుత్వానికి సిఫారసు చేస్తున్నది.''

2. శ్రీ జి. దేముడు: '' చేనేత కార్మికులకు సహాయం అందించేందుకు, రోజు రోజుకూ క్షీణించిపోతున్న చేనేత పరిశ్రమను రక్షించుటకుగాను వారికి తగిన శాస్త్రీయ శిక్షణను, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని, డిజైన్లను, సబ్సిడీలను, సవ్యమైన ప్రణాళికను అందించి, తగినన్ని మార్కెటింగ్ సౌకర్యాలను కల్పించుటకు తక్షణ చర్యలను చేపట్టాలని ఈసభ ప్రభుత్వానికి సిఫారసు చేస్తున్నది.''

3. శ్రీ పాటూరు రామయ్య: ''ఎస్సి., ఎస్.టిల కొరకు చేసిన ప్రత్యేక అంశ ప్రణాళికా కేటాయింపులను, రూపొందించిన పథకాలను పర్యవేక్షించేందుకు ఒక ప్రత్యేక సాధికార నోడల్ ఏజెన్సీని ఏర్పాటు చేయుటకు తక్షణ చర్యలను తీసుకోవాలని ఈ సభ ప్రభుత్వానికి సిఫారసు చేస్తున్నది.''

4. శ్రీ పల్లా వెంకటరెడ్డి: '' అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో మండల స్థాయిలో అసైన్‌మెంట్ కమిటీలను ఏర్పరచి భూమిలేని నిరుపేదలకు మిగులు భూములను పంచాలని, సాగు చేయుటకు ఋణసౌకర్యాలను కల్పించి రాష్ట్రంలోని గ్రామీణ యువతకు ఉపాధి కల్పించాలని ఈ సభ ప్రభుత్వానికి సిఫారసు చేస్తున్నది.''

5. శ్రీ షేక్ నాసర్‌వలీ: '' రాష్ట్రంలోని అర్హులైన పేదవారికి వ్యవసాయ యోగ్యమైన అన్ని రకాల భూములను పంపిణీ చేసేందుకు 1975, ఆంధ్రప్రదేశ్ భూగరిష్ట పరిమితి చట్టాన్ని సవరించేందుకు అవసరమైన చర్యలను చేపట్టాలని ఈ సభ ప్రభుత్వానికి సిఫారసు చేస్తున్నది.''

## లఘు చర్చ

### ప్రభుత్వ భూములు, కోనేరు రంగారావు కమిటీ నివేదిక సిఫారసులతో సహా తత్సంబంధిత అంశాలపై (కొనసాగింపు)

శ్రీ జి. కిషన్‌రెడ్డి: అధ్యక్షా, ఈ భూములకు సంబంధించిన సమస్య మీద పార్టీలు ఆందోళన చేసినప్పటికీ లేక మనం అసెంబ్లీలో చర్చించినప్పటికీ, ప్రభుత్వంలో చట్టాలు చేసినప్పటికీ అందులో నిజాయితీ ఉండవలసిన అవసరం ఉంది. అన్ని విషయాలలో మనం ప్రజలను వోటర్లుగా చూడరాదు. ప్రజలను ప్రజలుగా చూడవలసిన అవసరం ఉందని అన్ని రాజకీయపార్టీలకు విజ్ఞప్తి చేస్తున్నాను. మనం అంకితభావంతో పని చేయవలసిన అవసరాలకు ప్రజలలో ఒక విశ్వాసం కల్పించవలసిన అవసరం ఉంది. ఈ రోజు హైదరాబాదు రాష్ట్ర రాజధాని నడిబొడ్డులో నా నియోజకవర్గం ఉంది. అక్కడ వెళుతున్నప్పుడు పేద ప్రజలు అనేక మంది మహిళలు చాలా అమాయకంగా, నా వద్దకు వచ్చి మాకు పక్కా ఇళ్లు , స్థలాలు ఎక్కడ ఇస్తారు. ఎక్కడ ధరఖాస్తులు పెట్టుకోవాలి, ఫలానా దగ్గర పెట్టాలా, ఇస్తున్నారు అంటే, ఏమి జవాబు చెప్పాలి. ఈ విధంగా ఈఅసెంబ్లీలో పాల్గొనే పరిస్థితి వచ్చింది. సమాజానికి ఏమి చెప్పాలి. ముఖ్య మంత్రిగారు స్టేట్‌మెంట్ ఇచ్చారు.

2009లోపల ఈరాష్ట్రంలో ఏ ఒక్కరూ కూడా ఇల్లు లేని పేద ప్రజలుగా ఉండడానికి వీలు లేదు. అందరికి ఇళ్లు ఇస్తున్నామన్నారు. ఆ మాట మీద నిలబడి ప్రజలకు జవాబు చెప్పాలా? ఇళ్లు అందరికి వస్తాయని చెప్పాలా? ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాల మూడు నెలలయింది. ఇంతవరకూ నా నియోజకవర్గంలో ఒక్క ఇల్లు కూడా గ్రౌండ్ కాలేదని తమ ద్వారా ముఖ్యమంత్రికి మనవిచేస్తున్నాను. అనేకసార్లు నేను ఈ ప్రభుత్వానికి, ఇన్‌ఛార్జ్ మంత్రిగారికి, అధికారులకు చెప్పి చెప్పి అలిసిపోయాను. గతంలో ఉన్న పథకాన్ని హైదరాబాద్ నగరంలో రద్దు చేశారు. ఈరోజు హైదరాబాద్ నగరంలో ఉన్న బొంబాయి స్కీమ్ గతంలో వాజ్‌పేయిగారి బిజెపి ప్రభుత్వ స్కీమ్ అయిన వాల్మీకి అంబేద్కర్ యోజనను రద్దు చేశారు. జె.ఎన్.యు.ఆర్.ఎం., స్కీమ్‌అని పేరు పెట్టారు. అంబేద్కర్ పేరును రద్దు చేశారు, జవహర్‌లాల్ నెహ్రూ పేరును పెట్టుకున్నారు. మాకు అభ్యంతరం లేదు. మాకు కావలసినది పేద ప్రజలకు ఇళ్లు నిర్మిస్తే చాలు. అంబేద్కర్ పేరు బాగాలేదనుకున్నారు, రద్దు చేశారు, జెఎన్‌యుఆర్‌ఎం., పేరు పెట్టారు. మేయర్‌గారు ఉన్నప్పుడు అక్కడ ఫౌండేషన్ వేయడం జరిగింది. దానికి ఇంతవరకూ యూనిట్ రేట్ కూడా ఫిక్స్ చేయలేదు. ఇల్లు కట్టలేదు. ఇన్ని కడతాము, లబ్దిదారులు ఉన్నారని అంటున్నారు. ఇళ్లు ఉన్నాయా? చెప్పవలసిన అవసరం ఉంది. మిగులు భూములు పంపిణీ చేస్తున్నామని చెప్పారు. అసైన్డ్ భూమి ఇస్తున్నామని చెప్పారు.

మ. 1.10.

ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరేది ఒక్కటే. రాష్ట్రంలో అసైన్డ్ చేయబడిన మొత్తం భూముల్లో ఎస్.సి. ఎస్.టి. మరియు బి.సి. సామాజిక వర్గాల వారి వివరాలు ప్రభుత్వం దగ్గర ఉన్నాయా. ముఖ్యమంత్రి గారు స్టేట్‌మెంట్ ఇచ్చారు. పేపర్‌లో అడ్వర్టయిజ్‌మెంట్ ఇచ్చారు. ఇంకా లక్షల ఎకరాల అసైన్డ్ భూములు అన్యాక్రాంతమయ్యాయి. గత శాసనసభ సమావేశాల్లో ముఖ్యమంత్రి గారు పది లక్షల ఎకరాలు అన్నారు. నేడు మంత్రి గారు ఇచ్చిన పేపర్ స్టేట్‌మెంట్ ప్రకారం అన్యాక్రాంతమైనవి 5 లక్షల ఎకరాలుగా గుర్తించడం జరిగిందని చెప్పారు. ఒరిజినల్‌గా ఎంత భూమి అన్యాక్రాంతమైందో చెప్పాలి. అన్యాక్రాంతమైన అసైన్డ్ ల్యాండ్ ఎంత రిజిస్టర్ అయింది. ఎంత మంది అధికారులపై చర్యలు తీసుకొంటున్నారు. అసైన్డ్ ల్యాండ్ గుర్తించిన తరువాత, పేద ప్రజలకు సంబంధించిన భూమిని చట్ట విరుద్ధంగా మిగిలిన వారు అన్యాక్రాంతం చేసుకొంటే, రిజస్ట్రేషన్ చేసుకొంటే, ఆ రిజిస్ట్రేషన్ చేసిన అధికారులపై ఏమి చర్యలు తీసుకొన్నారో చెప్పాలి. ఈ ప్రభుత్వం అసైన్డ్ ల్యాండ్ విషయంలో పెద్దలను కాపాడుతోంది. పేదలకు నోటీసులు ఇస్తున్నారు. హైదరాబాద్, రంగారెడ్డి మెదక్ జిల్లాల్లో అసైన్డ్‌ల్యాండ్‌ని ఆక్రమించుకొన్న పెద్దలకు మీరు నోటీసులు ఇచ్చారా. ఇస్తే ఎన్ని ఎకరాలు స్వాధీనం చేసుకొన్నారు. 9/77 చట్టానికి తూట్లు పొడిచారు. దళిత, బలహీన వర్గాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న పేద, మధ్యతరగతి వర్గాల ప్రజలకు ఇళ్లు ఇవ్వడం లేదు. అనేకసార్లు ఇస్తామని చెప్పారు. కోనేరు రంగారావు కమిటి నివేదిక వచ్చిందని, దాని ప్రకారం చట్టం మార్చాల్సిన అవసరం ఉందని చెప్పారు. పరస్పరం విరుద్ధమైన ప్రతిపాదనలు చేస్తున్నారు. కోనేరు రంగారావు కమిటీ నివేదికను అమలు చేయబోతున్నారా. అమలు చేయాలనుకొన్నప్పుడు అసైన్‌మెంట్ ల్యాండ్‌కి సంబంధించి, రెగ్యులరైజేషన్‌కి సంబందించి చట్టం తీసుకువచ్చారా. ఈ కోనేరు రంగారావు గారి పరిధిలో రెగ్యులరైజేషన్ ఉంటుందా. లేక రెగ్యులరైజేషన్ పరిధిలో కోనేరు రంగారావు నివేదిక యింప్లిమెంట్ చేయబోతున్నారా. ఒక పరస్పర విరుద్ధమైన విధానాలతో ఈ ప్రభుత్వం చర్యలు తీసుకొంటోందని చెపుతున్నారు. పేద ప్రజలకు భూములు ఇవ్వాలని అనుకొన్న పరిస్థితుల్లో, ఈ రోజు రియల్ ఎస్టేట్ కంపెనీల కోసం, ఎస్.ఇ.జడ్.ల కోసం గానీ, ఔటర్ రింగ్ రోడ్డు కోసం కానీ ప్రైవేటు పరిశ్రమల కోసం అసైన్డ్ భూములకు సంబంధించి భూములు తీసుకొని పరిహారం ఇవ్వమని అంటున్నారు. తూఫ్రాన్ మండల ఎమ్.ఆర్.ఓ. గారు ఇచ్చిన నోటీసు మా దగ్గర ఉంది. ఒక ప్రైవేటు

ఆటోమొబాయిల్ కంపెనీ కోసం అక్కడ దళితులకు సంబంధించిన భూమిని తీసుకొని మీరు నోటీసులు ఇచ్చారు. గవర్నమెంట్ అస్సైన్డ్ ల్యాండ్ ప్రభుత్వానికి అవసరం ఉంది కాబట్టే ఆ భూమికి ఏ రకమైన నష్ట పరిహారం ఇవ్వనక్కరలేదని నోటీసులు ఇచ్చారు. వాస్తవంగా అస్సైన్డ్ ల్యాండ్ ఎంత ఉందో చెప్పాలి. కోనేరు రంగారావు గారు చేసిన సిఫార్సులను ప్రభుత్వం అమలు చేస్తుందా అనే అనుమానం ఆంధ్ర ప్రదేశ్ ప్రజానీకంలో ఉంది. ఈ విషయంలో నిజాయితీతో, చిత్త శుద్ధితో వ్యవహారం చేయడం లేదు. ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి గారికి చిత్తశుద్ధి ఉంటే ఎందుకు అమలు చేయడం లేదు. మీకు ప్రభుత్వ యంత్రాంగంపై పట్టు లేదా. మీకు నిజాయితీ లేదా. మీరు చెప్పాల్సిన అవసరం ఉంది. మీరు తీసుకొన్న నిర్ణయాలు ఎందుకు అమలు కావడం లేదు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఈ భూముల వ్యవహారంలో ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉంది. కోర్టులను అడ్డం పెట్టుకొని భూస్వాములు, పెద్ద పెద్ద వ్యాపారులు, పేద ప్రజలకు అన్యాయం చేస్తున్నారు. ప్రభుత్వానికి అన్యాయం చేస్తున్నారు. ఈ భూ వ్యవహారాలకు సంబంధించిన న్యాయపరమైన సమస్యల కోసం ల్యాండ్ కోర్టులను ఏర్పాటు చేస్తారా. వీటిని ఏర్పాటు చేసి, న్యాయం సకాలంలో జరిగేట్లు చూడాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ల్యాండ్ కోర్టులను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను.

బోగస్ కంపెనీల పేరుతో ల్యాండ్‌ని మీరు పెద్దఎత్తున అలాట్ చేశారు. ప్రజలను మోసం చేశారు. నోటీసులు ఇచ్చి వాటిని విత్‌డ్రా చేసుకొంటున్నారు. ప్రైవేటు వ్యాపారస్థులు అనేక కంపెనీల పేర్లతో అధికారులతో కుమ్మక్కై, నోటిసులు ఇచ్చిన తరువాత, రైతుల దగ్గర ఉన్న భూమిని ఇష్టారాజ్యంగా కొనుగోలు చేసి, మళ్లీ ఆ నోటీసులను రద్దు చేసుకోవడం జరిగింది. ఇటువంటి సంఘటనలు రాష్ట్రంలో కోకొల్లలుగా జరిగాయి. వందలాది ఎకరాల అసైన్డ్ ల్యాండ్స్‌ని ప్రభుత్వం తరఫున తీసుకొని, ఈ రోజు ప్రైవేటు వ్యాపారస్థులకు, రియల్ ఎస్టేట్ వారికి మీరు ఏరకంగా అప్పగించారో తెలియజేయాలి.

టౌన్‌షిప్‌ల నిర్మాణం పేరుతో ప్రభుత్వం రైతుల భూములను తీసుకొంటోంది. ప్రభుత్వం తమ భూములను స్వాధీనం చేసుకోలేకపోతోంది. రైతుల భూములను లాక్కొని ఈ రోజు టౌన్‌షిప్‌లకు ఇవ్వడం జరుగుతోంది. గత ప్రభుత్వం, హైదరాబాద్ మాస్టర్ ప్లాన్‌లో ఉపగ్రహ పట్టణాలను ఏర్పాటు చేయాలని అనుకొంది. కానీ మీరు అవుటర్ రింగ్ రోడ్డులో 22 టౌన్‌షిప్‌లను ఏర్పాటు చేస్తున్నారు. నోటిఫికేషన్ మాత్రము ఏడింటికే ఇచ్చారు. దీనికి రైతులు ప్రతిఘనలు చేస్తున్నారు. రైతులు అన్యాయానికి గురౌతుంటే, ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోవడం లెదని తెలియజేస్తున్నాను.

ప్రభుత్వం పేపర్స్‌లో కొన్ని స్టేట్‌మెంట్ ఇచ్చింది. దిన పత్రికలో వచ్చిన ఆ స్టేట్‌మెంట్ ఏమంటే ' మీరు కలలు కనండి, నేను నిజం చేస్తాను'. మరుసటి రోజు దినపత్రికలో వివరాలు చూడండి అని ప్రకటనలు ఇచ్చారు. మరుసటి రోజున 'రాజీవ్ గృహకల్ప' అని ఇచ్చారు. చాలా సంతోషం. ముఖ్యమంత్రి గారంటే గౌరవమైన భావం ఉంటుంది. వారుచెప్పారు కాబట్టి ప్రజలు నిజంగానే నిద్రపోవడం మానేసి కలలు కన్నారు. రాజీవ్ గృహకల్ప కోసం 53 వేల ధరఖాస్తులు హైదరాబాద్‌లో వచ్చాయి. అందులో 30 వేలకు పైగా అభ్యర్థులు అర్హులైన వారు ఉన్నారు. అందులో 7 వేల మంది దగ్గర రూ.11వేలు వసూలు చేశారు. హైదరాబాద్‌లో 50 వేల ఇళ్లు మేము కట్టబోతున్నామని అన్నారు. నేను అడుగుతున్నాను 'రాజీవ్ గృహకల్ప' పథకం ఈ హైదరాబాద్‌లో ఉంటుందా, పోతుందా ముఖ్యమంత్రిగారు చెప్పాలి. ముఖ్యమంత్రి గారు గత సమావేశాల్లో చెప్పారు. మేము డబ్బులు ఇస్తాము తీసుకోండని. ప్రజలు వెయ్యి రూపాయలు కడితే, సొమ్ము వాపస్ చేస్తూ, 950రూపాయలు రిటర్న్ చేస్తున్నారు. 50 రూపాయలు ఈ ప్రభుత్వం కమీషన్ క్రింద తీసుకొంటోంది. ఇళ్లు

లేవు. వారు అప్లికేషన్ ఫామ్స్ ఫిలప్ చేశారు. క్యూల్లో నిలబడి, పోలీసులతో లాఠీ దెబ్బలు తిని అప్లికేషన్స్ సబ్మిట్ చేశారు. చివరకు వచ్చిన అప్లికేషన్స్ సొమ్ము నుండి రూ.50లు మినహాయించుకొని వారి వారి సొమ్ము చెల్లిస్తున్నారు. ఇది ఎంత అన్యాయం. వారికి ధరఖాస్తు ఫారాలు అమ్మారు 52 వేల మందికి ఇళ్లు లేవని సొమ్ము వాపస్ తీసుకోమని అన్నారు. ఈ రాజీవ్ గృహకల్ప ఉంటుందా, ఊడుతుందా ముఖ్యమంత్రి గారు ఇప్పటికైనా స్పష్టం చేయాలని కోరుతున్నాను. ఉంటే ఎప్పటి లోపు పూర్తి చేస్తారు. డబ్బు తీసుకొని రెండు సంవత్సరాలకు పైగా అయింది. 11 వేల రూపాయలు కొంత మంది దగ్గర తీసుకొని సంవత్సరం పైన అయిపోయింది. ఇంత వరకు హైదరాబాద్‌లో ఒక్క ఇల్లు కూడా ప్రారంభం కాలేదు. ఈ విషయాన్ని ప్రభుత్వం కాదంటుందా చెప్పాలి.

ఛైర్మన్ :– కిషన్ రెడ్డి గారు మీరు ఈ సబ్జక్టుపై వేరే రూపంలో రండి. దయచేసి ముగించండి.
మ.1.20

మిస్టర్ స్పీకర్ : మీకు కేటాయించిన టైము అయిపోయింది. కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ జి. కిషన్‌రెడ్డి : అసైన్‌మెంటు ల్యాండుకు సంబంధించి మీ దృష్టికి తీసుకువస్తున్నాను. చిన్న చిన్న పట్టణాల్లో ఎవరైతే రైతులు, పేద ప్రజలు తలలు పగల కొట్టుకుని రక్తం కారుతూ వుంటే ఇళ్ల కోసం తిరుగుతూ వున్నారు. హాహా కారాలు, ఆర్తనాదాలు చేస్తూ ఈ రోజు ఆక్రమించుకుంటున్నారు. మాకు ఇళ్లు కావాలని అంటున్నారు. నేను వేరే ఉద్దేశ్యంతో కాదు చెబుతున్నది. ముఖ్యమంత్రి గారు ఇడుపులపాయలో ప్రజలు ఎవరు ప్రభుత్వ భూమి ఇస్తామన్నా రావడం లేదన్నారు. వారికి భూములు ఇస్తామంటున్నా రావడం లేదని మీరు ఇచ్చిన ఆన్సర్‌లో ఉంది.

ఛైర్మన్ః నాకు పంపించండి. టైం అయిపోయింది.

శ్రీ జి. కిషన్ రెడ్డి : కేటాయింపు పొందిన వారెవరూ భూములను స్వాధీనపరచుకోవడానికి ఆసక్తి చూపనందు వల్ల ప్రభుత్వం ఆ భూములను తిరిగి తీసుకున్నదని చెబుతున్నారు. ఇది చాలా సంతోషకరమైన విషయం. ఎందుకంటే, ముఖ్యమంత్రి గారి నియోజకవర్గంలో పేద ప్రజలు భూములు ఇస్తున్నామంటే కూడా ముందుకు రావడం లేదు. మరొకవైపు ఇళ్ల పట్టాల కోసం ప్రజలు రక్తం ప్రవహింపజేసుకుంటూ, జైళ్లకు, పోలీసు స్టేషన్సుకు వెడుతూ వుంటే లాఠీ ఛార్జీలు జరుగుతూ వుంటే ఈ హైదరాబాదు నగరంలో ఆంధ్రప్రదేశ్‌లో ఈ విధంగా ఉన్నా, ఆ నియోజకవర్గంలో పేద ప్రజలు లేరా? లేక వుంటే వారు అభివృద్ధి పొందేరా? ఈ ప్రభుత్వం చెప్పవలసిన అవసరం ఉంది. ముఖ్యమంత్రి గారూ, మాకు ఈ భూములు వద్దు, ఐఐటి పెట్టండి, పార్కు పెట్టండి, అగ్రికల్చర్ లేకపోయినా భూములు లేకపోయినా ఫరవాలేదు. కాని పార్కు పెట్టండి అని చెప్పినట్లు అనిపిస్తోంది. ఈ రోజు నేను ప్రభుత్వాన్ని ఒకటే కోరుతున్నాను. అసైన్డ్‌దార్ల నుండి భూములు ఏవైతే ముఖ్యమంత్రి గారు కొన్నారో, వారందరినీ మేము కలవాలని అనుకుంటున్నాము. వారెందుకు భూములను వద్దంటున్నారు? ఎందుకు వాపసు చేస్తున్నారు? ఆ విషయాలను తెలుసుకోవాలి. ఒకవైపు గన్స్ పట్టుకుని పోలీసులు చూస్తూ వున్నారు. వారి భయానికి, పోలీసుల భయానికి అటువైపు ఎవరూ రావడం లేదా? మరి ఎందుకు భూములు తీసుకోడానికి ప్రజలు ముందుకు రావడం లేదో ఈ రోజు ప్రభుత్వం చెప్పవలసిన అవసరం ఉంది. నిజంగా అసైనీదారుల వద్ద ముఖ్యమంత్రి కుటుంబీకులు భూములను కొనివుంటే, ఈ రోజు ఆ పేద ప్రజలకు ఆ భూములను ఇవ్వాలని నేను కోరుతున్నాను. మీరు ఇంకో ప్రాంతంలో ఐఐటి పెట్టండి, పార్కు

పెట్టండి, ఎక్కడైతే పేద ప్రజలకు, దళితులకు సంబంధించిన ఎసైన్డ్ భూములు ఉన్నాయో ఆ భూములను వారివి వారికి ఇవ్వవలసిన కార్యక్రమాన్ని మాత్రమే చేయాలని చెప్పాను.

అదే విధంగా ఈ రోజు రాష్ట్రంలో భూములకు సంబంధించిన వార్తలు పత్రికలలో రకరకాలుగా వస్తున్నాయి. రోజు రోజు పత్రికలలో వార్తలు వస్తున్నాయి. అది ప్రభుత్వపరమైన పత్రిక కాని, ముఖ్యమంత్రి గారు చదివే పత్రిక గాని, ఈ భూములకు సంబంధించిన వార్తలే వస్తున్నాయి. ఈ విషయాన్ని ప్రభుత్వం సీరియస్‌గా చూడవలసిన అవసరం ఉంది. మనది సంక్షేమ రాజ్యం. పేద ప్రజల కోసం చర్యలు తీసుకోవలసిన బాధ్యత మన మీద ఉంది. రాష్ట్రంలో అనేక వందల ఎకరాల భూమిని కాకుల్లాగా గద్దల్లాగ పెద్ద పెద్ద వ్యక్తులు తన్నుకుపోతున్నారు. చివరకు గండిపేట, ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ ప్రాంతాలలో ఉన్న క్యాచ్‌మెంటు ఏరియాల లోని భూములను గురించి అనేక రకాలుగా వార్తలు వస్తున్నాయి. ఆ భూములలో ఫాం హౌసులు వస్తున్నాయి. సహజంగా హైదరాబాదు నగరానికి రావలసిన త్రాగునీరు క్యాచ్‌మెంటు ఏరియాలో ఫాం హౌసులు ఎలా వెలుస్తున్నాయి? అక్కడ నీరు రావడం లేదని ప్రభుత్వం జీవో నెం.111 చేసి రిజెక్టు చేసినా అక్కడ కూడా కొంతమంది వ్యక్తులు భూములను కొనుగోలు చేయడం, ప్రభుత్వాన్ని ఇన్‌ఫ్లుయెన్సు చేసి, వాటిని తీసుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారు. ఈ జీవోను రద్దు చేసేందుకు కూడా ప్రయత్నం చేస్తున్నారు. ఈ ఒక్క క్యాచ్‌మెంటు ఏరియానే కాదు, గండిపేట పైన, కింద ఉండే భూములను కూడా ఆక్రమిస్తున్నారు. ఈ సందర్భంగా నేను కోరేది, హైదరాబాదు నగరానికి సంబంధించి, ఆంధ్రప్రదేశ్‌లో విశాఖపట్నం, గుంటూరు, విజయవాడ, గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు మీరు సాగునీటి భూములను పంపిణీ చేయాలనుకున్నా, పట్టణాలలో ఇళ్ల పట్టాలు పంపిణీ చేయాలనుకున్నా కూడా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉండాల్సిన అవసరం ఉంది. ఆ విధంగా చిత్తశుద్ధి లేకుండా ఎన్ని రకాలుగా ప్రకటనలు చేసినా, మీరు భూములు ఎన్ని పంచారు? మరోసారి లక్షలాది ఎకరాల భూములు పంచాలనుకుంటున్నారు. ఆ పథకాన్ని ప్రారంభించబోతున్నారు. వాస్తవంగా ఈ పంపిణీ వల్ల ఈ రోజు ఇందిరమ్మ ఇళ్ల లాగా ఈ ఇళ్లకు సంబంధించిన డాక్యుమెంటేషన్సు నా వద్ద ఉన్నాయి. అనేక ప్రాంతాలలో గతంలో కట్టిన ఇళ్లకు సంబంధించిన ఇందిరమ్మ గ్రామ ఇళ్లకు సంబంధించి, నా వద్ద ఉన్నాయి.

శ్రీ పి. శశిధర రెడ్డి : అధ్యక్షా, రైతులకు సంబంధించిన భూమి విషయం ఇది. రైతుకు భూమితో అవినాభావ సంబంధం. జన్మజన్మల బంధం ఇది. ముఖ్యంగా రైతు లేనిదే భూమి లేదు. ఈ రెండూ లేనిదే ఆహార ఉత్పత్తి లేదు. కాబట్టి, భూ పంపిణీ అన్నది అత్యంత ముఖ్యమైన అంశంగా భావించి, ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి ఒక వినూత్నమైన విప్లవాత్మకమైన చర్యను తీసుకోవడం సర్వత్రా హర్షించవలసిన విషయం. **Land** అన్నది ఒక **sign of status.** ముఖ్యంగా లక్షలాది పేద ప్రజలు భూమి లేని నిరుపేదలకు భూమి పంపిణీ చేసి, ఇళ్లు లేని వారికి ఇళ్ల పట్టాల సర్టిఫికెట్ ఇచ్చే ప్రధానమైన అంశంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని చేపట్టినందుకు ముఖ్యమంత్రి గారిని మరొకసారి ప్రజల పక్షాన, ఇది శ్రేయో రాజ్యం, ప్రజారాజ్యం, డెమోక్రాటిక్ కంట్రీలో డెమోక్రాటిక్ సిస్టంలో మేమందరం వారిని హర్షిస్తూ అభినందిస్తున్నాము.

ముఖ్యంగా ఎక్కడైతే చెట్టుకు కాయలు ఉంటాయో అక్కడ రాళ్లు కొడతారు. అదే విధంగా పని చేస్తున్న ప్రభుత్వానికి ఎప్పుడూ కూడా విమర్శలు వస్తూవుంటాయి. నేను ఒక సలహా ఇస్తున్నాను. అనేక సంవత్సరాలుగా అన్యాక్రాంతం అయిన భూములు బూర్జువాల భూస్వాముల వద్ద దాగివున్న భూములను అన్నింటినీ వెలికితీసే ప్రక్రియ ఇది. దానిని పేద ప్రజలకు పంపిణీ చేయాలనే తపన తో ముఖ్యమంత్రి గారు ఈ కార్యక్రమం చేస్తున్నారు.

جناب پی ششیدھر ریڈی۔ آگے بڑھو ہم تمھارے ساتھ ہیں، آگرہ تمہارے ساتھ ہے۔ آندھرا میں تلنگانہ بھی آتا ہے، رائلسیما بھی آتا ہے اور پوسٹ آندھرا پردیش بھی آتا ہے۔

సిఎం సాబ్, ఆగేభడో ..... ఇది చాలా చిన్న సమస్యగా కొంతమంది అంటున్నారు. ఈ సమస్య పూర్తిగా దేశంలో రాష్ట్రంలో ఉన్నటువంటి జనాభా అందరికీ భూమి ద్వారా ఆహారం అందించే సమస్య. నభూతో నభవిష్యతి. భారతదేశ చరిత్రలో దాదాపుగా 28 రాష్ట్రాలలో ఎప్పుడూ కూడా తన వద్ద ఉన్న భూమిని అంతటినీ ప్రభుత్వానికి ఇప్పించిన ముఖ్యమంత్రి ఎవరూ లేరు. అలాంటి దాఖలాలు ఎక్కడా లేవని మరొకసారి ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. దీనిని ఆదర్శంగా తీసుకుని, ఇక్కడ ఉన్నటువంటి, బయట ఉన్నటువంటి నాయకులు ఎవరైనా తమ భూమిని పంపిణీ చేశారా అని ఒకసారి మీ ద్వారా సభ దృష్టికి తెస్తున్నాను. స్పీకరు గారూ, ఇది పెద్ద ఎత్తున జరుగుతున్న హౌసింగ్ కార్యక్రమం. ఇది పెద్ద ఎత్తున జరుగుతున్న హౌసింగ్ కార్యక్రమం. దీనిని గురించి హర్షించాల్సింది పోయి, రంధ్రాన్వేషణ చేయడం చాలా శోచనీయం. గతంలో ఇళ్లు ఉన్నప్పటికీ ఇళ్లు ఉన్నవారికి కూడా ఇళ్లు ఇచ్చారు. ఇళ్లు కట్టలేని వారికి భూమి ఇప్పించిన ఘనత గత ప్రభుత్వానిది అని మరొకసారి గుర్తు చేస్తూ, పేద ప్రజలకు పేదరికం నిర్మూలన చేయాలన్న ప్రధాన ఉద్దేశ్యంతో ఈ వినూత్నమైన ఇందిరా పథకం ద్వారా గ్రామాలలో ఉన్నటువంటి వారికి టీడీపి, టిఆర్ఎస్, కాంగ్రెస్, బీజెపి, సిపిఐ, సిపిఎం అన్న తేడా లేకుండా అన్ని పార్టీల వాళ్లకు ఇళ్లు లేని వారందరకూ ఇళ్ల పట్టాలు ఇచ్చి, ఇళ్లు కేటాయించడమే ఈ ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని మీ ద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను. భూ పంపిణీ కార్యక్రమ కార్యక్రమానికి భారతదేశ ప్రధాని మన్మోహన్ సింగ్ గారు గత సంవత్సరం నా నియోజకవర్గం మెదక్‌కు వచ్చి, అక్కడ భూ పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఎవరు ఎంత గగ్గోలు పెట్టినా జబ్బలు చరుచుకున్నా మెటికలు విరిచినా ఈ ప్రభుత్వం ఈ భూ పంపిణీ కార్యక్రమాన్ని నిరాటంకంగా సాగిస్తుందని తెలియజేస్తున్నాను.

మ.1.30

అదే విధంగా కేవలం భూమి ఇవ్వడమే కాకుండా, ఇచ్చిన భూమిని అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఇందిరా ప్రభ కార్యక్రమం చేపట్టి , తద్వారా భూమిని అభివృద్ధి చేసి, దాని ద్వారా పేదల ఆర్థిక జీవన ప్రమాణ స్థాయిని పెంపొందించాలని, ఆర్థిక స్వావలంబన తీసుకుని రావాలనే ఉద్దేశ్యంతో ఈ ప్రభుత్వం పనిచేస్తున్నందుకు నేను పూర్తిగా ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. భూమి అనేది ఒక ప్రధాన వనరు. అనేక మంది గ్రామీణ ప్రజలు ముఖ్యంగా పేద ప్రజలు తమ జీవనోపాధి కొరకు, ఉపాధి కల్పన కొరకు భూమిపైనే ఆధారపడి జీవిస్తారు. గ్రామ ప్రాంతాల్లోని పేద వారి యొక్క దారిద్ర్యాన్ని నిర్మూలించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక భూసంస్కరణలు చేపట్టాయి. ఈ సంస్కరణల్లో భాగంగానే జాగీరుదారు, ఇనామ్‌దారు, ఎస్టేట్‌లను రద్దు చేసి, వాటికి సంబంధించిన అనేక చట్టాలను తీసుకుని వచ్చిన ఘనత ఈ కాంగ్రెస్ పార్టీదేనని మరొక్కసారి తెలియచేస్తున్నాను. భూమి సాగు చేస్తున్న వారికే భూహక్కులు అప్పగించాలనే ప్రధాన ఉద్దేశ్యంతో కౌలుదారీ చట్టాన్ని కూడా రద్దు చేసి, రక్షిత కౌలుదారులకు హక్కులు ఇప్పించిన ఘనత కూడా ఈ ప్రభుత్వానిదే అని మరొకసారి ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. గత మూడు సంవత్సరాల కాలంలో మూడు దశలుగా భూమిని పంపిణీ చేసిన ఈ ప్రభుత్వాన్ని మీరందరూ కూడా అభినందించాలి.

చివరగా, గత పదిహేను సంవత్సరాలుగా ఏ ప్రభుత్వం పంపణి చేయని విధంగా మా మెదక్ టౌన్‌లో 2500 మంది నిరుపేదలకు రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రిగారిచే ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేసిన విషయాన్ని గుర్తు చేస్తున్నాను. గత తెలుగుదేశం పార్టీ హయాంలో ఏనాడు కూడా ఒక్క ఎకరం స్థలం కాని, ఒక్క పిసరు, ఒక్క సెంటు భూమి కాని పంపిణీ చేయలేదు. అటువంటి వారు ఈ రోజు కాంగ్రెస్ గవర్నమెంట్ ఇంత పెద్ద ఎత్తున్న భూపంపిణీ చేస్తుంటే, ప్రభుత్వాన్ని విమర్శిస్తూ మాట్లాడటం చాలా హాస్యాస్పదంగా ఉంది.

చివరగా, భూ పంపిణీ చేసే విషయమై రంగారావు కమిటీ సిఫార్సులను పూర్తిగా ఆమోదిస్తూ, నిరంతరంగా, నిరాటంకంగా ఈ భూ పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగించవలసిందిగా ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

CHAIRMAN : Now, the House is adjourned to meet again at 8-30 AM on Monday, 23-7-2007.

**( The House then adjourned at 1-32 PM to meet again at 8-30 AM on Monday, the 23rd of July, 2007)**